


# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

బుధవారం | 01 జనవరి 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 71

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, పుష్య మాసం శుద్ధ విదియ తె.3.20 వరకు, ఉత్తరాషాఢ రా.1.07, వర్జ్యం ఉ.9.05 నుంచి 10.41 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11. 41 నుంచి మ 12.24 వరకు

## సమష్టిగా ప్రయత్నించాం..

# మార్పు సాధించాం




### 2024 ఏడాదిపై ప్రధాని మోడీ పోస్టు

*2024 ముగుస్తున్న సందర్భంగా ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలను ఉద్దేశిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ పోస్ట్ చేశారు. మరికొన్ని గంటల్లో నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టనున్నాం. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలను ఉద్దేశిస్తూ.. పోస్టు పెట్టారు. ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలను గురించి వివరిస్తూ ఓ వీడియోను షేర్ చేశారు.సమష్టిగా ప్రయత్నించి.. 2024లో అనేక విజయాలు అందుకున్నాం. 2025లో మరింత కష్టపడి పనిచేసి వికసిత్ భారత్ కలను సాకారం చేసుకుందాం అని మోదీ పేర్కొన్నారు. దీనితో పాటు ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలకు సంబంధించిన వీడియోను ఆయన పంచుకున్నారు. ఈ వీడియో ఒక ఏడాది కాలంలో సాధించిన పురోగతి, ఐక్యత, వికసిత్ భారత్ వైపు వేసిన అడుగులను గుర్తుచేస్తుందన్నారు.*

### నష్టాలతో 2024కు స్టాక్ మార్కెట్లు గుడ్ బై

- 109 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 0.10 పాయింట్ల స్వల్ప నష్టంతో ముగిసిన నిఫ్టీ
- 2 శాతానికి పైగా నష్టపోయిన టెక్ మహీంద్రా షేరు విలువ
- ఫ్లాట్గా నిఫ్టీ.. మరింత పతనమైన రూపాయి


వివరాలు-5లో




## పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే

# నిజమైన సంక్షేమం

- దేశంలోనే 64 లక్షలమందికి పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే
- ప్రతి నెలా రూ. 4 వేలు పింఛను ఇచ్చే రాష్ట్రమూ ఒక్క ఏపీనే
- గత విధ్వంస పాలనతో ప్రజల ముఖాల్లో చిరునవ్వు మాయమైంది
- విర్రవీగిన వారికి ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టారు
- నాకు ప్రజలే హైకమాండ్, నేను సమాధానం చెప్పాల్సింది ప్రజలకే
- గోదావరి జలాలను బనకచర్లకు తీసుకెళ్లగలిగితే రాష్ట్ర ముఖ చిత్రం మారిపోతుంది
- పల్నాడు జిల్లా యలమందల గ్రామంలో పింఛను పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి




పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమని, పేదరికం లేని సమాజమే తన లక్ష్యమని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గడిచిన ఐదేళ్లలో ప్రజల ముఖాల్లో చిరునవ్వు మాయమైందని, ఇంటి నుంచి బయటకు స్వేచ్ఛగా వచ్చే పరిస్థితులు కూడా లేవని అన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి పర్యటనకు వస్తున్నారంటే చెట్లు కొట్టేసి, పరదాలు కట్టి, జనాన్ని బలవంతంగా తరలించేవారని, తాను అలాంటి సీఎం కాదని, సాదాసీదాగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులు చూసుకోవడమే తన బాధ్యత అని అన్నారు. తనకు హైకమాండ్ అంటూ ఏం లేదని, 5 కోట్ల ప్రజలే తనకు హైకమాండ్ అని ముఖ్యమంత్రి అన్నారు. పల్నాడు జిల్లా నరసరావు పేట నియోజకవర్గం యలమందలలో పించన్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.

## కుల గణన ఆధారంగానే

# పథకాల రూపకల్పన




- దేశ ఆర్థిక వ్యవస్థకు ఊపిరిలూదిన నేత
- ఆర్థిక సంస్కరణల రూపశిల్పి
- ప్రపంచంతో పోటీపడేలా పునాది వేసిన నాయకులు
- దేశానికి విశిష్ట సేవలు అందించిన గొప్ప నేత
- ఆయన మృతి దేశానికి తీరని లోటు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

*ప్రజల అవసరాలపై మెరుగైన అవగాహన పొందడానికి రాష్ట్రవ్యాప్తంగా కుటుంబాల గణన సమయంలో సేకరించిన భారీ డేటాను విశ్లేషించి, ఫలితంగా వారికి తగిన పథకాలను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా కనీసం 1.13 కోట్ల మంది కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి అధికారులు ఎన్యుమరేషన్ ప్రక్రియను పూర్తి చేశారు.*

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్




### రూ.2,717.31 కోట్లు పెన్షన్ సొమ్ము అందజేత

- రాష్ట్రంలో కొత్తగా 5,402 మందికి , ఏలూరు జిల్లాలో 212 మందికి స్పౌజ్ కేటగిరీ కింద పెన్షన్లు మంజూరు
- భర్త చనిపోతే... ఆ పెన్షన్ భార్యకు
- రాష్ట్ర మంత్రి కొలుసు


### జనవరి 1 నుంచి రైళ్ల ప్రయాణ వేళల్లో మార్పులు

15 నిమిషాలు ముందుగానే రత్నాచల్..

*దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని పలు రైళ్ల ప్రయాణ వేళల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే ప్రకటన విడుదల చేసింది. ఈ మార్పులు వచ్చే జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించింది. రైల్వే సర్వీసులను మరింత మెరుగుపరిచేందుకు, ప్రయాణికులకు ఉత్తమ సేవలు అందించేందుకు ఈ మార్పులు చేసినట్లు పేర్కొంది.*




## అంతా ఇంతే!




ఇక్కడి నుండి బయటకు రండి సార్ వాళ్లకు బయపడ్డారకుంటారు

# రాజ్యాధికారానికై బీసీలు రెడీ

- బీసీ ఉద్యమానికి ఊతమిస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న
- రాష్ట్రంలో ఏ నోటా విన్నా బిసి ఉద్యమ మాట
- ఈనెల 5 న బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం అధ్వర్యములో పంచాయతీ ఎన్నికలు - బిసిల పాత్రపై అవగాహన సదస్సు
- గల్లి నుంచి ఢిల్లీ దాకా వాదం వినిపిస్తున్న బీసీ నేతలు
- రెండు బహిరంగ సభలు ఏర్పాటు చేసిన తీన్మార్ మల్లన్న
- గ్రామ గ్రామాన బీసీ ఉద్యమాన్ని విస్తరించేందుకు వ్యూహం
- గ్రామ పంచాయతీ వార్డు సభ్యుని మొదలు ఎంపీ వరకు
- వాటా సాధించేందుకు పార్టీలకతీతంగా చైతన్యం
- పెద్దన్న పాత్ర పోషిస్తున్న ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు
- రాజ్యాధికారంలో వాటా కోసం పోరాటం
- బీసీ ఉద్యమానికి మేము సైతం అంటున్న బీసీ కులాల జేఏసీ జర్నలిస్టులు

*తెలంగాణ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాజ్యాధికారంలో వాటా సాధించేందుకు బీసీలు అందరూ ఏకమవుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల బీసీలు రాజ్యాధికారమే లక్ష్యంగా ఏకమవుతున్నారు. గల్లీ నుంచి ఢిల్లీ స్థాయి వరకు తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు కార్యచరణ రూపొందించి అమలు చేస్తున్నారు. అసెంబ్లీ, పార్లమెంటు స్థాయిల్లో గెలవాలంటే అందిస్థాయి నుండి గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటీసీ, కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్, జిల్లా పరిషత్ చైర్మన్ లాంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యూహాన్ని పదును పెట్టేందుకు మేధావులతో శిక్షణ ఇప్పించేందుకు రెడీ అయింది బీసీ ఇంటలెక్చువల్ ఫోరం. ఇందులో భాగంగా మేడ్చల్ రంగారెడ్డి జిల్లాలోని ఘట్ కేసర్ లోని జీకే ఫంక్షన్ హాల్ లో ఈనెల 5వ తేదీ న బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. త్వరలో రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నగారా మోగబోతుంది. రాష్ట్రంలో కుల సర్వే దాదాపు పూర్తిగా వచ్చింది. డెడికేటెడ్ కమిషన్ రిపోర్టు రాగానే ఏ క్షణమైనా రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించ వచ్చును.*



## సీఎం చంద్రబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: తెలుగు ప్రజలు అందరికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు.తెలిపారు. 2025లో మీకు ఆనందకరమైన, ఆరోగ్యకరమైన జీవితం కలగాలని కోరుకుంటున్నానని ట్విట్టర్ ని వేదికగా చేసుకుని కోరారు.. 2024లో సంవత్సరంలో మీరు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో ఏర్పడిన మీ మంచి ప్రభుత్వం అందరి ఆశలు నెరవేర్చేలా అహర్నిశలు పని చేస్తోంది. కేవలం ఆరునెలల్లోనే సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలను ఆవిష్కృతం చేశాం. పేదవాడి భవిష్యత్‌కు భరోసా ఇస్తూ పింఛన్ల మొత్తాన్ని పెంచాం. ప్రతి ఇంట కట్టెల పొయ్యి కష్టాలు తీరుస్తూ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ధాన్యం సేకరణ డబ్బులు 48 గంటల్లో చెల్లించి రైతన్నలో సంతోషాన్ని నింపాం. మీ ప్రయాణం సాఫీగా సాగాలని రాష్ట్రంలో రహదారులన్నీ గుంతలు లేకుండా చేస్తున్నాం. కొత్త ప్రభుత్వ పాలసీలతో మళ్లీ పెట్టుబడులు తెచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు నాంది పలికాం. కొత్త సంక్షేయ పథకాలు, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు 2025 సంవత్సరం వేదిక కాబోతోంది. 'స్వర్ణాంధ్ర-2047' విజన్ సాకారమే లక్ష్యంగా పది సూత్రాల ప్రణాళిక అమలు చేస్తూ అటు ప్రజా సంక్షేమాన్ని ఇటు రాష్ట్రాభివృద్ధిని మీ అందరికి సహకారంతో చేసి చూపిస్తాం. మీ అందరికీ మరోసారి హ్యాపీ న్యూ ఇయర్ 2025.

## జనవరి 4న తెలంగాణ కేబినెట్ భేటీ

● రైతు భరోసా, రేషన్‌కార్డులపై చర్చ? ● ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరగనున్న సమావేశం

తెలంగాణ బ్యూరోప్రతినిది: తెలంగాణరాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జనవరి 4న సాయంత్రం 4గంటలకు సచివాలయంలో జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు సబ్సిడీ రేట్లతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేయాలన్న ప్రతిపాదనపై కేబినెట్ చర్చించనున్నట్లు సమాచారం. విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికలపై చర్చించే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట దేవాలయానికి తితిదే తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై మంత్రిమండలి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట ఆలయానికి 20 మందితో పాలక మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నూతన టూరిజం పాలసీపై కేబినెట్ ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. కొత్త టూరిజం పాలసీపై ఇటీవల అసెంబ్లీలోనూ చర్చించారు.


# పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమం

● దేశంలోనే 64 లక్షలమందికి పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే ● ప్రతి నెలా రూ. 4 వేలు పింఛను ఇచ్చే రాష్ట్రమూ ఒక్క ఏపీనే ● గత విధ్వంస పాలనతో ప్రజల ముఖాల్లో చిరునవ్వు మాయమైంది ● విర్రవీగిన వారికి ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టారు ● నాకు ప్రజలే హైకమాండ్, నేను సమాధానం చెప్పాల్సింది ప్రజలకే ● గోదావరి జలాలను బనకచర్లకు తీసుకెళ్లగలిగితే రాష్ట్ర ముఖ చిత్రం మారిపోతుంది ● పల్నాడు జిల్లా యలమందల గ్రామంలో పింఛను పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమని, పేదరికం లేని సమాజమే తన లక్ష్యమని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గడిచిన ఐదేళ్లలో ప్రజల ముఖాల్లో చిరునవ్వు మాయమైందని, ఇంటి నుంచి బయటకు స్వేచ్ఛగా వచ్చే పరిస్థితులు కూడా లేవని అన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి పర్యటనకు వస్తున్నారంటే చెట్లు కొట్టేసి, పరదాలు కట్టి, జనాన్ని బలవంతంగా తరలించేవారని, తాను అలాంటి సీఎం కాదని, సాదాసీదాగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులు చూసుకోవడమే తన బాధ్యత అని అన్నారు. తనకు హైకమాండ్ అంటూ ఏం లేదని, 5 కోట్ల ప్రజలే తనకు హైకమాండ్ అని ముఖ్యమంత్రి అన్నారు. పల్నాడు జిల్లా నరసరావు పేట నియోజకవర్గం యలమందలలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.

**లబ్ధిదారులకు ఇంటికెళ్లి పింఛను అందిజేత- స్వయంగా కాఫీ పెట్టిన ముఖ్యమంత్రి...**



లబ్ధిదారులు తలారి శారమ్మ, ఏడుకొండలు ఇంటికి వెళ్లి వారికి ముఖ్యమంత్రి పింఛను అందజేశారు. ఏడుకొండలు ఇంట్లో ముఖ్యమంత్రి స్వయంగా కాఫీ చేశారు. కుటుంబసభ్యులకు ఇచ్చి తానూ తాగారు. అనంతరం వారితో మాట్లాడి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఏడుకొండలు కుమారుడు ఇల్లు కట్టుకునేందుకు రుణంతో పాటు అతనికి స్వయం ఉపాధి కోసం బీసీ కార్పొరేషన్ నుంచి రూ. 5 లక్షల రుణం అందివ్వాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఏడుకొండలు సొంతగా నడుపుతున్న టైర్ల షాపుకు ప్రభుత్వం నుంచి రూ. 60 వేలు ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. మరో లబ్ధిదారు శారమ్మ ఇంటికి వెళ్లిన ముఖ్యమంత్రి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కరోనాలో భర్తను కోల్పోయిన శారమ్మ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. డాక్టర్ చదువుదామనుకుంటున్న శారమ్మ కుమార్తెకు నీట్ కోచింగ్ ఇప్పించాలని, కుమారుడికి ఎస్సీ కార్పొరేషన్ నుంచి రూ. 3 లక్షల రుణం అందించాలని అధికారులను ఆదేశించారు.

**పేదలకు పెన్షన్ ఇచ్చిన ఘనత టీడీపీదే...**

పేదరికం లేని సమాజం స్థాపించాలని, కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకొని వృద్ధిలోకి తీసుకురావాలన్న ఎన్టీఆర్ ఆశయాలను అనుగుణంగా ముందుకెళ్తున్నాము. దేశంలో 64 లక్షల మంది పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఒక్క ఏపీనే. అలాగే ప్రతినెలా పేదలకు రూ. 4 వేలు పెన్షన్ ఇస్తున్న రాష్ట్రమూ ఏపీనే. అధికారంలోకి రాగానే ఏప్రిల్ నెల నుంచి పింఛను ఇస్తామన్న హామీ నిలబెట్టుకున్నాము. ఒక రోజు ముందుగా 31వ తేదీనే పింఛను అందిస్తున్నాము. మంచి నాయకత్వం ఉంటే అంతా మంచే జరుగుతుంది. ప్రతి లబ్ధిదారునికి ఎటువంటి ఇబ్బంది లేకుండా పెన్షన్ అందాలన్నదే నా ఆశయం . సిబ్బంది ఇంటి దగ్గర పెన్షన్ ఇవ్వకుండా ఆఫీస్ లో ఇస్తే ఊరుకోము. వెంటనే మెమో పంపిస్తాము. ఫోన్లో జీపీఎస్ ద్వారా వెంటనే సమాచారం మాకు వచ్చేస్తుంది.

**గాడితప్పిన పాలనను పట్టాలెక్కిస్తున్నాం...**

జీవితంలో ఎప్పుడూ చూడని విధ్వంసం గత ఐదేళ్లలో చూశాను. అన్ని వ్యవస్థలను దోపిడీ చేసి ధ్వంసం చేశారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులన్నీ దారి మళ్లించేశారు. జే ట్యాక్స్ కు భయపడి పారిశ్రామికవేత్తలు ఏపీ వైపే చూడలేదు. గాడి తప్పిన పాలనను పునరుద్ధరిస్తున్నాను. ఇప్పటికే పేదవాళ్ల ఆకలి తీర్చడానికి 198 అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేశాము. అవసరమైతే మరిన్ని పెడతాం. చెత్తపై పన్ను ఎత్తేశాం. చేనేత కార్మికులకు జీఎస్టీ ఎత్తివేశాం .మత్స్యకారుల ఉపాధి దెబ్బతీసే 217 జీవో రద్దు చేశాం. స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. మద్యం దుకాణాల్లో కల్లు గీత కార్మికులకు 10 శాతం కేటాయించాం. రాష్ట్రవ్యాప్తంగా రహదారుల మరమ్మతు పనులు వేగంగా జరుగుతున్నాయి. ఎన్డీఏ పాలనలో రైతులకు అన్నీ మంచిరోజులే. డ్రోన్స్ ద్వారా వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తున్నాం. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే ఖాతాల్లో డబ్బు వేస్తున్నాం. గంజాయి, డ్రగ్స్ ను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నాము. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లే బాధ్యత నేను తీసుకున్నాను. దేశంలో ఆర్థిక సంస్కరణలకు నాంది పలికిన మన్మోహన్ సింగ్ కు ఈ సందర్భంగా రాజకీయాలకు అతీతంగా మనం సంతాపం తెలపాలి.

**గోదావరి జలాలతో తెలుగుతల్లికి జలహారతి...**

పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం నీటి భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది. నదుల అనుసంధానంతో నీటి కొరత తీర్చి, కరువు లేకుండా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాము. వరదలతో గోదావరి నుంచి 3 వేల టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతోంది. ఈ సంవత్సరం కృష్ణా నదికి వచ్చిన వరదలతో 800 టీఎంసీలు సముద్రంలోకి పోయాయి %-% గోదావరి నుంచి 300 టీఎంసీల నీటిని ఒడిసిపట్టి బనకచర్లకు తరలిస్తే మన రాష్ట్ర ముఖచిత్రం మారిపోతుంది. ఆ దిశగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నాము.

**కార్యకర్తల రుణం తీర్చుకోలేనిది...**


తెలుగుదేశం పార్టీ కార్యకర్తల రుణం తీర్చుకోలేము. వారు పార్టీ కోసం చేసిన సేవలు వెలకట్టలేనివి. పార్టీ కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇస్తున్నాను. టీడీపీ సభ్యత్వాలు 90 లక్షలు దాటడం రికార్డు. 40 ఏళ్లలో ఎప్పుడూ లేని విధంగా టీడీపీని అఖండ మెజారిటీతో గెలిపించిన ప్రజలందరికీ అభివృద్ధి అందించడమే లక్ష్యంతో ముందుకు వెళ్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. పింఛన్ల పంపిణీ అనంతరం యలమందల గ్రామంలోని కోదండ రామాలయాన్ని ముఖ్యమంత్రి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా
# విజయానంద్ బాధ్యతల స్వీకరణ

**అభినందలు తెలిపిన అధికారులు**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె.విజయానంద్ రాష్ట్ర సచివాలయంలో మంగళవారం సాయంత్రం వేదపండితుల ఆశీర్వచనాల మధ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటి వరకూ సిఎస్ గా పని చేసిన నీరబ్ కుమార్ ప్రసాద్ మంగళవారం పదవీ విరమణ చేయగా ఆయన స్థానంలో సిఎస్ గా విజయానంద్ బాధ్యతలు స్వీకరించారు.1992 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన విజయానంద్ ను ఏపి నూతన సిఎస్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ జిఓఆర్టి సంఖ్య 2209 ద్వారా డిసెంబరు 29న ఉత్తర్వులు జారీ చేసిన నేపధ్యంలో ఆయన సిఎస్ గా బాధ్యతలు చేపట్టారు. 1992 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన విజయానంద్ 1993లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆదిలాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్‌గా తన ఉద్యోగ ప్రస్తానాన్ని ప్రారంభించారు.ఆతర్వాత 1996 వరకు రంపచోడవరం సబ్ కలెక్టర్‌గా పనిచేశారు.1996 నుండి గ్రామీణాభివృద్ధి శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేశారు.1998 నుండి 2007 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రంగారెడ్డి,శ్రీకాకుళం, నల్గొండ జిల్లాలకు జాయింట్ కలెక్టర్‌గా పనిచేశాడు.2007 నుండి 2008 వరకు ప్రణాళిక మరియు కార్యక్రమాల అమలు రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేశారు.2008 నుండి 2009 ఏపి ట్రాన్సుకో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు.అదే విధంగా 2016 నుండి 2019 వరకు ఏపి జెన్కో మేనేజింగ్ డైరెక్టర్‌గా,ఏపి ట్రాన్సుకో సిఎండిగా ద్వంద్వ పాత్రలను నిర్వహించారు. 2019 నుండి 2021 వరకు రాష్ట్రంలోని కీలకమైన ఎన్నికల ప్రక్రియలను పర్యవేక్షిస్తూ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎక్స్-అఫీషియో ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేశారు. 2023 నుండి ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విజయానంద్ పని చేస్తున్నారు.అంతేగాక ఇదే సమయంలో ఎపిపిసిసి, ఎపిఎస్పిసిఎల్,ఎన్ఆర్ఇడిక్యాప్, ఎపిఎస్ఇసిఎంల చైర్మన్‌గా కూడా అదనపు బాధ్యతలను కూడా నిర్వహించారు.అంతేగాక 2023-24 సంవత్సరానికి సదరన్ రీజనల్ పవర్ కమిటీ చైర్‌పర్సన్‌గా కూడా విజయానంద్ పనిచేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో కూడిన మార్గదర్శకత్వం లో విజయానంద్ ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ-2024ను రూపొందించి నోటిపై చేయడంలో విజయానంద్ కీలకపాత్ర పోషించారు.ఈ విధానం ద్వారా రాష్ట్రాన్ని 160 గిగా వాట్లకు పైగా జోడించడం ద్వారా గ్లోబల్ క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. పునరుత్పాదక శక్తి సామర్థ్యం కలిగిన ఈ ప్రతిష్టాత్మక విధానం సుమారుగా రూ. 10,00,000 కోట్లు పెట్టుబడులను రాబట్టడం తోపాటు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా దాదాపు 750,000 ఉద్యోగాలను సృష్టిస్తుంది.సౌర, పవన, హైబ్రిడ్ వనరులు మరియు గ్రీన్ హైడ్రోజన్‌పై దృష్టి సారించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ స్వీయ-ఆర్థిక స్వావలంబన సాధించడానికి మరియు భారతదేశ పునరుత్పాదక ఇంధన లక్ష్యాలకు గణనీయంగా దోహదపడుతుంది. విద్యుత్ రంగంలో విజయానంద్ యొక్క నైపుణ్యం దాదాపు 14 సంవత్సరాలుగా విస్తరించి ఉంది.ఇది వినూత్న నాయకత్వం మరియు వ్యూహాత్మక ప్రణాళికతో ఉంటుంది.ఆయన నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ యొక్క ఇంధన మౌలిక సదుపాయాలు మరియు సామర్థ్యాలను గణనీయంగా పెంచారు. అంతకు ముందు సిఎస్ గా పదవీ విరమణ చేసిన నీరబ్ కుమార్ ప్రసాద్ సిఎస్ గా బాధ్యతలు స్వీకరిస్తున్న కె.విజయానంద్ కు పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.అదే విధంగా నూతన సిఎస్ విజయానంద్ సిఎస్ గా పదవీ విరమణ చేసిన నీరబ్ కుమార్ ప్రసాద్ కు పుష్ప గుచ్చం అందించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జి.సాయి ప్రసాద్,యం.టి.కృష్ణబాబు, టిటిడి ఇఓ శ్యామల రావు,జిఏడి కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్,ముఖ్య కార్యదర్శులు కాంతిలాల్ దండే,జయలక్ష్మి,కుమార్ విశ్వజిత్,పలువురు కార్యదర్శులు,పలువురు శాఖాధిపతులు,సచివాలయ అధికారులు,ఉద్యోగులు,వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సిఎస్ కు పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.



## రాష్ట్రవ్యాప్తంగా 63.75 లక్షల మందికి
# రూ.2,717.31 కోట్లు పెన్షన్ సొమ్ము అందజేత

● రాష్ట్రంలో కొత్తగా 5,402 మందికి , ఏలూరు జిల్లాలో 212 మందికి స్పౌజ్ కేటగిరీ కింద పెన్షన్లు మంజూరు ● భర్త చనిపోతే... ఆ పెన్షన్ భార్యకు ● ఏలూరు జిల్లాలో 2,62,228 మందికి రూ.113.01 కోట్లు మేర పెన్షన్లు అందజేత ● రాష్ట్రంలో త్వరలో లక్ష ఇళ్ళు అప్పగింత ● రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్ర వ్యాప్తంగా 63.75 లక్షల మందికి రూ.2,717.31 కోట్లు మేర జనవరి మాసపు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందిస్తున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంగళవారం చాట్రాయి మండలం సోమవరం, చాట్రాయి గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదేవిధంగా ఏలూరు జిల్లాలో 2,62,228 మందికి రూ.113.01 కోట్లు మేర జనవరి మాసపు పెన్షన్లు అందిస్తున్నామన్నారు. ఎన్టీఆర్ భరోసా కింద అందించే సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీలో ఎక్కువ మందికి లబ్ధి చేకూర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సరళీకృతం చేసిందన్నారు. ఆరేడు నెలకు ఒకసారి కొత్తగా పెన్షన్లు మంజూరు చేసే ధోరణికి స్వస్తి పలికడం జరిగిందన్నారు.ఇప్పటికే పింఛను తీసుకుంటున్న భర్త చనిపోతే వెంటనే భార్యకు పింఛను ఇచ్చే విధానాన్ని ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందన్నారు. దీనిని స్పౌజ్ కేటగిరీగా గుర్తిస్తూ పెన్షన్ మంజూరు చేస్తున్నమన్నరు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నవంబరు 1న శ్రీకాకుళం జిల్లా పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు స్పౌజ్ కేటగిరీ కింద మంజూరైన ఫంక్షన్లు ఈ నెల నుంచి నుంచి పంపిణీ చేస్తున్నామన్నారు. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 5,402 మందికి కొత్తగా ఫించన్లు అందిస్తుండగా ఏలూరు జిల్లాలో 212 మందికి స్పౌజ్ కేటగిరీ కింద పెన్షన్లు మంజూరు చేశామన్నారు. వీరికి ఈ రోజున రూ.4 వేల చొప్పున పింఛను పంపిణీ చేస్తున్నామన్నారు. గత 3నెలల వ్యవధిలో వివిధ రకాల కారణాలతో పెన్షన్ తీసుకోకుండా ఉన్న 50 వేల మందికి సైతం బకాయిలతో సహా అందిస్తున్నామన్నారు.

**లక్ష గృహాలకు త్వరలో గృహప్రవేశాలు...**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ఇప్పటివరకు లక్ష ఇళ్లు పూర్తయ్యాయని,మార్చి నాటికి మరో 50 వేల గృహాల నిర్మాణం పూర్తి చేయాలని కృత నిశ్చయంతో ఉన్నామని మంత్రి పార్థసారథి చెప్పారు. ఇప్పటికే పూర్తయిన లక్ష గృహాలకు త్వరలో గృహ ప్రవేశాలు నిర్వహించి లబ్ధిదారులకు ఇంటి తాళాలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తయిన కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ఇంటి వద్దే పింఛన్ల పర్యవేక్షణకు టెక్నాలజీ సాయం

● లబ్దిదారుల ఇళ్లను జియో ట్యాగింగ్ చేసి పెన్షన్ పంపిణీ తీరు పరిశీలన ● లబ్దిదారుల సంతృప్తే ముఖ్యం అన్న ముఖ్యమంత్రి అభిప్రాయం మేరకు టెక్నాలజీ వినియోగం ● 12 గంటల సమయానికల్లారాష్ట్రంలో 91 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి ● మొత్తం 91 శాతం పెన్షన్ల పంపిణీలో 93 శాతం మంది లబ్దిదారులకు ఇంటి దగ్గరే అందజేత ● మిగిలినవాళ్లకు సిగ్నల్స్ సమస్య కారణంగా ఇంటికి 300 మీటర్ల దూరంలో పంపిణీ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల కార్యక్రమాన్ని అత్యంత పక్కాగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అన్ని చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. మంగళవారం 12 గంటల సమయానికల్లా 91 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తయ్యింది. సచివాలయ ఉద్యోగులు గంటల వ్యవధిలోనే పెద్ద మొత్తంలో పింఛన్ల పంపిణీ చేశారు. ఏదైనా నెలలో 1వ తేదీ సెలవు వస్తే ముందురోజే పింఛన్ల పంపిణీ చేపడుతోంది. కొత్త సంవత్సరం నేపథ్యంలో జనవరి 1వ తేదీన ఇవాల్సిన పింఛన్లను కూడా ఒక రోజు ముందుగానే డిసెంబర్ 31వ తేదీనే అందిస్తోంది. జనవరి నెలకు సంబంధించి 63,77,943 మందికి పింఛన్ల పంపిణీ కోసం రూ.2717 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం ఒక్క పూటలోనే అత్యధిక శాతం మందికి పింఛను అందించేందుకు ప్రయత్నం చేస్తోంది. ఈ నెలతో కలిపి ఇప్పటి వరకు కూటమి ప్రభుత్వం రూ. 20 వేల కోట్లకు పైగా పింఛన్ల కోసం ఖర్చు చేసింది. కుటుంబంలో పింఛను తీసుకునే భర్త చనిపోతే ఆ పింఛను మొత్తాన్ని అతని భార్యకు వితంతువు కేటగిరీ కింద వెంటనే ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టింది. కొత్తగా ఈనెల 5,402 మందికి వితంతు పింఛన్లు మంజూరు చేశారు. అంతేకాదు 3 నెలలుగా పింఛన్ తీసుకోని 50 వేల మందికి కూడా రెండు, మూడు నెలల పింఛన్ మొత్తాన్ని కలిపి ఈ నెలలో ఒకేసారి అందిస్తున్నారు.

**ఇంటి వద్దనే పింఛనుపై సాంకేతికతతో పర్యవేక్షణ...**

దీనికి తోడు ఇంటి వద్దనే పింఛన్లు అందించాలనే నిర్ణయాన్ని పక్కాగా అమలు చేస్తోంది. సచివాలయ ఉద్యోగులు ఇంటి వద్దనే పింఛన్లు అంజేస్తున్నారు. అయితే కొన్ని చోట్ల మాత్ర ఇంటి వద్దనే అందడం లేదనే ఫిర్యాదులు అప్పుడప్పుడు వస్తున్నాయి. దీన్ని నివారించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు అధికారులు సాకేంతికత ద్వారా దీనిపై పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న 63,34,732 మంది పింఛను లబ్దిదారుల ఇళ్లను జియో ట్యాగ్ చేశారు.

దీని ద్వారా పింఛన్ల పంపిణీ వారి ఇళ్ల వద్ద జరుగుతుందా లేదా అనేది రియల్ టైమ్ లో పరిశీలిస్తున్నారు. జియో కో ఆర్డినేట్స్ అనాలసిస్ ద్వారా ఏ జిల్లాలో, ఏ ప్రాంతం, ఏ గ్రామంలో ఎంత వరకు ఇళ్ల వద్ద పంపిణీ జరుగుతుంది అనేది కూడా తెలుసుకుంటున్నారు. ఇంటినుంచి 300 మీటర్ల లోపు ఎంత మందికి పింఛన్లు ఇచ్చారు....300 మీటర్ల కంటే దూరంలో ఎంతమందికి పింఛన్లు ఇచ్చారు అనేది కూడా రియల్ టైమ్ లో తెలుస్తోంది. దీన్ని విశ్లేషించి అధికారులు సేవలు మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. డిసెంబర్ 31 తేదీ జరుగుతున్న పింఛన్ల పంపిణీలో మధ్యాహ్నం 12 గంటల వరకు మొత్తం 91 శాతం పెన్షన్లు పంపిణీ చేయగా, అందులో 93 శాతం మందికి ఇంటి నుంచి 300 మీటర్ల లోపే పింఛన్లు అందించారు. అంటే అత్యధిక శాతం మందికి ఇంటి వద్దనే పెన్షన్ అందజేశారు. మిగిలిన కొద్ది శాతం మందికి ఇంటి నుంచి 300 మీటర్ల దూరంలో పింఛన్ల పంపిణీ జరిగినట్లు నివేదిక వెల్లడిస్తోంది. అల్లూరి సీతారామరాజు వంటి కొన్ని ఏజెన్సీ జిల్లాల్లో సిగ్నల్స్ సమస్య కారణంగా ఈ పరిస్థితి తలెత్తింది. మొత్తంగా చూసుకుంటే... ఇంటివద్దే పింఛన్లు అనే లక్ష్యం క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు అవుతుందని అధికారులు చెబుతున్నారు. లబ్దిదారుల సంతృప్తే ముఖ్యం అని ముఖ్యమంత్రి చంద్రబాబు పదే పదే చెప్పడంతో అధికార యంత్రాంగం ఆ దిశగా కృషి చేసింది. ప్రజల సంతృప్తి తెలుసుకునేందుకు సిఎం సూచనల మేరకు సాకేంతికతను వినియోగిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు డాష్ బోర్డు ద్వారా సిఎం పింఛన్ల పంపిణీతో పాటు....ఇళ్ల వద్దే పంపిణీ జరిగే విధానాన్ని స్వయంగా పరిశీలిస్తున్నారు. సిగ్నల్ సమస్య ఉన్న చోట మినహా... మిగిలిన అన్ని చోట్లా ఇళ్ల వద్దకే వెళ్లి పింఛను అందజేయాలనే ఆలోచనను పక్కాగా అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.




## కొత్త సంవత్సరంలో ఉద్యోగాల వెల్లువ

**యువతకు గౌరవప్రదమైన జీవితం ఖాయం**

● 2024 సంవత్సరం దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఒక మైలురాయి ● ఫీనిక్స్ పక్షిలా అమరావతి మళ్లీ ఉదయిస్తోంది ● రాష్ట్రానికి పెద్ద మొత్తంలో పెట్టుబడులొస్తున్నాయి ● 2024కు వీడ్కోలు, 2025కు స్వాగతం పలుకుతూ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి : సత్యకుమార్ యాదవ్ ట్వీట్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలో ఉద్యోగ విప్లవం, యువతకు గౌరవ ప్రదమైన జీవితాన్ని అందించడం ఖాయమని వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. బూడిద కుప్పల నుంచి ప్రాణం పోసుకునే ఫీనిక్స్ పక్షిలా అమరావతి మళ్లీ ఉదయిస్తోందని పేర్కొన్నారు. 2024 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ.. 2025కు స్వాగతం పలుకుతూ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎక్స్ వేదికగా మంగళవారం నాడు ట్వీట్ చేశారు. ప్రజలందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. 2024 సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌తో పాటు భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఒక మైలురాయి లాంటిదని మంత్రి సత్యకుమార్ యాదవ్ ట్వీట్‌లో వెల్లడించారు. 2024 ఎన్నికల్లో, ఏపీ ప్రజలు ప్రజా, అభివృద్ధి వ్యతిరేక, దురహంకార, అవినీతి పాలనకు తగిన గుణపాఠం చెప్పారని, సంఘ వ్యతిరేక శక్తుల్ని దిమ్మ తిరిగేలా తిప్పికొట్టారని స్పష్టం చేశారు. న్యాయమైన పరిపాలన, శ్రేయస్సు, మెరుగైన, సురక్షితమైన భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రజల్లో వచ్చిన ప్రజాస్వామ్య విప్లవమే 2024 ఎన్నికల ఫలితాలు అని అభివర్ణించారు. ప్రజలు ఆకాంక్షించే బంగారు భవిష్యత్తుకు ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు అండగా నిలుస్తారని భరోసానిచ్చారు. గత 6 నెలలుగా ఏపీలో, కేంద్రంలో జరుగుతున్న పరిపాలన, అమలవుతున్న కార్యక్రమాలే దీనికి నిదర్శనమన్నారు. ఆంధ్రప్రదేశ్ మళ్లీ స్పీడ్ ట్రాక్ పైకొచ్చిందని ట్వీట్‌లో పేర్కొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్రంలో అభివృద్ధి పనులు శర వేగంగా జరుగుతున్నట్లు వివరించారు. అమరావతి పునర్వైభవం సంతరించుకుంటోందని, పోలవరం సాకారం కాబోతోందని తెలిపారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులొస్తున్నాయనీ , అతి త్వరలో ఉద్యోగాల వెల్లువను చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కాలచక్రంలో కొత్త పుటను రాసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో స్వర్ణాంధ్రప్రదేశ్, వికసిత్ భారత్ నిర్మాణానికి సంకల్పిద్దామని మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. 2025లో ప్రజలు ఆరోగ్యంగా, సంపన్నులుగా, సంతోషకరమైన జీవితాన్ని గడపాలని ట్వీట్ ద్వారా ఆకాంక్షించారు.

## రూ:160 లక్షలతో తారు రోడ్డు ప్రారంభం

● ఆగస్టులో నిర్మాణ పనులు ప్రారంభం ● వేగంగా పనులు పూర్తి ● నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటా : మంత్రి గుమ్మడి సంధ్యారాణి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్డు వేస్తానని, ఇచ్చిన హామీని నెరవేర్చడం జరిగిందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖామాత్యులు గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. పాచిపెంట మండలం పణుకువలస పంచాయతీ చెరుకుపల్లి గ్రామం నుండి పారమ్మ గుడి వరకు సుమారు రెండు కిలోమీటర్లు తారు రోడ్డు, అర కిలోమీటర్ సిసి రోడ్డును మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చీపురువలస గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ఆగష్టు నెలలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశానని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో చాలా శిలా ఫలకాలు పెట్టారని, కానీ పనులు చేయడానికి నిధులు విడుదల చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక ప్రతీ మండలానికి సుమారు ఇరవై కోట్ల రూపాయల మేరకు పనులు మంజూరు చేసామని తెలిపారు. మండలంలో గ్రామాల్లో ఉండే పనులను వారే పూర్తి చేసుకునే అవకాశం కల్పించామని పేర్కొన్నారు. సాలూరు నియోజకవర్గంలో ఎనబై కోట్లతో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఆసుపత్రికి వెళ్లడానికి కూడా సరైన సదుపాయం లేదన్నారు. గర్భిణీలకు, అనారోగ్యంతో బాధపడే వృద్దులకు రోడ్డు సదుపాయం లేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. వారి ఇబ్బందులను గమనించి సమస్యను ముఖ్యమంత్రి దృష్టి తీసుకువెళ్లానని, వెంటనే ఆయన స్పందించి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని తెలిపారు. త్వరితగతిన రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేసుకుని నేడు ప్రారంభించడం జరిగిందన్నారు. కారడవలస గ్రామంలో నివసించే వారు ఆసుపత్రికి వెళ్లాలంటే నలభై కిలోమీటర్లు వెళ్లాలని, వారి కోసం కంట్రైనర్ ఆసుపత్రిని ఏర్పాటు చేశామని, చుట్టుపక్కల పదమూడు గిరిజన గ్రామాల ప్రజలు అక్కడ వైద్యం చేయించుకుంటున్నారని వివరించారు.

నియోజకవర్గంలో నివసించే ప్రజలకు అండగా ఉంటానని, ఏ సమయంలో వచ్చినా స్పందిస్తానని మంత్రి అన్నారు. శంబర పోలమ్మ గుడి వరకు రోడ్డు వేయించామని, గవరపల్లి ముత్యాలమ్మకు గుడి కట్టించి రోడ్డు వేయించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సమయానికి పెన్షన్లు, ప్రభు త్వ ఉద్యోగులకు ప్రతీ నెలా ఒకటవ తారీకునే జీతాలు అందిస్తోందని తెలిపారు. చంద్ర బాబు నాయుడు ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేదల ప్రజల ఆకలి తీర్చాలని ఏర్పా టు చేసిన అన్న క్యాంటీన్లను గత ప్రభుత్వం మూసేసి, పేదల కడుపు కొట్టిందని కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించిందని అన్నారు. ప్రతీ కుటుంబానికి సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వం ఇస్తోందని, కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమ ప్రభుత్వమని, మహిళల కోసం ఉగాది నుండి ఉచిత బస్సు ప్రయాణాన్ని అందుబాటులో తీసుకురావడం జరుగుతుందన్నారు. ప్రతీ సోమవారం ఒక్కో మండలంలో గ్రీవెన్స్ కార్యక్రమం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. గ్రీవెన్స్ కు ప్రతీ అధికారి హాజరు అవుతారని వారి సమక్షంలో సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. ముఖ్యంగా త్రాగు నీరు, సాగు నీరు, విద్యా, వైద్యం, రోడ్లపై దృష్టి పెట్టడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం సుమారు మూడు వందల కోట్ల రూపాయలతో రాష్ట్రం మొత్తం రోడ్లు వేయడానికి పనులు జరుగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాచిపెంట తహశీల్దార్ రవి, మండలాభివృద్ధి అధికారి డి. వి.కె.పాత్రో, గిరిజన అభివృద్ధి సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు బి. సంతోష్, అసిస్టెంట్ ఇంజనీర్ బి.వి.వి. సత్యనారాయణ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం కుంభకోణంలో పేర్ని నానిపై కేసు

● ఏ-6గా నమోదు ● బియ్యం మాయం కేసులో ప్రధాన సూత్రధారిగా నాని ఉన్నట్టు పోలీసులు గుర్తింపు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రేషన్ బియ్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. వైఎస్సార్‌సీపీ నేత , మాజీ మంత్రి పేర్ని నానిపై కేసు నమోదు అయింది. ఈ కేసులో పేర్ని నానిని పోలీసులు ఏ-6 గా నమోదు చేశారు. కృష్ణా జిల్లా, బందరు తాలుక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. పేర్ని నానీని అరెస్ట్ చేసే అవకాశం కనిపిస్తోంది. పోలీసులు తనపై కేసు నమోదు చేశారని తెలియడంతో పేర్ని నాని పరారీలో ఉన్నట్లు సమాచారం. రేషన్ బియ్యం కుంభకోణంలో పేర్నినాని చుట్టు ఉచ్చు బిగిస్తోంది. బియ్యం మాయం కేసులో ప్రధాన సూత్రధారిగా నాని ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కాగా ఏపీ హైకోర్టులో పేర్ని నాని ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. లంచ్ మోషన్ వేశారు. మచిలీపట్నంలో రేషన్ బియ్యం మాయం కేసులో పోలీసులు పేర్నినానిని ఏ6 గా కేసు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై కోర్టులో వాదనలు జరుగుతున్నాయి.

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల
# గడువు రెండు నెలల పొడిగింపు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని రెండు నెలలు పాటు జనవరి 1, 2025 నుండి ఫిబ్రవరి 28, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీచేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా, ఐఏఎస్, గారు మంగళవారం నాడు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం డిసెంబర్ 31, 2024 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే జనవరి 1, 2025 నుండి ఫిబ్రవరి 28, 2025 వరకు పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని ప్రకటనలో సంచాలకులు తెలియజేశారు.



# తెలంగాణ : కుల గణన డేటా.. అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రజల అవసరాలపై మెరుగైన అవగాహన పొందడానికి రాష్ట్రవ్యాప్తంగా కుటుంబాల గణన సమయంలో సేకరించిన భారీ డేటాను విశ్లేషించి, ఫలితంగా వారికి తగిన పథకాలను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా కనీసం 1.13 కోట్ల మంది కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి అధికారులు ఎన్యుమరేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. కుల గణన కాకుండా, సిబ్బంది ప్రజల ఆర్థిక స్థితి, సామాజిక సౌకర్యాల డేటాను కూడా సేకరించారు. డేటా విశ్లేషణ అనేది పరిస్థితి యొక్క స్థూల చిత్రాన్ని అర్థం చేసుకోవడానికి వివిధ వర్గాల కింద ముడి సమాచారాన్ని వేరు చేయడం. డేటా ఆధారంగా, ఆరు హామీలను అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, అర్హులైన అభ్యర్థులను గుర్తించి, వారికి కొత్త సంవత్సరం నుండి మెరుగైన సామాజిక ప్రయోజనాలను అందించడానికి సిద్ధంగా ఉంది. డేటాను విశ్లేషించేందుకు ప్రభుత్వం సరికొత్త సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తోంది. వెనుకబడిన తరగతి వర్గాలు, వారి ఉప కులాల నుండి వచ్చిన వ్యక్తుల సంఖ్య, వారి ఆర్థిక స్థితి, ఇతరుల సంఖ్యను కూడా ఈ డేటా ప్రభుత్వం తెలుసుకోవడానికి అనుమతిస్తుంది. అదేవిధంగా, దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్న వారి సమగ్ర మదింపును సిద్ధం చేయడానికి కూడా ఈ డేటా అధికారులకు సహాయపడుతుంది.

ఈ డేటా పేదలు ప్రభుత్వ ప్రయోజనాలను పొందడానికి సహాయపడుతుంది. విద్యార్థులు, మహిళలు, వృద్ధుల కోసం రూపొందించిన సంక్షేమ కార్యక్రమాలపై కూడా ప్రభుత్వం దృష్టి సారించింది.

జనవరి 1 నుండి జనవరి 31 వరకు

## జాతీయ రోడ్డు భద్రతా మాసం

# విజయవంతం చేయండి

- రోడ్డు భద్రతా మాసంలో భాగంగా వర్క్ షాప్‌లు ,సెమినార్లు, డ్రైవర్లకు ,స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు, కంటి చెకప్ క్యాంప్ లు నిర్వహించాలి
- రోడ్డు భద్రతా మాసంలో పోలీస్‌లు , విద్యాశాఖ ఇతర విభాగాలు భాగస్వామ్యం కావాలి
- రవాణా శాఖ యూనిఫాం ఉద్యోగులు కొత్త లోగోను ధరించాలి
- ట్రాఫిక్ అవేర్నెస్‌పై రవాణా శాఖ అధికారులు ప్రతి నెలల్లో నాలుగు స్కూల్స్‌ను సందర్శించి అవగాహన కల్పించాలిలి
- ఆర్టీసీలో పెండింగ్ పనులు పూర్తి చేయాలి-
- రవాణా శాఖ ఆర్టీసీ అధికారులతో జూమ్ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రవాణా శాఖ ఆర్టీసీలో తాజా పరిస్థితి గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఎంత వరకు అమలయ్యాయి రేపటి నుండి జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసం కార్యక్రమాన్ని గ్రామగ్రామాన విజయవంతం చేసి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడానికి తీసుకోవల్సిన చర్యల పై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశాన్ని నిర్వహించారు. జూమ్ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ పాల్గొన్నారు. జనవరి 1 నుండి జనవరి 31 వరకు జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసం విజయవంతం చేసి రోడ్డు భద్రత పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో ఉన్న 97 ఆర్టీసీ డిపో లు ,62 రవాణా కార్యాలయాల్లో భద్రతా నియమాలు తో అవగాహన కల్పిస్తూ బానర్ ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు భద్రతా మాసంలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు ఐఏఎస్, ఐపీఎస్ లు భాగస్వామ్యం అయ్యేలా చూడాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. ప్రతి పాఠశాలలో ట్రాఫిక్ అవేర్నెస్‌పై అవగాహన కల్పించాలని రోడ్డు భద్రతా పై ఆర్టీసీ రవాణా శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

రోడ్డు భద్రతా పై స్కూల్ విద్యార్థులతో అవగాహన ర్యాలీ , ట్రైనింగ్ క్లాస్ లు ,వర్క్ షాప్ లు ,సెమినార్ లు, కంటి చెకప్ క్యాంప్ లు,డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశం చారు. విద్యా శాఖ ఆధ్వర్యంలో ప్రతి పాఠశాలలో రోడ్డు భద్రతా పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో కార్యక్రమాలు చేపట్టాలని డీజీపీ జితేందర్ కి ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. రెవిన్యూ పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో లో కూడా గ్రామీణ స్థాయి నుండి ఈ కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలునిచ్చారు. దేశంలో రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల మరణాలను తగ్గించడానికి ఇప్పటికే రవాణా శాఖ పలు కార్యక్రమాలను చేపడుతోంది. ఆర్టీసీ లో కొత్త బస్సుల యాక్షన్ ప్లాన్ పై అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ లో కొత్తగా నియామకం కానున్న ఉద్యోగాల భర్తీ ,ఇప్పటికే పెద్దపల్లి ఏటూరు నాగారం లకి మంజూరు చేసి ఆర్టీసీ బస్సు డిపోల పురోగతి పై అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ లో కారుణ్య నియామకాలు పెండింగ్ లేకుండా చూసుకోవాలని సూచించారు.మధిర ,కోదాడ , హుజూర్ నగర్ ,మంథని , ములుగు బస్ స్టేషన్ లో పునరాభివృద్ధి తదితర వాటిపై మంత్రి పొన్నం ప్రభాకర్ పలు సూచనలు చేశారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, జేటిసి లు , డీటీసి లు ,ఆర్టీవో లు , ఆర్టీసీ ఈడీలు , ఆర్ఎంలు పాల్గొన్నారు.

# రైతు భరోసాపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

- కేవలం విధి విధానాలపై మాత్రమే చర్చించాం
- మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: రైతు భరోసా మీద తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సత్తుపల్లి శివారు వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ఏడాది పాలనలో రూ. 21 వేల కోట్ల రుణామాఫీ, రూ.7,625 వేల కోట్ల రైతు బంధు, రూ. 3 వేల కోట్ల రైతు భీమా ఇచ్చిందని ప్రకటించారు. సన్న ధాన్యానికి బోనస్ ఇచ్చామని స్పష్టం చేశారు. పంట వేసిన ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలనేదే స్థూలంగా తమ ప్రభుత్వం ఆలోచన అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతు భరోసా మీద ఎలాంటి నిబంధనలు కానీ పంట వేయనటువంటి రైతులను తగ్గించటం కోసం చేసే ప్రయత్నం కానీ తమ ప్రభుత్వం ఇంత వరకు ఏ విధమైన ఆలోచన చేయలేదని అన్నారు. కేబినెట్ సబ్ కమిటీ కేవలం విధి విధానాల మీద చర్చించడం మాత్రమే చేశామన్నారు. ఈ రోజు ఈ నిమిషం వరకు రైతు భరోసాపై ఎలాంటి నిర్ణయం చేయనటువంటి ప్రభుత్వంపై ప్రసార సాధనాల ద్వారా కానీ ప్రతి పక్షాలు దుష్ప్రచార చేసే ఆలోచన చేయొద్దని తెలిపారు. రైతు భరోసాపై తాము చేసిన చర్చల ఫలితాలను కేబినెట్‌లో పెడతామని అన్నారు. రైతు భరోసాపై కేబినెట్ నిర్ణయమే తుది నిర్ణయమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ రైతు దోపిడీ ప్రభుత్వం

**రేవంత్ సర్కార్‌పై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫైర్**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. అన్ని వర్గాలను నట్టేట ముంచుతుంది. మరి ముఖ్యంగా అన్నదాతలను నిర్లక్ష్యం చేస్తోంది రేవంత్ సర్కార్. రైతుబంధును ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.. వరి ధాన్యం తూకం విషయంలో రైతులను మోసం చేస్తున్నారు. ఐకేపీ సెంటర్ల వద్ద కాంగ్రెస్ నాయకులు రైతులను మోసం చేస్తూ దోపిడీకి తెరలేపారు. అన్నదాతకు జరుగుతున్న మోసాలపై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. రైతులకు రైతుబంధు డబ్బులు జమ చేయకపోగా కాంగ్రెస్ రాబందులు ఉల్టా రైతులనే దోపిడీ చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. జోగులాంబ జిల్లా ఐజ మండలంలో ఆర్డీఎస్ కెనాల్ కింద పండించిన వరి ధాన్యాన్ని గవర్నమెంట్ ఐకేపీ సెంటర్ల ద్వారా కొనుగోలు చేస్తున్నారు. చాలా చోట్ల మహిళా సమాఖ్య అధ్యక్షురాళ్ల అకౌంట్‌ను తమ గుప్పిట్లో పెట్టుకొని ఇదే అదనుగా ఐకేపీ సెంటర్ల దగ్గర కాంగ్రెస్ నాయకులు రైతులను పెద్ద ఎత్తున మోసం చేస్తున్నారు. క్వింటాల్‌కు నాలుగు కిలోల చొప్పున తక్కువ తూకం వేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఒక ఎకరం 30 క్వింటాలు దిగుబడి వస్తుంది.. కావున క్వింటాల్‌కి నాలుగు కిలోల చొప్పున తీసివేస్తే ఒక ఎకరం మీద రైతు రూ. 3500లు నష్టపోతున్నారు. మళ్లీ హమాలీ పేరిట క్వింటాల్ చొప్పున రూ. 46 వసూలు చేస్తున్నారు. ఈ లెక్క ప్రకారం సగటున ఒక ఎకరానికి ఐకేపీ సెంటర్ల ద్వారా గవర్నమెంట్‌కి విక్రయిస్తే రూ. 4880లు రైతులు నష్టపోతున్నామని ఇక్కడి రైతులు ఆవేదన చెందుతున్నారని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. కేసీఆర్ గవర్నమెంట్‌లో ఎకరాకు పెట్టుబడి సహాయంగా రూ. 5000 అందజేస్తే రేవంత్ రెడ్డి గవర్నమెంట్‌లో ఉల్టా ఎకరాకు రూ. 4880 నష్టపోతున్నారు. మొత్తం రైతుల నుండి దోచుకున్న సొమ్ము ఎకరాకు దాదాపు పదివేల రూపాయలన్న మాట! ఇట్ల గుట్టు చప్పుడు కాకుండా తెలంగాణ రైతులను ఇంకా ఎన్ని చోట్ల దోచుకుంటున్నారో ఈ కాంగ్రెసు కేడీలు! ఒక కన్నేసి ఉంచండి. రైతన్నలారా, తస్మాత్ జాగ్రత్త!! అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

# నూతన సంవత్సరం అద్భుతంగా ఉండాలి

- ప్రజలు సుభిక్షంగా ఉండాలి
- కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాబోయే నూతన సంవత్సరం అద్భుతంగా ఉండి ప్రజల సుభిక్షంగా ఉండాలని కేంద్ర బొగ్గు గండ శాఖ మంత్రి జి కషన్ రెడ్డి అన్నారు. నూతన సంవత్సరాదిని పురస్కరించుకొని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి విడుదల చేసిన పత్రికా ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ప్రజలందరికీ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు. గడిచిన 2024 తెలంగాణ బీజేపీకి మధురస్మృతులను మిగిల్చింది. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేనంతగా రాష్ట్రంలో బీజేపీ 8 పార్లమెంట్ సీట్లు గెలిచింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి, బీజేపీకి మీరు అందించిన మద్దతు వల్ల మోదీ 3.0 ప్రభుత్వంలో తెలంగాణ మెరుగైన భాగస్వామ్యం పొందింది. రాష్ట్రంలో పోలయినటువంటి మొత్తం ఓట్లలో 77,43,947 ఓట్లను సొంతం చేసుకున్న బీజేపీ, 36 శాతం ఓట్లతో తెలంగాణవ్యాప్తంగా గణనీయమైన ప్రభావం చూపింది. అంతేకాదు, బీజేపీని తెలంగాణ ప్రజలు ఒక ప్రత్యామ్నాయ శక్తిగా చూస్తున్నారు. బీజేపీకి మద్దతుగా నిలిచిన తెలంగాణ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. నరేంద్రమోదీ సుపరిపాలన, అభివృద్ధి లక్ష్యాలకు తోడు రాష్ట్రంలో ప్రజల పక్షాన పోరాటాలు, ఉద్యమాలు చేస్తూ, బాధితులకు భరోసానిస్తూ, బీజేపీ ప్రజల ఆదరాభిమానాలను సొంతం చేసుకుంది. బీజేపీ పట్ల మీరు చూపిస్తున్న ఈ ఆదరాభిమానాలు 2025 లోనూ కొనసాగుతాయని ఆశిస్తున్నాను. 2025 లో ప్రజలందరికీ మంచి చేకూరాలని, సుఖసంతోషాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నరేంద్రమోదీ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని మనవి చేసుకుంటూ ప్రజలందరికీ మరోమారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన సంవత్సర వేడుకలు శృతి మించవద్దు

**బాలానగర్ జోన్ ఏడీసీపీ సత్యనారాయణ**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నూతన సంవత్సర వేడుకలలో భాగంగా బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నర్సాపూర్ చౌరస్తా వద్ద నూతన సంవత్సర వేడుకలు సజావుగా జరుపుకోవడంపై అవగాహనా కార్యక్రమం మంగళవారం బ్రైట్ ఫ్యూచర్ ఎన్జీవో సహకారంతో బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా బాలానగర్ జోన్ అడిషనల్ డీసీపీ పి. సత్యనారాయణ, ఏసీపీ జి. హనుమంతా రావు హాజరై ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏడీసీపీ సత్యనారాయణ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను సురక్షితంగా, సక్రమంగా నిర్వహించేందుకు సైబరాబాద్ పోలీసులు కఠిన నిబంధనలను చేపట్టారని తెలిపారు. ముఖ్యంగా నగర వ్యాప్తంగా రాత్రి 8 నుంచి బుధవారం ఉదయం 7 గంటల వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు వాడినా, సరఫరా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానిత ప్రాంతాలలో తనిఖీలు కొనసాగుతాయని వెల్లడించారు. ఇక, మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని, ప్రధాన మార్గాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తారని, ఎవరైనా డ్రంక్ డ్రైవ్‌లో దొరికితే వదిలిపెట్టేది లేదన్నారు. కొందరు వ్యక్తుల నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ప్రమాదాల ద్వారా అమాయకుల ప్రాణాలు పోతున్నాయని, ఈ క్రమంలో బాలానగర్ పరిధిలో మంగళవారం రాత్రి ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం ఏసిపి హనుమంతా రావు నిర్వాహకులకు ముఖ్య సూచనలు చేశారు.. ఈవెంట్ వేదికల వద్ద తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం తప్పనిసరి అన్నారు. అదనంగా, శబ్ద కాలుష్య నిబంధనలకు అనుగుణంగా రాత్రి 10 గంటల తర్వాత బహిరంగ లౌడ్ స్పీకర్లను తప్పనిసరిగా ఆఫ్ చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఐ నాగి రెడ్డి, ఎస్ఐలు హాజీ మియా, సరితా రెడ్డి, బ్రైట్ ఫ్యూచర్ ఎన్జీవో ప్రతినిధులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.




# సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: విద్యావ్యవస్థలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల పాత్ర కీలకమైనది విద్యా వ్యవస్థలో వీరిని విలీనం చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించే అన్ని రకాల వసతులు కల్పించాలని కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా యాదగిరి శేఖర్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి ప్రభుత్వ ఉద్యోగికి వర్తించే అన్ని వసతులు కల్పించాలి. తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన క్రమబద్ధీకరణ హామీని నిలబెట్టుకోవాలని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు రెగ్యులరైజేషన్ చేయాలని 22 రోజులుగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. చట్టం కొరకు 2018 లోనే కేంద్రంతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి సంరక్షణ చట్టానికి ప్రయివేట్ బిల్ పెట్టించమని ఈ బిల్లుకు సపోర్ట్ చేసేవారు లేక అడుగున పడి పోయింది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యా సుంకం పేరుతో లక్షల కోట్లు కూడా పెట్టి విద్య వ్యవస్థకు ఖర్చు పెట్టకుండా దానిని వేరే పద్దు కు మారుస్తున్నారని అన్నారు. పట్టభద్రుల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. పట్టభద్రుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి అభివృద్ధి ధ్యేయంగా మీ ముందుకు వస్తున్నానని ఎమ్మెల్సీగా కాదు మీకు సేవ చేసే సేవకుడిగా వస్తున్నాను అని అన్నారు. పట్టభద్రుల సేవే మార్గం అభివృద్ధి దేంగా వస్తున్నానని అన్నారు. కనీస వేతన చట్టం అమలకు కృషి చేస్తానన్నారు. గ్రంథాలయాల బలోపేతం చేస్తాను ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాను పాలకుడిగా కాదు సేవకుడిగా మీ ముందుకు వస్తున్న ఈ కార్యక్రమంలో ట్రస్మా గౌరవ అధ్యక్షులు లింగ గౌడ్, వెంకటేశం ట్రస్మా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ట్రస్మా బాధ్యులు సెయింట్ అంతోని,ప్రమోద్, సతీష్ ,ప్రశాంత్, కిషన్, ఎం నాగిరెడ్డి,మచ్చేందర్, బాబు ,రవి తదితరులు పాల్గొన్నారు.

# స్వామి ముద్దంకు ఎన్సీఆర్సీ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి:నేషనల్ కంజుమర్స్ రైట్స్ కమిషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ర్యాడిసన్ బ్లూ హొటల్‌లో మెగా బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు కార్యక్రమం ఘనంగా జరిగింది.

వివిధ రంగాల్లో విశేషంగా రాణిస్తున్న ప్రముఖులకు ఈ అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వినూత్న ఆలోచనలతో తన ప్రత్యేకమైన సాంకేతిక పయానన్ని కొనసాగిస్తున్న స్టార్టప్‌లకు గాను స్వామి ముద్దంకు బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డును అందించి సత్కరించారు. జాతీయ సామాజిక న్యాయవేదిక సమన్వయకర్త వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ఎన్‌సీఆర్‌సీ ఫౌండర్ చైర్మెన్ ఎంవీఎల్ నాగేశ్వరరావు, రిడ్జ్ గ్రూప్ గ్లోబల్ చైర్మెన్ ఎమ్మెన్నార్ గుప్త స్వామి ముద్దంకు అవార్డు అందించి సత్కరించారు. ఈ అవార్డు స్వీకరణ సందర్భంగా స్వామి ముద్దం మాట్లాడుతూ, “ఈ అవార్డు నా ప్రొఫెషనల్ ప్రయాణానికి ప్రేరణగా నిలుస్తుంది. భవిష్యత్తులో మరింత ఉత్తమమైన సేవలందించేందుకు ఇది ఒక ఉత్తేజకరమైన గుర్తింపుగా ఉంది” అని ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రధానోపాధ్యాయుడు రాములుపై దాడిచేసిన వారిని శిక్షించాలి

- తుక్కుగూడ ఉన్నత పాఠశాలను సందర్శించిన టిపిటిఎఫ్ బృందం
- టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పక్షాన రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ఉన్నత పాఠశాలను టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి వి మనోహర్ రాజు ,ఫెడరేషన్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు రఘునందన్, ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు ఎం ప్రకాష్ రావు ,రాష్ట్ర ఉపాధ్యక్షులు మార్పల్లి లక్ష్మయ్య యాదవ్, బాలల హక్కుల సంఘం నాయకులు కిష్టయ్య ల సందర్శించి , ప్రాధానోపాధ్యాయులు రాములు పైన జరిగిన దాడి వివరాలను, విద్యార్థి కాళ్ళు మొక్కించిన దుశ్చర్యలపై సమాచారాన్ని సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు పైన దుండగులు చేసిన దాడిని టీపిటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడి చేత విద్యార్థి కాళ్లు మొక్కించడం అనేది సభ్య సమాజం తలదించుకొని, సిగ్గుపడే చర్యగా ఉన్నదన్నారు. ప్రధానోపాధ్యాయుడు రాములు విద్యార్థులను సాయంత్రం పీరియడ్లో బయట కూర్చోబెట్టుకొని గణిత ఎక్కాలు చదివిస్తూ నేర్పిస్తున్న క్రమంలో అనుకోకుండా స్వామి మాల వేసుకొని ఉన్న విద్యార్థి మోకాలు తగలడం జరిగింది. దీనిని బయట వ్యక్తులు చిలువలు పలువలుగా చేసి, మరోరోజు సోషల్ మీడియాలో కూడబల్కొని గుంపుగా పాఠశాలకు చేరుకొని ప్రధానోపాధ్యాయుల పైన విచక్షణ రహితంగా దాడి చేయడం, దుస్తులను చింపివేయడం, అడ్డు వచ్చిన సహోపాధ్యాయులను దేవ శుద్ధి చేస్తామని బెదిరించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు హేతుబద్ధంగా, శాస్త్రీయ పద్ధతులలో పాఠాలు చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. గతంలో నిజామాబాద్ జిల్లా కోటగిరి ఉన్నత పాఠశాలలో మల్లికార్జున అనే ఉపాధ్యాయుని పైన కూడా ఇలాంటి దాడులే జరిగాయి. తుక్కుగూడ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేసేవిధంగా విద్యార్థులందరి ముందు ప్రధానోపాధ్యాయిని పైన భౌతిక దాడులకు పాల్పడిన దృశ్యాలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నప్పటికీ నేటి వరకు జిల్లా విద్యాధికారులు గాని, రాష్ట్ర విద్యాధికారులు గాని బహిరంగ విచారణ జరపకపోవడం పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు రక్షణగా చర్యలు తీసుకోకుండా అనేది సరైనది కాదని టీపిటిఎఫ్ భావిస్తున్నది. ఇది ప్రధానోపాధ్యాయుడు రాములు పై జరిగిన దాడికి మాత్రమే కాదు , మొత్తం ఉపాధ్యాయ లోకం మీద జరిగిన దాడిగా టి పి టి ఎఫ్ భావిస్తూ, ఈ దాడికి పాల్పడిన దుండగులను వెంటనే అరెస్టు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డి పి టి ఎఫ్ డిమాండ్ చేస్తున్నది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సమాజం కూడా ఆలోచించాలని కోరారు.

# ఈ ఏడాదిలో అయినా ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ లోక్‌దళ్ డిమాండ్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే నూతన సంవత్సరంలో అయినా..ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ లోక్‌దళ్ ( భారత జాతీయ లోక్‌ద్ ఓం ప్రకాష్ ) పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుళ్లూరి వెంకట రాజేశ్వర్ రావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగు ప్రజలకు నూతన సంవత్సర శుభోదయం పలికారు. ఈ ఏడాదిలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగాలని ఆకాంక్షించారు. నిరుద్యోగ సమస్యలు పరిష్కారం కావాలని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రావాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇతర పార్టీలకు చెందిన నేతలు లోక్‌దళ్ పార్టీలో చేరారు. పి. సత్యనారాయణ, పి.విష్ణు, సీహెచ్ పద్మ, ఎన్ అండాలు, సుదర్శన్ రావు తదితర నేతలు పార్టీలో చేరినట్లు పుళ్లూరి వెంకట రాజేశ్వర్ రావు తెలిపారు.

# గోరంత పెరుగుదల.. కొండంత విష ప్రచారం

- క్రైమ్ రేట్ పై విషం చిమ్ముతున్న బీఆర్ఎస్
- బీఆర్ఎస్ హయాంలో నాలుగేళ్లలో నాలుగు రెట్లు పెరిగిన సైబర్ నేరాలు
- 2020తో పోల్చితే 2021లో అసాధారణంగా పెరిగిన నేరాల సంఖ్య
- ఎమ్మెల్యేలు, మంత్రుల జోక్యంతో గతంలో నమోదు కాని కేసులు
- ప్రస్తుతం స్వేచ్ఛగా పని చేస్తున్న పోలీసు శాఖ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలో నేరాలు పెరిగిపోతున్నాయి. హత్యలు, అత్యాచారాలు ఎక్కువవుతున్నాయంటూ నాలుగు రోజులుగా బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు మొదలు ఆ పార్టీలోని చోటామోటా నేతలు గుండెలు బాదుకుంటున్నారు.. అందుకు వారు చూపుతున్న గణాంకాలన్నీ రాష్ట్ర పోలీసు శాఖ వార్షిక నివేదిక ఆధారంగానే.. వాస్తవానికి గత పదేళ్లతో మరీ ముఖ్యంగా గత అయిదేళ్లతో పోలిస్తే ఈ ఏడాది నేరాల పెరుగుదల శాతం స్వల్పమే... పోలీసు శాఖ విడుదల చేసిన నివేదికను పరిశీలిస్తే బీఆర్ఎస్ హయాంలోనే నేరాలు సంఖ్య ఎంత విచ్చలవిడిగా పెరిగిపోయిందో తెలిసిపోతుంది.

**గత ప్రభుత్వ వైఫల్యంతోనే :** పోలీసు శాఖ విడుదల చేసిన వార్షిక నివేదికలో 2020 (జనవరి నుంచి నవంబరు) నుంచి 2024 వరకు వరుసగా అయిదేళ్ల నేరాల గణాంకాలున్నాయి. ఇందులో 2020-2021 సంవత్సరాల్లో నమోదైన కేసులు బీఆర్ఎస్ హయాంలో అసాధారణంగా పెరిగిన నేరాలు ఘోరాలకు అద్దం పడుతున్నాయి.

**ఉదాహరణకు :** 2020లో ఆస్తుల కోసం హత్యలు 44 జరిగితే 2021లో అవి 85కు పెరిగాయి. అంటే దాదాపు రెండింతలయ్యాయి. దొంగతనాలు 2020లో 8,330 చోటు చేసుకుంటే 2021లో అవి 12,351కు పెరిగాయి. అంటే ఒక్క ఏడాదిలోనే 4 వేలకుపైగా దొంగతనాలు పెరిగాయి. హత్యలు 2020లో 660 జరిగితే 2021లో 838 జరిగాయి. ఏడాదిలోనే సుమారు 178 హత్యలు ఎక్కువగా నమోదయ్యాయి. 2020లో 9,072 మోసాలకు సంబంధించిన కేసులు (ఛీటింగ్) నమోదైతే 2021లో ఏకంగా 14,666కు పెరిగాయి. అంటే ఏడాది కాలంలోనే 5 వేలకుపైగా అధికంగా కేసులు నమోదయ్యాయి. 2020లో సైబర్ నేరాలు 4,517గా ఉంటే 2021లో అవి ఏకంగా 8,826కు, 2022కు 13,895కు పెరిగాయి. అంటే బీఆర్ఎస్ పాలనా కాలంలో సైబర్ నేరాలు రెండేళ్లలో రెండు మూడింతలు అధికమయ్యాయి.

**బీఆర్ఎస్ హయాంలోనే వరకట్నపు హత్యలు.. మహిళలపై వేధింపులు :**

బీఆర్ఎస్ పాలనా హయాంలో వరకట్నపు హత్యల్లో పెద్ద సంఖ్యలో మహిళలు ప్రాణాలు కోల్పోయారు.. 2020లో వరకట్నపు హత్యల్లో 42 మంది మహిళలు ప్రాణాలు కోల్పోతే... 2021లో 33, 2022లో 40, 2023లో 33 మంది మహిళలు హత్యకు గురయ్యారు. 2024 వరకట్నపు ఈ హత్యల సంఖ్య 22కు తగ్గింది. గత అయిదేళ్లలో ఇదే అత్యల్పం. వరకట్న వేధింపులతో మరణాలు బీఆర్ఎస్ హయాంలోనే ఎక్కువగా చోటు చేసుకున్నాయి. వరకట్నపు సమస్యలతో 2020లో 44 మంది మహిళలు ప్రాణాలు కోల్పోగా... 2021లో ఆ సంఖ్య ఏకంగా 160కు పెరిగింది.. అంటే ఒక్క ఏడాదిలోనే ఈ క్రైమ్ దాదాపు నాలుగు రెట్లు పెరిగింది.. 2023లో 132 మంది మహిళలు బలవగా 2024 ఆ సంఖ్య 126కు తగ్గింది. వరకట్నపు వేధింపుల విషయంలోనూ బీఆర్ఎస్ పాలనా కాలంలో మహిళలకు అఘాయిత్యాలు పెరిగిపోయాయి. 2020లో వరకట్నపు వేధింపుల కేసులు 6,544 నమోదైతే 2021లో ఆ సంఖ్య 8,429కు పెరిగింది. ఏడాదిలోనే 2 వేల కేసులు పెరిగాయి. నాటి నుంచి వరుసగా 2022లో అవి 9,071కు పెరగగా.. 2023లో ఏకంగా 9,458కి పెరిగాయి. 2024లో మాత్రం ఆ సంఖ్య 8,973కు పడిపోయింది.

**సైబర్ బాధితులకు బాసటగా :** తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సైబర్ సెక్యూరిటీ బ్యూరోను బలోపేతం చేశారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో సమర్థంగా పని చేస్తూ సైబర్ బాధితులకు బాసటగా నిలిచింది. సైబర్ నేరాల బారిన పడి డబ్బులు కోల్పోయిన వారికి 2023లో కేవలం రూ.8 కోట్లు తిరిగి ఇప్పించగలిగితే 2024లో రూ.180 కోట్లను సైబర్ సెక్యూరిటీ బ్యూరో రికవరీ చేసింది. 2023 రికవరీతో పోల్చితే ఇది 2,060 శాతం ఎక్కువ.



**తగ్గిన రాజకీయ జోక్యం :** బీఆర్ఎస్ హయాంలో నడి రోడ్డుపైనే న్యాయవాద దంపతుల హత్య.. వాటిని వీడియో తీయడం.. పలు దారుణమైన హత్యలు, అత్యాచారాలు చోటు చేసుకున్నాయి. నేరాల సంఖ్య విచ్చలవిడిగా పెరగడంతో నాటి పాలకులు పోలీస్ స్టేషన్లకు వెళ్లకుండా కేసులు నమోదు చేయకుండా జాగ్రత్త పడ్డారు. పోలీసు శాఖ విడుదల చేసిన నివేదికను పరిశీలిస్తే 2020తో పోల్చితే 2021లో కేసుల సంఖ్య అసాధారణంగా పెరిగింది. ఆ తర్వాత తగ్గుముఖం పట్టడానికి ప్రధాన కారణాలు కేసులు నమోదు చేయకుండా అడ్డుకోవడం, బాధితులను బెదిరించి సెటిల్‌మెంట్ చేయడం.. ప్రజా ప్రతినిధుల అపరిమిత జోక్యం. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పోలీసు శాఖ స్వేచ్ఛగా పని చేస్తోంది. స్టేషన్‌కు వెళ్లిన ప్రతి బాధితుని ఫిర్యాదును నమోదు చేస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికార పార్టీ నాయకుల జోక్యం ఏమాత్రం లేకపోవడంతో పోలీసు శాఖ ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా తమ పని చేసుకుపోతోంది.

# ప్రజల ఆశలు అడియాశలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రజలు గంపెడాశలతో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చి మోసపోయామని భావిస్తున్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకొని మరో సంవత్సరంలోకి అడుగుపెడుతోందని, రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా ఇది ప్రభుత్వమేనా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. 75వ రాజ్యాంగ సవరణలో పార్లమెంటుకు ఎంత అధికారం ఉంటదో గ్రామపంచాయతీకి కూడా అంతే అధికారం ఉంటదని రాజీవ్ గాంధీ చెప్పారు. కానీ, కాంగ్రెస్ ఏలుబడిలో తెలంగాణలో రాజీవ్ గాంధీ మాటకు విలువలేకుండా పోయింది. రాజీవ్ గాంధీ బతికుంటే రేవంత్ రెడ్డి పాలనను చూసి కన్నీరుమున్నీరు అయ్యేవారు. రాష్ట్రాభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలు. సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీల పదవికాలం ముగిసినా కూడా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడం లేదు. గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లను పెట్టి పాలన చేస్తున్నారు. కార్యదర్శులు వాళ్ల సొంత డబ్బులతో గ్రామాల్లో చిన్నచిన్న పనులు చేయిస్తున్నారు. గ్రామాల్లో ఎక్కడా చూసినా కూడా చెట్లు ఎండిపోతున్నాయి.

భారత చెస్ గ్రాండ్ మాస్టర్,ఆంధ్రప్రదేశ్ ఆణిముత్యం కోనేరు హంపి న్యూయర్క్ వేదికగా జరిగిన ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్ షిప్ మహిళల విభాగంలో విజేతగా ఆవిర్భవించడమే కాదు,దిగ్గజ ఆటగాడు విశ్వనాథన్ ఆనంద్ తర్వాత రెండుసార్లు ఈ టైటిల్ సాధించిన తొలి భారతీయ చెస్ ప్లేయర్ గా ఓ సరికొత్త రికార్డును తన పేర లిఖించుకోవడం ఎంతైనా హర్షణీయం.ముఖ్యంగా 110 మంది క్రీడాకారిణిల మధ్య స్విస్ ఫార్మాట్ లో 11 రౌండ్ల పాటు జరిగిన ఈ టోర్నీలో హంపి 8.5 పాయింట్ లతో అగ్రస్థానంలో నిలిచి మరీ టైటిల్ ను దక్కించుకోవడం ఒక గొప్ప విశేషం.అదేమాదిరి జు వెన్ జున్ ( చైనా ) తర్వాత రెండు సార్లు ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్ గా నిలిచిన రెండో మహిళా క్రీడాకారిణిగా తన కంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సాధించుకున్నారు ఈ కోనేరు హంపి.అదేమాదిరి ఈసారి ప్రపంచ ఛాంపియన్ షిప్ లో హంపి 10 వ సీడ్ గా బరిలోకి దిగి తొలి రౌండ్ లో అమీనా కైర్ బెకోవా ( కజకిస్తాన్ ) చేతిలో ఓడిపోయినప్పటికి,ఆ తరువాత పుంజుకొని రెండో రౌండ్ లో సలోమి మెలియా ( జార్జియా ) పై గెలిచి,అల్మీరా ( ఫ్రాన్స్ ) తో నాలుగో రౌండ్ గేమ్ ' డ్రా ' చేసుకుంది.దీంతో తొలి రోజు నాలుగు రౌండ్ లు

## ఆంధ్రప్రదేశ్ ఆణిముత్యం కోనేరు హంపి!

ముగిశాక హంపి కేవ లం 2.5 పాయింట్లతో 38 వ స్థానంలో నిలిచింది. అయితే రెండో రోజు మన ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణి హంపి తన అసలు సిసలు ఆటతీరును బయటకు తీసి అత్యద్భుతంగా ఆడింది.అందులో భాగంగా జెన్నిఫర్ యు (అమెరికా) పై, వంతిక అగర్వాల్ (భారత్) పై,తు-ర్మంక్ ముంఖ్ జుల్ (మంగోలియా) పై,నినో బస్సియాష్ విలి (జార్జియా) పై కోనేరు హంపి విజయం సాధించి తన వీర ప్రతాపం చూపింది. దాంతో ఎనిమిది రౌండ్‌లు ముగిశాక హంపి 6.5 పాయిం ట్లతో జు వెన్ జున్,హారికలతో కలిసి సంయుక్తంగా అగ్రస్థానాన్ని చేరుకుంది.ఇక చావో రేవో తేల్చుకునే చివరి రోజు మాత్రం కోనేరు హంపి జు వెన్ జున్, కాటరీనాలతో జరిగిన గేమ్ లను ' డ్రా ' చేసుకోవడమే కాదు చివరి గేమ్ లో మాత్రం తన అసాధారణ ప్రతిభ కనబరచి ఎట్టకేలకు ఇండోనేసియా ప్లేయర్ ఖరిస్మాపై విజయకేతనం ఎగురవేసి టాప్ ర్యాంకును ఖరారు చేసుకోవడం అనేది కోనేరు హంపి యొక్క అనితర సాధ్యమైన ఛాంపియన్ ఆటతీరుకు ఓ మచ్చు తునక,నిదర్శనం వంటిది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

ఏదిఏమైన వరల్డ్ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్ షిప్ లో విజేతగా నిలిచిన కోనేరు హంపి యొక్క అపార ప్రతిభ, పట్టుదల దేశవ్యాప్తంగా కూడా లక్షలాది మందిలో ఎనలేని స్ఫూర్తిని నింపుతుంది అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు. అంతేకాదు తాజా టైటిల్ తో రెండోసారి ర్యాపిడ్ ఛాంపియన్ షిప్ గెలిచిన ఏకైక భారతీయురాలిగా ఓ అసాధారణ ఘనతను తన సొంతం చేసుకొని ఒక గొప్ప చరిత్రకు అంకురార్పణ గావించింది ఈ భారత గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి.ఏమైనా అన్నింటికి మించి ఈ తెలుగు తేజం కోనేరు హంపి ఈ అత్యంత ప్రతిష్టాత్మకమైన 2024 లో ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్ షిప్ లో ఓ అద్భుత,మహోన్నత విజయం సాధించి యావత్ భారతదేశానికే గర్వకారణంగా నిలువడంతో పాటు,ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ కీర్తి,ప్రతిష్టలను సైతం విశ్వవ్యాప్తం గా ఇనుమడింపజేసి,యావత్ మహిళా లోకానికే ఓ గొప్ప ఎనలేని స్ఫూర్తిని నింపింది ఈ భారత గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి అనే మాట అక్షర సత్యం.జయ జయహెూ కోనేరు హంపి! మేరా భారత్ మహాన్!

## చెస్‌లో ఇంపైన విజయం సాధించిన హంపి

రాపిడ్ చెస్ మహిళా విభాగం లో విశ్వ కిరీటం సాధించిన కోనేరు హంపి కి అభినందనలు.ఇది మామూలు విజయం కాదు.ఇంపైన విజయం.ఎందుకంటే ఆమే చెప్పినట్టు 37 ఏళ్ల వయసులో యువ ఆటగాళ్లతో పోటీపడి గెలవడం దుస్సాధ్యం.ఆ వయసు వాళ్లు కుటుంబం తదితర అదనపు వత్తిడుల మధ్య ప్రాక్టీసు కొనసాగించడం,ప్రపంచ స్థాయి మెరికలతో ఢీకొని గెలుపు చేజిక్కించుకోవడం గ్రేట్.ఆ విషయం లో సహకరించిన కుటుంబ సభ్యులను కూడా అభినందించాలి.పైగా ఈ విజయం ఆమె సాధించడం రెండో సారి. ఇంతవరకూ ఆ రికార్డు చైనా చేతిలో మాత్రమే ఉంది. హంపి నేడు సాధించిన ప్రపంచ చాంపియన్ షిప్ ఎంతోమంది క్రీడాకారులకు మెరుగైన భవిత పట్ల ఆశ నింపగలదు.భారత దేశం మళ్లీ ప్రపంచ చదరంగం లో జయకేతనం ఎగురవేసింది.ఈ సంవత్సరమే ఒలింపియాడ్ లో ఉన్న రెండు బంగారు పతకాలూ సాధించడం,తర్వాత పద్దెనిమిదేళ్ల వయస్సులోనే గుకేశ్ ప్రపంచ చెస్ చాంపియన్ గా అవతరించడం, మళ్లీ రాపిడ్ చెస్ విభాగంలో కూడా హంపి రూపంలో భారత్ కిరీట ధారి కావడం గర్వకారణం.ప్రపంచ చెస్ రంగంలో భారత్ అగ్రగామి గా తళుకులీనబోతుంది.తథ్యం.

**– డా. డి.వి.జి.శంకర రావు , మాజీ ఎంపీ,**
**పార్వతీపురం. 94408 36931.**

# సామాజిక "న్యాయం కోసం" కులగణన చేయాల్సిందే

**మన్నారం నాగరాజు**
**95508 44433**


■ కుల లెక్కింపు రాజ్యాంగ రీత్యా రీత్యా అత్యవసరం....! ■ 75 ఏళ్లుగా బీసీల సమస్యలను నిర్లక్ష్యంచేయటం వల్లే ప్రస్తుత పరిస్థితి ■ దాదాపు 2550 కులాలకు ఇప్పటికీ పార్లమెంట్లోకి ప్రవేశించే అర్హత దొరకలే ■ కులంపై తొలిగా అధ్యయనం చేసిన బ్రిటీష్ సామాజిక శాస్త్రవేత్తలు ■ ఆంగ్లేయుల పాలనలో 10 సంవత్సరాల కొకసారి చొప్పున 6సార్లు కుల జనాభా గణన ■ కుల వృత్తుల అభివృద్ధికి నిర్మాణాత్మక చర్యలు చేపట్టాలి

మనువు, బ్రాహ్మణ వర్గం సృష్టించిన కులవ్యవస్థ అంటూ మనం నిత్యం చదువుతుంటాం. అయితే ఈ విషయంలో డా. బి.ఆర్ అంబేద్కర్ అసలు ఏమి చెప్పారో తెలుసుకుంటే కొంత ఆశ్చర్యం కలుగుతుంది.1916 మే 9న ఆమెరికాలోని కొలంబియా విశ్వ విద్యాలయంలో జరిగిన ఒక సెమినార్లో అంబేద్కర్ 'ఇండియాలో కులాలు, వాటి నిర్మాణం, పుట్టుక, అభివృద్ధిక్రమం' అనే ఒక పరిశోధనా పత్రాన్ని సమర్పించారు, ఇందులో మొత్తం 17 పేరాలున్నాయి, 1996లో వెలువడిన ఆయన సుప్రసిద్ధ రచన 'కులనిర్మూలన'లోను, 194లో దాని మూడవ ప్రచురణలోనూ ఆ పరిశోధనాపత్రాన్ని యథాతథంగా చేర్చారు. తర్వాతి కాలంలో అంబేద్కర్ దానిని ఎన్న డూ మార్చలేదు, అంటే ఆ పరిశోధనా పత్రాన్నిఆయన ప్రామాణిక రచనగా భావించాలి.

ఇక స్వాతంత్రం వచ్చిన తొలి నాళ్ల నుంచి కూడా ఈ దేశంలో గత 75 ఏళ్లుగా ఏర్పడిన కేంద్ర ప్రభుత్వాలు బీసీల సమస్యలను నిర్లక్ష్యం చేయటం వల్లే ప్రస్తుత పరిస్థితికి కారణం అని చెప్పక తప్పదు. ప్రధానంగా బీసీలకు హక్కులు, అవకాశాల కోసం రాజ్యాంగంలో స్పష్టంగా ఏర్పాటు చేసినా వారి అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు ఇంత వరకు ప్రారంభించలేదని, అణచివేతకు గురవుతున్నారన్నది నిశ్శందేహం, కేంద్ర ప్రభుత్వం గుర్తించిన 2600 బీసీ కులాల్లో దాదాపు 2550 కులాలకు ఇప్పటికీ పార్లమెంట్లోకి ప్రవేశించే అర్హత ను సాధించలేకుండా పోయాయంటే అతిశయోక్తి కానేకాదు. ఈ ఓబిసీ జాబితాలో సంచారజాతులు, పాక్షిక సంచార జాతులు, భిక్షాటన కులాలు - ఆదిమ తెగలు ఉన్నాయి. ఈకులవృత్తుల అభివృ ద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్మాణాత్మక చర్యలు చేపట్టకపోవటంతో వారి పరిస్థితి ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉందని చెప్పక తప్పదు. ఇక అసలు విషయానికొద్దాం

దేశాన్ని దాదాపు 250 సంవత్సరాలుగా మెల్లమెల్లగా ఆక్రమించిన బ్రిటీషు వలసవాద పాలన తొలిదశలో కంపెనీ వ్యాపారం, తదుపరి దశలో భూమి రెవెన్యూ వసూళ్ల వ్యవస్థపై దృష్టి కేంద్రీకరించి దోపిడీ సాగించింది. గ్రామీణ సామాజిక నిర్మాణాన్ని బ్రిటీషు పాలకులు భూమి సంబంధాల్లో భాగంగానే భావించారు. గ్రామీణ సమాజాన్ని వ్యవసాయక మతాల ఉత్పత్తి సంబంధాల ద్వారా అర్థం చేసుకోవాలనే వారు ప్రయత్నించారు, 1857 సిపాయి తిరుగుబాటు బ్రిటీషు వారి కళ్లు తెరిపించింది, కులం, మతం.... ఈ రెండుఅంశాలూ, భూమితో పాటు ఇక్కడి ప్రజలపై చూపుతున్న ప్రభావం బ్రిటీషువారి దృష్టికి వచ్చింది. కుల కట్టుబాట్లు, మత ఆచార వ్యవహారాలూ, కులానికీ, మతానికీ మధ్యవున్న విడదీయరాని సంబంధంపై బ్రిటీషు, పాశ్చాత్య సోషియాలజిస్టులు, ఆంత్రోపాలజిష్టులు అధ్యయనాన్ని వేగవంతం చేశారు. ఎత్నోగ్రాఫిక్ అధ్యయనాలు పెరిగాయి,

1857 కంటే ముందు మద్రాసు ప్రావిన్స్లో జిల్లా మాన్యువల్స్, గజిటీర్స్, జనాభా లెక్కలు.... వంటి అంశాలు రెండు మూడు సార్లు జరిపినప్పటికీ అది తక్కువ స్థాయిలోనే జరిగింది. కానీ 1857 తరువాత తమ ఆధీనంలో వున్న ప్రాంతాల్లో (బ్రిటీషు ఇండియా) ప్రత్యేక శ్రద్ధతో జిల్లా మాన్యువల్స్, గజిటీర్స్ తయారు చేయడం ద్వారా ఆ ప్రాంతాల భూ వ్యవస్థలతో పాటు సామాజిక వ్యవస్థల గురించి




కూడా క్షుణ్ణంగా తెలుసుకునే ప్రయత్నం మొదలైంది. ఇదే దేశ జనాభా లెక్కలు, అందులో కులం, మతం, ఆడ-మగ, పిల్లల-పెద్దల లెక్క లు వంటి అంశాల సేకరణకు బీజం వేసింది. విలియం హంటర్, హెర్బర్ట్రిస్లే, ఎడ్గార్థర్న్, జె.హెచ్.హట్టన్లు కులంపై తొలిగా అధ్యయనం చేసిన సామాజిక శాస్త్రవేత్తలు, వీరే దేశంలో జనగణన/ కుల గణనకు నాయకత్వం వహించిన బ్రిటీషు అధికారులు. వీరి నాయకత్వంలోనే 1871/72 నుంచి 1931 వరకు 60 సంవత్సరాల పాటు 10 సంవత్సరాల కొకసారి చొప్పున 6సార్లు కుల జనాభా గణన జరిగింది. 1871/72లో తొలిసారి దేశవ్యాప్తంగా బ్రిటీషు ఇండియాలో కులం, ఆచార వ్యవహారాలు వంటివి సేకరించారు. 1871/72, 1881- రెండుసార్లు 'వర్ణం' గురించి ఎక్కువ శ్రద్ధ వహించగా, అటు పిమ్మట 'కులం' ప్రధానంగా జనాభా లెక్కలు జరిగాయి. 'వర్ణం'లో అస్పష్టత వుండటం, ముఖ్యంగా దక్షిణ దేశాన 'క్షత్రియ' వర్ణం లేకపోవడం, తదుపరి అనేక కులాలు తమ్ము తాము క్షత్రియ వర్ణంగా పేర్కొంటూ అర్జీలు దాఖలు చేయడం. అంతేగాక కులగణనలో 'కుల హెూదా' గురించి రెస్లే కాలంలో (1891, 1901, 1911) ప్రాధాన్యత ఇవ్వడంతో అనేక కులాలు తమ కుల హెూదా పెంచాలని అర్జీలు పెట్టుకోవడం. వివిధ కులాలు తమ కులం గొప్పదని మిగతా కులాలతో పోల్చడం వలన చెలరేగిన ఘ-ర్షణలు, బ్రాహ్మణ కులంతో కొన్ని కులాలు ఆధిపత్య పోరుకు దిగడం వంటి అనేక పరిణామాత్మక అంశాలు ఆ అరవై ఏళ్లలో (1871 నుంచి 1931) జరగడంతో చివరకు 1931 తరువాత (1941 నుంచి) కులాన్నిజనాభా గణనలో చేర్చకుండా ఆపివేశారు.

జనాభా గణనలో 'కులం' వుండటం దేశ రాజకీయాల్లో పెను మార్పులకు నాంది పలికింది. వర్ణం చాటున కులాన్ని, మతం చాటున వర్ణాన్ని దాచి, ఈ దేశంలో దాదాపు వెయ్యి సంవత్సరాలు రాజకీయ అధికారం, మరో వెయ్యి సంవత్సరాలు సామాజిక అధికారం చెలాయించిన బ్రాహ్మణవర్గ (వర్ణ/కుల) అంతర్ముఖ స్వభావాన్ని కులగణన బయటకు లాగి బహిర్గతం చేసింది. దేశ జనాభాను కులాల పేరుతో 'విభజించి పాలించి' నిచ్చెన మెట్ల కులవ్యవస్థను ఏర్పరచిన బ్రాహ్మణవాదం కుటిల స్వభావం

వెలుగులోకి వచ్చింది, ఇందుకు కేవలం కుల జనాభా గణనే కాక సమాంతరంగా కొనసాగిన ఆంత్రోపాలజీ, సోషయాలిజీ, ఆంత్రోపొమెట్రీ, ఎత్నోగ్రాఫిక్, ఫిలాలజి, ఇండాలజీ భాషా శాస్త్ర అధ్యయనాలు కూడా ఎంతగానో దోహదపడ్డాయి.

తద్వారా కులం దేశ రాజకీయాల్లో అత్యంత ప్రభావశీల అంశంగా ముందుకు వచ్చింది. పేదరికం, అణచివేత, వెలి, ఆధిక్యత, ఆధిపత్యం, సామాజిక హెూదా, గౌరవాలకు మారుపేరుగా 'కులం' రోజురోజుకూ బలపడింది. తప్పో, ఒప్పో ఒక రాజకీయ అంశంగా దేశ రాజకీయాలకు కేంద్రంగా కులం మారింది. ఇందువల్లే బ్రాహ్మణవాద సోషియాలజిస్టులు ఇప్పటికీ కులాన్ని నిర్మించింది, బ్రిటీషు వారని నిందిస్తుంటారు. కానీ వాస్తవంలో కులాన్ని, మతాన్ని, ఆ వైరుధ్యాలనీ అత్యంత చాకచక్యంగా వాడుకొని అధికారాన్ని, దోపిడీని కొనసాగిస్తూ అటు బ్రాహ్మణ వర్గం, ఇటు బ్రిటీషు వారు..... ఇరువురూ సమానంగా లాభపడ్డారు. 'కులం' మత వ్యవస్థ, సాంఘిక, పౌర సమాజాలను శాసిస్తున్న ఒక ముఖ్యాంశంగా అప్పటి సెన్సస్ కమీషనర్ హెర్మర్ట్ రిస్లే భావించాడు. మరోవైపు 1890 నాటికే రాబర్ట్ కాల్వెల్, డాఎంగుస్టావ్ ఒపెర్ట్ ద్రవిడ భాషా సిద్ధాంతం వెలుగులోకి రావడంతో రిస్లే ప్రధానంగా కులాన్ని, జాతి (రేస్)తో ముడిపెట్టి ఆర్య-ద్రావిడ.... జాతుల అధ్యయనాన్ని చేసేందుకు కుల జనాభా గణనను ఉపయోగించుకుంటూ 'కులహెూదా', కులం - పని/వృత్తి, ఆచార వ్యవహారాలు వంటి అన్ని అంశాలనూ సేకరించే ప్రయత్నం చేశాడు.

కుల జనాభా గణన అనేక అంశాలను వెలుగులోకి తెచ్చింది, అందులో ముఖ్యమైనది ఈ దేశ సామాజిక వ్యవస్థపై బ్రాహ్మణ వర్గాన్నికున్నతిరుగులేనిపట్టు, ఈ సమయంలోనే గౌతమ, యాజ్ఞవల్క్య నారద ధర్మ స్మృతులు, ముఖ్యంగా మనుధర్మ శాస్త్రం వెలుగులోకి వచ్చింది. స్మృతులు, సూత్రాల ఆధారంగా బ్రాహ్మణులు తమ ఆధిక్యతను స్థిరపర్చడం, చాటిచెప్పడంతో మరలా బ్రాహ్మణవాద హిందూ మతం బ్రిటీషు వారి సహాయ సహకారాలతో జవజీవాలు పొంది పునర్జీవితమైంది. కుల ఆచార వ్యవహారాల సేకరణ అనేక ఎత్నోగ్రాఫిక్, ఆంత్రోపాలజీ అధ్యయనాలకు, కుల చరిత్ర, పుట్టుక, హెూదా, స్థాయి, కులం- వృత్తి సంబంధం, కులం-స్వచ్ఛత (ప్యూరిటీ), పవిత్రత, అపవిత్రత, శుచి, శుభ్రత, అంటు, ముట్టు లాంటి అనేక అంశాలు, కులంలోనే వివాహాలు (ఎండోగమీ), కుల వ్యవస్థ ప్రధాన లక్షణాలైన సమాజ విభజన. నిచ్చెన మెట్ల అధికార హెూదా, స్పృశ్యత-అస్పృశ్యత, కొందరికి విధులు, నిషేధాలు, కొందరికి అవకాశాలు, నచ్చిన వృత్తి ఎంచుకునే హక్కులేకపోవడం, పెళ్లిపై నిషేధాలు వంటి అనేక అంశాలు సామాజిక శాస్త్రాల అధ్యయనానికి కేంద్రంగా మారేందుకు ఈ కుల గణన కూడా తోడ్పడింది.

**(మిగతా రేపటి సంచికలో)**



**కైలసాని శివప్రసాద్**
**9440203999**

# యువ నాయకత్వం దారెటు ?

■ రాజకీయాలలో దూసుకుపోతున్న యువకులు ■ రాష్ట్రాల ప్రాభవాన్ని దేశానికి, ప్రపంచానికి చాటి చెప్పే శక్తి వారిది ■ బాధ్యతలు విస్మరిస్తున్న నేతలు మరికొందరు ■ దీర్ఘకాలిక, శాశ్వత ప్రజా ప్రయోజనమైన పనులు చేపట్టాలి ■ అటు వైపు అడుగులు వేయడం లేదు

దేశానికి యువతే వెన్నుముక. దేశ దశ దిశ నిర్దేశించేది యువతే అనడంలో ఎటువంటి సందేహం లేదు. అంతటి శక్తివంతమైన య-ువనాయకత్వం దేశానికైనా, ఏ రాష్ట్రానికైనా లభిస్తే ఆ దేశము లేదా రాష్ట్రము అన్ని రంగాలలో ముందుకు దూసుకెళ్తుందని కచ్చితంగా చెప్పవచ్చు.ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాలలో బలీయమైన యువ నాయకత్వం ఉంది. తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, బిజెపి తెలంగాణా రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ప్రస్తుత కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి తన్నీరు హరీష రావు మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్, జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్స్ కమిటీ అధ్యక్షులు వై.యస్. షర్మిళలు ఉభయ రాష్ట్రాల దశ దిశ నిర్దేశించే యువ నాయకులలో ముఖ్యులు. వయస్సు రీత్యా యాభైకి అటు,ఇటు ఉన్నా వీరంతా రాజాకీయాలలో యువకులే అనడంలో ఎటువంటి మీమాంస లేదు.

వీరందరూ ఏ మార్గాలలో రాజకీయాలలోకి ప్రవేశించినా వారంతా ప్రతిభావంతులే అని ఇప్పటికే రుజువు చేసుకున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలను అన్ని రంగాలలో అభివృద్ధి పరచి తమ రాష్ట్రాల ప్రాభవాన్ని దేశానికి, ప్రపంచానికి చాటి చెప్పే శక్తి, బాధ్యత వీరికి ఉంది. కానీ తమ బాధ్యతలు విస్మరించి వీరు మాత్రం అటు వైపు అడుగులు వేయడం లేదు అనే చెప్పాలి. మలినమైన రాజకీయాలలో వీరుకూడా కూరుకుపోయి కేవలం రాజకీయ ఎత్తుగడలకు, రాజకీయ విమర్శలకు, రాజకీయ ఎదుగుదలకు తమ జీవితాలను అంకితం చేసుకుంటూ తమకు దక్కిన బృహత్తర అవకాశాన్ని దుర్వినియోగ పరచుకుంటూ ఉన్నట్లు పలు సందర్భాలు రుజువు చేస్తున్నాయి. రాజకీయాలలోకి ప్రవేశించి అనేక మంది దశాబ్దాల తరబడి ప్రజా శ్రేయస్సుకు కృషి చేస్తూ ఉంటారు. వారిలో అధిక భాగం విలువైన సమయాన్ని కోల్పోయి ఆర్థికంగా బలహీనులై పోతుంటారు. కానీ ప్రజలకు, ప్రభుత్వాలకు నాయకత్వం వహించే సధావకాశం అందరికీ లభించదు. కొందరికే లభిస్తుంది. ఆ అవకాశం ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాలలోని ఈ యువ నాయకులకు లభించింది. విలువలు లేని రాజకీయాలు చేస్తూ స్వీయ ప్రయోజనాలకు పాటుపడుతూ అందరి రాజకీయ నాయకుల మాదిరి మిగిలి పోతారా? లేక వాస్తవాలు గ్రహించి దీర్ఘకాలిక, శాశ్విత ప్రజా ప్రయోజనమైన పనులు చేస్తూ చరిత్రలో నిలిచిపోతారా ? అనేది కచ్చితంగా వీరిచేతిలోనే ఉంది. అధికారం అనేది ఎవ్వరికీ శాశ్వితం కాదు. ఈరోజు అధికారంలో ఉన్న వారు రేపు ప్రతిపక్షంలోకి రావచ్చు. ఈరోజు ప్రతిపక్షంలో ఉన్న వారు రేపు అధికారంలోకి రావచ్చు. అదేవిధంగా గెలుపు, ఓటములు కూడా రాజకీయాలలో సర్వసాధారణమైన విషయం. ఇటువంటి విషయాలను గ్రహించి అధికారంలో ఉన్నవారు మరియు ప్రతి పక్షంలో ఉన్న వారు తాము వేసే ప్రతి అడుగు ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకునే వేయాలి. కానీ గత కొద్దికాలంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో అటువంటి పరిస్థితే కానరావడం లేదు. అధికారంలో ఉన్న పార్టీని, ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేసేందుకు, ప్రజలలో ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేసేందుకు ప్రతిపక్ష పార్టీలు అనేక వక్ర మార్గాలు అనుసరిస్తూ సత్యదూరమైన ఆరోపణలు చేస్తున్నాయి. ఈ పద్ధతి ఏమాత్రం ప్రజామోదం కాదు.

ప్రభుత్వాలు చేసే తప్పులను ఎత్తి చూపే బాధ్యత కచ్చితంగా ప్రతిపక్ష పార్టీలపై ఉంది.కానీ రాష్ట్ర, ప్రజా అభివృద్ధి పనులను అడ్డుకునే చర్యలకు పాల్పడడం మాత్రం దుర్మార్గం.అధికారం అనుభవిస్తున్న వారు కూడా ప్రతి పక్ష పార్టీలను అణగదొక్కేందుకు అధికారం ఉపయోగించి వ్యవస్థల ద్వారా ప్రతి పక్ష నేతలను ఇబ్బందులకు గురి చేస్తున్నారనే వార్తలు ఉభయ రాష్ట్రాలలోని ప్రజలలో బలంగా వ్యాపించి ఉన్నాయి. ఇందులో ఏ పార్టీకి మినహాయింపు లేదని కూడా ప్రజలు అనుకుంటూ ఉండడం గమనార్హం. ఈ విధముగా కలుషితమైన రాజకీయాలను ప్రక్షాళన చేస్తారనే ఉద్దేశ్యంతోనే రాజకీయాలలోకి రమ్మని అనేక సంవత్స రాలు గా ప్రజాస్వామ్యవాదులు యువతను కోరుతున్నారు. ప్రస్తుత రాజకీయాలలో కుల,ధన, దౌర్జన్యాల ప్రభావం అధికమై పోయింది. మరియు అవి సర్వసాధారణమై పోయాయి. అదేవిధంగా రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ,నైతిక విలువలు, ప్రజాస్వామ్య విలువలు కాలరాస్తూ అన్ని పార్టీలు ప్రస్తుతం రాజకీయాలు చేస్తున్నాయి. ప్రస్తుత రాజకీయాలతో విడదీయరాని అనుబంధాన్ని ఏర్పరచుకున్న కుల, ధన, దౌర్జన్యాల ప్రభావాన్ని శాశ్వితముగా రూపు మాపి అప్రజాస్వామిక పద్ధతులకు చరమగీతం పాడించే శక్తి ఉభయ రాష్ట్రాలలోని ఈ యువ నాయకత్వానికి ఉందనేది నిర్వివాద అంశం. దశాబ్ధాలుగా పేదరికము, నిరుద్యోగ సమస్యలు ఉభయరాష్ట్రాలను ఎక్కువగా పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్యలు. అవే పేదరికము, నిరుద్యోగము ఉభయ రాష్ట్రాలతో పాటూ యావత్తు దేశంలో గణాంకాల పరంగా మాత్రం గణనీయంగా తగ్గడం ఆశ్చర్యకరం. కానీ క్షేత్ర స్థాయిలో మాత్రం పేదరికము, నిరుద్యోగ ము ప్రభుత్వాల గణాంకాలకు భిన్నంగా, అత్యధికంగా ఉండడం గమనార్హం. ఉభయ రాష్ట్రాలలో ఉన్న కుటుంభాల సంఖ్య, రేషన్ కార్డుల సంఖ్యే పేదరికం అత్యధికంగా ఉందనేదానికి ఉదాహరణ. అదేవిధంగా ప్రభుత్వాలు ఇచ్చే ఉచిత పథకాల కొరకు ప్రజలు ఎదురు చూడడాన్ని కూడా పేదరికం ఎక్కువగా ఉందన దానికి మరొక ఉదాహరణగా చెప్పవచ్చు. ప్రభుత్వ సంస్థలలోనైనా, ప్రైవేటు సంస్థలలోనైనా ఖాళీగా ఉన్న ఒకొక్క ఉద్యోగానికి వేలాదిగా నిరు ద్యోగులనుండి ధరఖాస్తులు వస్తున్నాయి. అటెండర్, పోస్టుమెన్ లాంటి చిన్న స్థాయి ఉద్యోగాలకు కూడా పోస్టుగ్రాడ్యుయేషన్, బి.టెక్ లాంటి ఉన్నత విద్యాభ్యాసం చేసిన వారు వేలాదిగా ధరఖాస్తు చేసు కుం టున్నారు. ఇటువంటి పరిణామాలు నిరుద్యోగం అధికంగా ఉందనేదానికి ఉదాహరణలు కాదా ? నిరుద్యోగులందరకీ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం ఏ ప్రభుత్వానికి సాధ్యం కాదు. ప్రజలను, నిరుద్యోగులను మభ్యపెట్టకుండా వాస్తవాలు వెల్లడించి వారిని చైతన్యవంతులను చేయవలసిన బాధ్యత కచ్చితంగా ప్రభుత్వ పెద్దలదే. అదేసమయంలో ప్రభుత్వ సంస్థలలో ఉన్న ఖాళీలను నిర్ణీత సమయంలో భర్తీచేయడంతో పాటూ ప్రైవేటు సంస్థలలో ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలు కల్పించవలసిన బాధ్యత కూడా ప్రభుత్వాలదే. అదేవిధంగా తాత్కాలిక ఉపశమనం కలిగించే పథకాల స్థానంలో ప్రజలకు శాశ్విత ప్రయోజనం కలిగించి ప్రజల జీవన ప్రమాణాలు పెంచే పథకాలు ప్రభుత్వాలు అమలు చేయాలి. పేద రికం, నిరుద్యోగం పై రాజకీయం చేయకుండా పేద, మధ్యతరగతి ప్రజలకు, నిరుద్యోగులకు అండగా నిలబడ వలసిన గురుతర బాధ్యత ప్రతిపక్ష పార్టీలపై ఉందనేది కూడా నిర్వివాదఅంశం. ఈ పరిణామాలన్నీ యువనాయకత్వంతో సులభంగా సాధ్యమౌతాయని కచ్చితంగా చెప్పవచ్చు. కనుక ఉభయ రాష్ట్రాలలోని యువనాయకత్వం శాశ్వితమైన ప్రజా ఉపయోగకర పనులు చేసి ప్రజలలో, చరిత్రలో శాశ్వితమగా స్థానం సంపాదిస్తారా? లేక అధికారమే పరమావధిగా రాజకీయాలుచేసి సగటు రాజకీయ నాయకునిగా మిగిలిపోతారా ? అనేది రాజకీయాలలో వారి నడవడికే తేటతెల్లం చేస్తుంది.

# విశ్వ శాంతికి మానవ హారం పట్టలేమా !

**(01 జనవరి "ప్రపంచ కుటుంబ దినం" సందర్భంగా)**

డిజిటల్ యుగంలో భూమి ఓ కుగ్రామం అయ్యింది. దేశ సరిహద్దులు రేఖలుగానే మిగిలిపోయాయి. దేశ యువత ప్రపంచ దేశాలకు విస్తరిస్తున్నారు. వసుదైక కుటుంబ భావనలు వ్యాప్తి చెందుతున్నాయి. భాష, యాస, కుల, మత, వర్ణ, వర్గ, జాతి లాంటి విభేదాలు మరిచి ప్రపంచమే ఒక కుటుంబం వలె పరిణామం చెందుతున్నది. కుల మతాంతర వివాహాలతో పాటు విదేశీ జంటల వివాహాలు పెరుగుతున్నాయి. అన్ని వర్గాల ప్రజలు ఐక్యత చాటుతున్నారు. విశ్వ శాంతి వృక్షాల నీడన మానవాళి ప్రశాంత జీవనాలు గడుపుతున్నారు.

**శాంతి కోరి ఒక రోజు:** ఈ విషయాలను గుర్తించిన ఐరాస 1994 ఏడాదిని "అంతర్జాత కుటుంబాల సంవత్సరం"గా ప్రకటించింది. దీనితో పాటు 1997లో ఐరాస తీసుకున్న నిర్ణయం ప్రకారం జనవరి 01 రోజును "శాంతి కోసం ఒక రోజు (ఏ డే ఆఫ్ పీస్)" అనే నినాదం తీసుకోవాలని సూచించింది. యుద్ధాలు, మానవ ప్రేరేపిత సంక్షోభాలు/విపత్తులు లేని ప్రపంచ నిర్మాణం కావాలని ఐరాస పేర్కొంటున్నది. 2001 నుంచి ప్రతి ఏట 01 జనవరి రోజును "ప్రపంచ కుటుంబ దినం లేదా గ్లోబల్ ఫామిలీ డే"గా పాటించాలని ఐరాస సూచించడం జరిగింది. ప్రపంచ కుటుంబ దినం-2025 వేదికగా కుటుంబాలు, పౌర సమాజం, శాంతి అంశాల మధ్య సంబంధాలను వివరించడంతో పాటు ప్రత్యేకంగా కుటుంబాల ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు ప్రపంచ శాంతి విలువను ప్రచారం చేయడం జరుగుతుంది. 15 మే రోజున "అంతర్జాతీయ కుటుంబాల దినం" కూడా పాటించడం జరుగుతున్నది.

**ప్రపంచ కుటుంబ దినం వేదిక అంశాలు:** భవిష్యత్తు తరాల్లో విశ్వ కుటుంబ భావనలు మొలకెత్తే విధంగా 01 జనవరి రోజున 'ప్రపంచ కుటుంబ దినం' వేదికగా సెమినార్లు, వెబినార్లు, కార్యశాలలు, శాంతి స్థాపన చర్చలు, విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం కొనసాగాలి. నేడు ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు, అంతర్గత సంక్షోభాలు, మానవ హక్కుల ఉల్లంఘనలు, అమానవీయ పోకడలను గుర్తించి అంతర్జాల వేదికగా శాంతియుత వాతావరణాన్ని కల్పించటానికి అవసరమైన చర్యలను నేటి యువత, శాంతి స్థాపన సంస్థలు, పౌర సమాజం సూచించడం జరగాలి. మూడవ ప్రపంచ యుద్ధ ఆలోచనలను బొంద పెట్టడం, మానవాళి ఐక్యతతో శాంతియుత సహజీవనం గడపడం అత్యవసరమని నమ్మాలి. కుటుంబ సభ్యులతో విలువైన సమయాన్ని వెచ్చిస్తూ, శాంతియుత కుటుంబాలకు సంబంధించిన సినిమాలను వీక్షించడం, శాంతి స్థాపనకు కృషి చేయడం, కుటుంబాలు తమ లక్ష్యాలను నిర్ణయించుకోవడం లాంటి అంశాలను విస్తృతంగా వివరించాలి. "కుటుంబం మన రక్తం కన్న మిన్న" అంటూ నినదించాలి. "కుటుంబంతో నాణ్యమైన సమయం గడపని వారు నిజమైన మానవులే కాదు" అని ప్రచారం చేద్దాం. కుటుంబానికి విలువను ఇచ్చే సమాజం వసుదైక కుటుంబ భావనలకు కట్టుబడి ఉంటుంది. "ప్రపంచ మానవులందరూ ఒకే కుటుంబ సభ్యులు" అని నమ్మాలి. శాంతి, ఐక్యతే మానవాళి నిత్య మంత్రం కావాలి.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.



# ఏపీకి ప్రత్యేక బస్సులు.. బుకింగ్ ప్రారంభం

హైదరాబాద్ : సంక్రాంతి పర్వదినం సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారి కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ( టీజీఎస్ఆర్టీసీ) యాజమాన్యం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రయాణికులకు సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు 6432 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. అందులో 557 సర్వీస్ లకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించింది. గత సంక్రాంతికి 4484 ప్రత్యేక బస్సులను ప్లాన్ చేయగా.. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా 5246 బస్సులను సంస్థ నడిపింది. గత సంక్రాంతి అనుభవం దృష్ట్యా ఈసారి 6432 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. జనవరి 9వ తేది నుంచి 15 వ తేది వరకు ఈ ప్రత్యేక బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. హైదరాబాద్ లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్బీ, బోయిన్పల్లి, గచ్చిబౌలి, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసేలా ప్రత్యేక అధికారులను నియమించింది. హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది. ప్రధానంగా అమలాపురం, కాకినాడ, కందుకూరు, నర్సాపురం, పోలవరం, రాజమండ్రి, రాజోలు, ఉదయగిరి, విశాఖపట్నం, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విజయవాడ, శ్రీశైలం, తిరుపతి, తదితర ప్రాంతాలకు ఈ బస్సులు నడుస్తాయి. అలాగే, తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ నుంచి తిరుగుపయనమయ్యే వారి కోసం కూడా ప్రత్యేక బస్సులను సంస్థ ఏర్పాటు చేసింది.

# నన్ను క్షమించండి

## మణిపుర్ సీఎం బీరేన్ సింగ్



ఇంఫాల్: జాతుల మధ్య వైరంతో మణిపుర్ లో అల్లకల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలోని ఉద్రిక్త పరిస్థితులపై ముఖ్యమంత్రి ఎన్. బీరేన్ సింగ్ మరోసారి స్పందించారు. ఈ ఏడాదంతా దురదృష్టకరంగా గడిచిందని.. అందుకు రాష్ట్ర ప్రజలను క్షమాపణలు కోరారు. ఈ ఏడాది అంతా ఎంతో కష్టంగా గడిచిపోయింది. చాలామంది తమ కుటుంబాలను కోల్పోయారు. మరికొందరు వారి ఇళ్లను వదిలి వెళ్లాల్సి వచ్చింది. 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ పరిస్థితిపై చింతిస్తున్నాను. గత మే నుంచి నేటి వరకు రాష్ట్రంలోని పరిణామాల విషయంలో ప్రజలను క్షమాపణలు కోరుతున్నా అని సీఎం మీడియా ఎదుట పేర్కొన్నారు. రాష్ట్రంలో 12 వేలకు పైగా ఎఫ్ఐఆర్లు నమోదయ్యాయి. 625 మంది నిందితులు అరెస్టయ్యారు. 5,600 ఆయుధాలు, 35 వేల మందుగుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గత మూడు, నాలుగు నెలలుగా రాష్ట్రంలో శాంతి నెలకొనడాన్ని చూస్తూనే ఉన్నాం. మణిపుర్ క్షేమం కోసం తగిన భద్రతా సిబ్బందిని కేంద్ర ప్రభుత్వం పంపింది. అంతేకాకుండా.. నిర్వాసితుల కోసం నిధులను సమకూర్చింది. త్వరలో గృహ నిర్మాణాలు చేపడతాం. వచ్చే ఏడాది నుంచి శాంతి స్థాపన జరుగుతుం దని ఆశిస్తున్నా అని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని కమ్యూనిటీ ప్రజలకు ఒక్క విషయాన్ని చెప్పాలను కుంటున్నా.

ఇప్పటివరకు మణిపుర్లో జరిగిన తప్పిదాలను క్షమించి, చేదు జ్ఞాపకాలను మర్చిపోదాం. రాష్ట్ర అభివృద్ధి కోసం కొత్తగా మన జీవితాలను ప్రారంభిద్దాం. అన్ని జాతుల వారు కలిసికట్టుగా జీవించాలని విజ్ఞప్తి చేస్తున్నా అని సీఎం పేర్కొన్నారు.

కాగా.. గతేడాది మే నెలలో మణిపుర్లోని కుకీ, మైతేయి తెగల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఇందులో ఇప్పటి వరకు 225 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో చాలా మంది ఇప్పటికీ సహాయ కేంద్రాలలో తలదాచుకుంటున్నారు. ఈ క్రమంలోనే స్పందించిన బీరేన్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# జనవరి 1 నుంచి రైళ్ల ప్రయాణ వేళల్లో మార్పులు

## 15 నిమిషాలు ముందుగానే రత్నాచల్..




విజయవాడ: దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని పలు రైళ్ల ప్రయాణ వేళల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే ప్రకటన విడుదల చేసింది. ఈ మార్పులు వచ్చే జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించింది. రైల్వే సర్వీసులను మరింత మెరుగుపరిచేందుకు, ప్రయాణికులకు ఉత్తమ సేవలు అందించేందుకు ఈ మార్పులు చేసినట్లు పేర్కొంది. విజయవాడ నుంచి విశాఖపట్నం వెళ్లాల్సిన రత్నాచల్ ఎక్స్ప్రెస్ విజయవాడ స్టేషన్లో ఇక నుంచి 15 నిమిషాలు ముందుగానే బయలుదేరుతుంది. పాత షెడ్యూల్ ప్రకారం విజయవాడ స్టేషన్లో ఉదయం 6.15 గంటలకు బయలుదేరాల్సిన రైలు.. మార్చిన షెడ్యూల్ ప్రకారం ఉదయం 6 గంటలకే బయలుదేరుతుంది. నిత్యం విజయవాడ నుంచి విశాఖ వెళ్లే ప్రయాణికులు పెద్ద సంఖ్యలో రత్నాచల్ ఎక్స్ప్రెస్లో ప్రయాణిస్తుంటారు. ప్రయాణికులు ఈ మార్పులను గమనించాలని దక్షిణ మధ్య రైల్వే సూచించింది.

# పాకిస్థాన్లో భగత్సింగ్ గ్యాలరీ

● పర్యాటకుల కోసం అందుబాటులోకి తీసుకొచ్చిన పాకిస్థాన్లోని పంజాబ్ ప్రభుత్వం



లాహోర్: పాకిస్థాన్లోని పంజాబ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ను 93 ఏళ్ల క్రితం విచారించిన చారిత్రక పూంచ్హౌస్లోని భగత్సింగ్ గ్యాలరీని పర్యాటకుల కోసం అందుబాటులోకి తీసుకొచ్చింది. భగత్ సింగ్ జీవితం, స్వాతంత్ర్య పోరాటానికి సంబంధించిన చిత్రాలు, లేఖలు, వార్తాపత్రికలు, విచారణ వివరాలు, ఇతర పత్రాలు ఆ గ్యాలరీలో ప్రదర్శనకు ఉంచారు. పంజాబ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జహీద్ అక్తర్ జమన్ సోమవారం ఈ గ్యాలరీని ప్రారంభించారు.

స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ పోరాటఘట్టాలను ప్రదర్శనకు ఉంచినట్లు అక్తర్ జమన్ పేర్కొన్నారు. పాకిస్థాన్ పంజాబ్ ప్రభుత్వం తొలిసారిగా 2018లో భగత్ సింగ్ కేసు ఫైల్కు సంబంధించిన కొన్ని రికార్డులను ప్రదర్శించింది. అందులో అతడికి ఉరిశిక్ష అమలు, కొన్ని లేఖలు, ఫొటోలు, వార్తాపత్రికల క్లిప్పింగ్లు ఇతర అంశాలు ఉన్నాయి. ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడన్న నేరంపై భగత్ సింగ్ను 23 ఏళ్ల వయస్సులో బ్రిటిష్ ప్రభుత్వం మార్చి 23, 1931న లాహోర్లో ఉరితీసింది.

బ్రిటిష్ పోలీస్ అధికారి జాన్ పి. సాండెర్స్ను హత్య చేశారన్న నేరాభియోగంపై భగత్ సింగ్తోపాటు రాజ్గురుపై అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం కేసులు నమోదు చేసింది. ఈ కేసుకు సంబంధించిన పలు పత్రాలను తాజాగా పాక్ పంజాబ్ ప్రభుత్వం గ్యాలరీలో ఉంచింది. భగత్ సింగ్ దళంలో సుమారు 24 -25 మంది సభ్యులు ఉండేవారు. వీళ్లంతా దేశంలోని పలు ప్రాంతాలకు వెళ్లి ఉద్యమాలు చేపట్టారు. వీళ్లని బ్రిటిష్ పోలీసు బలగాలు, ఏజెన్సీలు ఎలా పసిగట్టాయి. వారి లింక్ను ఎలా ఛేదించాయన్న వివరాలకు సంబంధించిన దస్త్రాలను కూడా గ్యాలరీలో ఉంచారు. మంగళవారం భగత్ సింగ్ మెమోరియల్ ఫౌండేషన్ ఛైర్మన్ అడ్వకేట్ ఇంతియాజ్ రషీద్ ఖురేషీ మాట్లాడుతూ.. ఈ గ్యాలరీకి షాద్మన్ చౌక్గా నామకరణం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని చెప్పారు.

# ఉక్రెయిన్పై రష్యా క్షిపణి దాడులు



కీవ్: ఉక్రెయిన్పై రష్యా దాడుల ఉద్ధృతి కొనసాగుతోంది. కొత్త సంవత్సరం సమీపిస్తున్న వేళ ఉక్రెయిన్పై భారీస్థాయిలో బాలిస్టిక్ క్షిపణులతో మరోసారి విరుచుకుపడింది. కీవ్తో పాటు మరికొన్ని ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని రష్యా భారీగా క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించినట్లు ఉక్రెయిన్ వైమానిక దళ అధికారులు పేర్కొన్నారు. ఈ దాడుల్లో షోస్ట్కా నగరానికి సమీపంలో ఉన్న పలు నివాస భవనాలు, పాఠశాలలు, వైద్యసదుపాయాలు దెబ్బతిన్నాయని వెల్లడించారు. కాగా రష్యా దాడుల్లో తమ దేశంలోని దాదాపు సగం మౌలిక సదుపాయాలు నాశనమయినట్లు అధికారులు పేర్కొన్నారు. పలు పాశ్చాత్య మిత్రదేశాలు తమకు వాయు రక్షణ వ్యవస్థలను అందించాయని తెలిపారు. వాటి సహాయంతో రష్యా డ్రోన్లను ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. కాగా ఉక్రెయిన్ ప్రయోగించిన 68 డ్రోన్లను మంగళవారం తెల్లవారుజామున కూల్చివేసినట్లు రష్యా అధికారులు పేర్కొన్నారు. డ్రోన్ శకలాలు చమురు డిపో భూభాగంలో పడడంతో మంటలు చెలరేగాయని అన్నారు. రష్యా గత కొన్ని నెలలుగా ఉక్రెయిన్లోని మౌలికసదుపాయాలపై భారీ దాడులు చేస్తోంది. క్రిస్మస్ పర్వదినాన కూడా ఉక్రెయిన్లోని పలు విద్యుత్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని పుతిన్ సేనలు విరుచుకుపడ్డాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ పేర్కొన్నారు.

# న్యూఇయర్ వేడుకలు - కేకులు, స్వీట్ల కోసం బారులు తీరిన జనం

విజయవాడ : రాష్ట్ర వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా మొదలయ్యాయి. మార్కెట్లలో నూతన సంవత్సరం సందడి నెలకొంది. ప్రజలు నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడానికి అవసరమైన కేకులు, స్వీట్ల కోసం బేకరీల వద్ద బారులు తీరారు. ఇళ్లను అందంగా అలకరించుకోవడానికి అవసరమైన సామాగ్రితో పాటు ఇంటి ముందు ముగ్గులు వేయడానికి అవసరమైన రంగులు పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు. అధికారులు, ఆత్మీయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి పుష్ప గుచ్ఛాల షాపులకు అనేక మంది క్యూ కట్టారు. దీంతో పాటు కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని వస్త్ర దుకాణాలకు ప్రజలు వచ్చి వారికి కావాల్సిన బట్టలను కొనుగోలు చేశారు. దీంతో బెజవాడలోని ప్రధాన మార్కెట్లన్నీ కొనుగోలుదారుల తాకిడితో కిక్కిరిసిపోయాయి. రాకపోకలు సాగించే వాళ్లు అధికంగా ఉండటంతో రోడ్లపై రద్దీ నెలకొంది. విజయవాడ పీబీ సిద్ధార్థ కళాశాలలో కొత్త సంవత్సరం ముందస్తు వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో చేరి కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన డప్పు కళాకారుల బృందం డప్పులు మోగిస్తూ హుషారెత్తించారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. వీరి వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

మందుబాబుల కోసం ప్రత్యేకంగా: నూతన సంవత్సరం ప్రారంభ సమయం అనగానే మందుబాబులకు ఎక్కడ లేనంత ఉత్సాహం వస్తుంది. వారిని ఆకర్షించేందుకు వ్యాపారులు పలు రకాల ఆఫర్లు ప్రకటిస్తారు. కాకినాడ జిల్లాలోని కేంద్ర బాలిక ప్రాంతం యానంలో మాంసాహారి ప్రియుల కొరకు కోళ్ల వ్యాపారులు ప్రత్యేక ధరలతో అమ్మకాలు చేపట్టారు. పర్యాటక శాఖకు చెందిన సీగల్స్ రెస్టారెంట్ తందూరి చికెన్ తయారీని ఓపెన్ మార్కెట్లో పెట్టి అమ్మకాలు చేపట్టింది. మందుబాబుల కోసం మద్యం షాపులలో నాణ్యమైన అన్ని రకాల బ్రాండ్ల మద్యాన్ని అందుబాటులో ఉంచారు. అదే విధంగా బేకరీ, స్వీట్ షాప్ల యజమానులు 2025 సంవత్సరానికి స్వాగతం పలికేలా భిన్నమైన ఆకృతులలో కేకులను తయారుచేసి కొనుగోలుదారులకు అందజేస్తున్నారు. కేకులతోపాటు పలు రకాల పిండి వంటలను సిద్ధం చేశారు.

ఇవి అస్సలు చేయొద్దు: అన్నమయ్య జిల్లాలో పోలీసు నిబంధనలకు అనుసరించి ప్రజలు యువత నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు సూచించారు. జిల్లాలోని అన్ని ప్రధాన పట్టణాలలో పోలీస్ బందోబస్తు ఉంటుందన్నారు.



మంగళవారం రాత్రి పదిన్నర గంటల తర్వాత డీజేలు పెట్టడం, పెద్ద శబ్దాలతో రోడ్లపై కేకలు వేయడం వంటివి చేయకూడదని అన్నారు. ఆ సమయానికి ముందు మైక్లు పెట్టాలంటే పోలీసుల అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. అర్ధరాత్రి వేళ రోడ్లపై వాహనాలలో పెద్ద శబ్దాలు చేస్తూ తిరుగుకూడదని ముందుస్తు హెచ్చరికలు జారీ చేశారు. జిల్లాలో చిన్న యాక్సిడెంట్ కూడా జరగకూడదని, ప్రాణాలకు ముప్పు తెచ్చుకోకుండా యువత జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న హైదరాబాద్ గోల్డ్ మ్యాన్



తిరుమల : కలియుగ వైకుంఠం శ్రీ శ్రీనివాసుడు వెలసిన తిరుమలలో భక్తుల రద్దీ మంగళవారం అధికంగా కనిపించింది. నూతన సంవత్సరం సందర్భంగా తిరుమల భక్తులతో నిండిపోయింది. 2025 ఆంగ్ల సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేడుకలు జరుగుతున్న సందర్భంగా, స్వామివారిని దర్శించుకుంటే అంతా మంచి జరుగుతుం దని భక్తుల విశ్వాసం. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణ కటాక్షం కోసం భక్తులు అలిపిరి కాలినడక మార్గాన సైతం తిరుమలకు చేరుకుంటున్నారు. టిటిడి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసింది. కాగా తెలంగాణకు చెందిన గోల్డ్ మ్యాన్ విజయ్ కుమార్ కొండ మంగళవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. మెడలో సుమారు 5 కేజీల విలువైన బంగారు ఆభరణాలను ధరించిన విజయ్ కుమార్, శ్రీవారి దర్శనార్థం ఆలయం వద్దకు రాగానే భక్తులు ఆయనను ఆసక్తిగా చూశారు. కొంతమంది గోల్డ్ మ్యాన్ తో సెల్ఫీలు దిగేందుకు ఆసక్తి చూపారు. అనంతరం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న విజయ్ కుమార్ మాట్లాడుతూ.. శ్రీవారి దర్శన భాగ్యం తనకు కలగడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. మెడలో బంగారు ఆభరణాలు ధరించడం తనకు అలవాటుగా మారిందన్నారు. అనంతరం సెల్ఫీలు అడిగిన భక్తులకు విజయ్ కుమార్ వారి కోరిక మేరకు సెల్ఫీలు ఇచ్చారు.

# జగన్ని ఆటాడుకుంటున్న కూటమి సర్కార్

## .. ఓ వైపు సీఎం, మరోవైపు డిప్యూటీ సీఎం

అమరావతి: ఏపీలో రాజకీయాలు విచిత్రంగా నడుస్తున్నాయి. గడిచిన ఆరునెలల్లో వైసీపీకి చుక్కలు చూపించారు కూటమి ప్రభుత్వం. కూటమి స్కెచ్కు ఫ్యాన్ నేతలు, కేడర్ కకావికలం అవుతోంది. ఓ అడుగు ముందుకేసిన పవన్ కల్యాణ్.. వైసీపీ కోటలో క్యాంప్ కార్యాలయానికి ప్లాన్ చేస్తున్నారు. సీఎం చంద్రబాబు సామాజిక న్యాయం వైపు వెళ్తుండగా, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాత్రం వైసీపీ కోటలను బద్దలు కొట్టే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో దిక్కుతోచని పరిస్థితుల్లో పడ్డారు ఫ్యాన్ పార్టీ నేతలు. ఫలితంగా నేతలు వలసబాట పడుతున్నారు. ఏపీలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా కేవలం బీసీల మీద ఆధారపడతాయి. రాజకీయ పార్టీలు సైతం బీసీలకు ప్రయార్టీ ఇస్తున్నాయి. కాకపోతే కొత్త నేతలు రావడం లేదన్నది అసలు ప్రశ్న. ఉన్నవారికే పదవులు ఇస్తున్నారు. ట్రెండ్ను గమనించిన కూటమి సర్కార్, జాగ్రత్తగా అడుగులేస్తోంది. రాజకీయంగా కాకుండా.. అధికారులకు సైతం పెద్ద పీట వేస్తున్నారు. రీసెంట్గా ఏపీ చీఫ్ సెక్రటరీగా బీసీలకు చెందిన విజయానంద్ను నియమించింది. అంతకుముందు టీటీడీ ఈవోగా శ్యామలరావు, డీజీపీగా ద్వారకా తిరుమలరావు వీరంతా బీసీలకు చెందినవారే.. వారినే ఉన్నత పదవులపై కూర్చోబెట్టింది. రాజకీయంగా అయితే ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా శ్రీనివాస్, కేంద్ర మంత్రి రామ్మోహన్, స్పీకర్గా అయ్యన్నపాత్రుడు ఇలా ఎవరు చూసినా ఆయా నాయకులంతా బీసీ వర్గానికి చెందినవారే. వైసీపీ పాలనకు వస్తే అప్పట్లో సామాజిక సమతుల్యత లోపించింది.

బీసీలకు తామే బ్యాక్ బోన్ అంటూ ప్రచారం ఊదరగొట్టింది. వైసీపీ రూలింగ్లో సీఎస్, డీజీపీ, టీటీడీ ఛైర్మన్ ఇలా ఏది చూసినా జగన్ తన వర్గం వారికే ప్రయార్టీ ఇచ్చారు. వెనుకబడిన వర్గాలను దూరంగా పెట్టారన్నది వాదన కొందరి అధికారుల్లో లేకపోలేదు. దాన్ని గమనించిన కూటమి సర్కార్, ఇరువైపులా బ్యాలెన్స్ చేసుకుని అడుగులేస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చిన కేవలం ఆరునెలలు మాత్రమే. మరో నాలుగున్నరేళ్ల ఇంకెన్ని అస్త్రాలు వైసీపీపై ఎక్కుపెడుతోందో చూడాలి. కూటమి దూకుడికి ఏం చెయ్యాలో తెలియక ఫ్యాన్ పార్టీ నేతలు కంగారు పడిన సందర్భాలు



లేకపోలేదు. నేతలు పైకి గుంబనంగా కనిపించినా లోపల మాత్రం టెన్షన్ వెంటాడుతోంది. లేటెస్ట్గా బీసీల మంత్రంపై టీడీపీ చిన్న వీడియోను రిలీజ్ చేసింది. వాటిపై ఓ లుక్కేద్దాం.

# జనవరి 10 నుంచి 19వ వరకు వైకుంఠ ద్వార దర్శనం

## - పది రోజులు సిఫార్సు లేఖలు రద్దు

తిరుమలః 2025 నూతన సంవత్సరంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం రానుంది. ఈ నేపథ్యంలో జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు 10 రోజుల టీటీడీ ప్రత్యేక దర్శనాలు కల్పిస్తోంది. భక్తులు శ్రీవారి దర్శించుకునేందుకు వీలుగా తిరుపతిలో సర్వదర్శనం టోకెన్లు జారీ చేస్తోంది. ఈ మేరకు ఆయా కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. టీటీడీ కార్యనిర్వహణాధికారి జె. శ్యామల రావు ఆదేశాల మేరకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లలో తలమునకలయ్యారు. భక్తుల భద్రత, సౌకర్యాలకు అధిక ప్రాధాన్యమిస్తూ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో క్యూలైన్లు, బారికేడ్లు, షెడ్లు, భద్రత, తాగునీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. తిరుమలలో జనవరి 10 నుంచి 19వ వరకు తొమ్మిది రోజుల పాటు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించనున్నారు. సంక్రాంతి సెలవుల దృష్ట్యా లక్షలాదిగా తరలివచ్చే అవకాశాలున్న నేపథ్యంలో తిరుపతి, తిరుమలలో జనవరి 10, 11, 12 తేదీలకు సంబంధించి 9న ఉదయం 5 గంటల నుంచి 1.20 లక్షల టోకెన్లు జారీ చేయనున్నారు. ఇందుకోసం తిరుపతిలోని 8 కేంద్రాలలో 90 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్ల ద్వారా మొత్తం 94 కౌంటర్లలో టోకెన్లు ఇవ్వనున్నారు.

**తిరుపతిలో టోకెన్లు ఇచ్చే కేంద్రాలివే :** శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి వద్ద ఏర్పాటు చేసిన కేంద్రాల్లో టోకెన్లు మంజూరు చేయనున్నారు. దీంతో పాటు బైరాగి పట్టెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా స్థానికుల కోసం ప్రత్యేకంగా తిరుమల బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్లో టికెట్లు ఇవ్వనున్నట్లు టీటీడీ వెల్లడించింది. ఇక జనవరి 13 నుంచి 19వ తేదీ వరకు ఏడు రోజుల పాటు ఏరోజూకారోజున ఒక రోజు ముందస్తుగా టోకెన్లను ఇవ్వనున్నారు. ఈ టోకెన్లు తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసంలో మాత్రమే జారీ చేయనున్నారు. టోకెన్లు పొందిన భక్తులు మాత్రమే తిరుమల శ్రీవారి దర్శనం చేసుకోవాల్సి ఉంటుందని, ఇతరులను అనుమతించేది లేదని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

# భారతదేశంలో అత్యంత ధనిక సిఎంగా నిలచిన చంద్రబాబు

హైదరాబాద్ : భారతదేశంలోని 31 మంది ముఖ్యమంత్రుల మొత్తం సంపద రూ.1,630 కోట్లు. భారతదేశంలోనే అత్యంత ధనిక ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు నిలిచారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కేవలం రూ. 15 లక్షల ఆస్తులతో అతి తక్కువ ఆస్తులున్న ముఖ్యమంత్రిగా వెల్లడించారు. ఇక అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ నికర విలువ రూ.332 కోట్లతో రెండవ అత్యంత సంపన్న ముఖ్యమంత్రి. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) సోమవారం(డిసెంబర్ 30) విడుదల చేసిన నివేదికలో ఈ సమాచారం ఉంది. ఒక్కో ముఖ్యమంత్రి సగటు సంపద రూ.52.59 కోట్లు అని నివేదిక చెబుతోంది. 2023-2024లో భారతదేశ తలసరి నికర జాతీయ ఆదాయం ఎన్ఎన్ఐ సుమారు రూ. 1,85,854 కాగా, ముఖ్యమంత్రి సగటు స్వీయ ఆదాయం రూ. 13,64,310, ఇది భారతదేశ సగటు తలసరి ఆదాయం కంటే 7.3 రెట్లు ఎక్కువ.

ఇందులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు రూ. 931 కోట్ల ఆస్తులతో భారతదేశపు అత్యంత సంపన్న ముఖ్యమంత్రి కాగా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కేవలం రూ. 15 లక్షల ఆస్తులతో అతి తక్కువ సంపద కలిగిన ముఖ్యమంత్రి. చంద్రబాబు నాయుడుకు రూ.10 కోట్లకు పైగా అప్పులు ఉన్నాయని నివేదిక పేర్కొంది. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) సోమవారం విడుదల చేసిన నివేదికలో వెల్లడించారు. ఇక జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా రూ. 55 లక్షల ఆస్తులతో జాబితాలో రెండవ అతి తక్కువ సంపన్న సిఎం కాగా, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ 1.18 కోట్ల రూపాయల ఆస్తులతో మూడవ అతి తక్కువ సంపన్న సిఎంగా ఉన్నారు. ఖండూకు అత్యధికంగా రూ.180 కోట్ల ఆస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు రూ.23 కోట్లు ఉన్నట్లు ప్రకటించారు.

కాగా, 13 మంది ముఖ్యమంత్రులు తమపై క్రిమినల్ కేసులను ప్రకటించారని, 10 మంది (32 శాతం) హత్యాయత్నం, కిడ్నాప్, లంచం, క్రిమినల్ బెదిరింపులకు సంబంధించిన కేసులను చేర్చారని పేర్కొంది. దేశంలోని 31 మంది ముఖ్యమంత్రులలో ఇద్దరు మాత్రమే మహిళలు %-% పశ్చిమ బెంగాల్కు చెందిన మమతా బెనర్జీ, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి కావడం విశేషం. 38 ఏళ్ల అతిషి దేశంలోనే అత్యంత పిన్న వయస్కురాలైన సీఎం కూడా. 77 ఏళ్ల విజయన్ దేశంలోనే అత్యంత వృద్ధ ముఖ్యమంత్రి. బీహార్కు చెందిన నితీష్ కుమార్ మాత్రమే ఎమ్మెల్సీగా ఉండగా, మిగిలిన వారు ఎమ్మెల్యేలుగా ఉన్నారని నివేదిక సూచిస్తుంది.

**ఇతర రాష్ట్రాల సీఎంల ఆస్తి వివరాలుః**

నాగాలాండ్ సీఎం నీఫియు రియో మొత్తం ఆస్తులు రూ.46 కోట్లు. అతనికి రూ.8 లక్షల అప్పులు.

మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ ఆస్తుల విలువ రూ.42 కోట్లు. అప్పులు %-% రూ.8 కోట్లు.

జార?ండ్ సీఎం హేమంత్ సోరెన్ ఆస్తుల విలువ రూ.25 కోట్లు. అప్పులు %-% రూ.3 కోట్లు.

అస్సాం సీఎం హేమంత బిస్వా శర్మకు రూ.17 కోట్ల ఆస్తులు. అప్పులు %-% రూ.3 కోట్లు.

మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఆస్తుల విలువ రూ.13 కోట్లు, అప్పులు %-% రూ.62 లక్షలు.

గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ ఆస్తుల విలువ రూ.8 కోట్లు.

హిమాచల్ సీఎం సుఖ్వీందర్ సుఖు ఆస్తుల విలువ రూ.7 కోట్లు, అప్పులు %-% రూ.22 లక్షలు.

హర్యానా సీఎం నయాబ్ సైనీకి రూ.5 కోట్ల ఆస్తులు, అప్పులు %-% రూ.74 లక్షలు.



ఉత్తరాఖండ్ సీఎంకు రూ.4 కోట్ల ఆస్తులు, రూ.47 లక్షల అప్పులు ఉన్నాయి.

ఛత్తీస్గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయికి రూ.3 కోట్ల ఆస్తులు, రూ.65 లక్షల అప్పులు ఉన్నాయి.

పంజాబ్ సీఎం భగవంత్ మాన్ కు రూ.కోటి ఆస్తులు, రూ.30 లక్షల అప్పులు ఉన్నాయి.

బీహార్ సీఎం నితీశ్ కుమార్ ఆస్తుల విలువ కోటి రూపాయలు.

యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్కు కోటి రూపాయల ఆస్తులు.

రాజస్థాన్ సీఎం భజన్లాల్ శర్మకు కోటి రూపాయల ఆస్తులు, అప్పులు రూ.46 లక్షలు.

ఢిల్లీ సీఎం అతిషికి కోటి రూపాయల ఆస్తులు



# న్యూ ఇయర్ వినోదం.. కారాదు విషాదం..

తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: టీజీఆర్టీసీ ఎండీ, సీనియర్ ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు. కొత్త సంవత్సరాన్ని శుభప్రదంగా, సురక్షితంగా ప్రారంభించేందుకు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆయన చేసిన ఆహ్వానం ప్రజల్లో చైతన్యాన్ని పెంచే విధంగా ఉంది.కొత్త సంవత్సరం వేడుకలను మీ కుటుంబ సభ్యులతో మీ ఇళ్లలోనే జరుపుకోండి. ప్రమాదాల నుంచి దూరంగా, సంతోషకరంగా ఉండండి. గతంలో కొత్త సంవత్సరం వేడుకల పేరుతో జరిగిన విషాదాలను గుర్తుంచుకుని, అలాంటి దుస్థితులను పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి, అని సజ్జనార్ స్పష్టంగా తెలియజేశారు. విశేషంగా, మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదాలను ప్రస్తావిస్తూ, మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రాణనష్టానికి కారణం అవుతుందనే విషయం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. మీరే కాదు, ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం కలిగించే ఆచరణ ఇది. కనుక, న్యూ ఇయర్ వేడుకలలో బాధ్యతగా వ్యవహరించండి అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతేకాక, సజ్జనార్ బైక్ రేసింగ్ వంటి ప్రమాదకర కార్యక్రమాలపై కూడా సీరియస్‌గా స్పందించారు. ఎంజాయ్ పేరుతో చేసే బైక్ రేసింగ్‌లు అత్యంత ప్రమాదకరమైనవి. అటువంటి ఆటవిక చర్యలు చేయడం వల్ల మీరు మీ ప్రాణాలకు గానీ, ఇతరుల ప్రాణాలకు గానీ ముప్పు తలపెట్టవద్దు. మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరం. తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకుని పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు, అని హెచ్చరించారు. సజ్జనార్ ఇచ్చిన సందేశం ప్రతి ఒక్కరికీ కొత్త సంవత్సరాన్ని రోడ్డు ప్రమాదరహితంగా, సురక్షితంగా జరుపుకునే అవసరాన్ని గుర్తు చేస్తోంది. కొత్త సంవత్సరాన్ని శుభప్రదంగా ప్రారంభించి, బాధ్యతాయుతంగా నడుచుకోండి. మీ కుటుంబంతో సంతోషంగా గడువుతూ, మీ భవిష్యత్తు కోసం రక్షణా చర్యలు తీసుకోండి అని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ హితచింతకులుగా వ్యవహరిస్తారని ఆశిద్దాం.

## ప్రజలకు మరింత మెరుగైన సేవల కోసం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల

# పునర్వ్యవస్థీకరణ



- కార్పొరేట్ స్థాయిలో శాశ్వత భవనాలు
- మొదటి దశలో నాలుగు జిల్లాల్లో నిర్మాణం
- గచ్చిబౌలిలో మోడల్ రిజిస్ట్రేషన్ కార్యాలయం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రజలకు మరింత సమర్థవంతంగా పారదర్శకంగా ప్రభుత్వ సేవలను అందించడానికి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరించడం(రీఆర్గనైజేషన్)తో పాటు కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను సీఎస్ఆర్ నిధులతో నిర్మించబోతున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. మంగళవారం సచివాలయంలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామరెడ్డితో కలిసి రంగారెడ్డి హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్ గిరి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్లు, జిల్లా రిజిస్ట్రార్లతో మంత్రి గారు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి శ్రీ జ్యోతి బుద్ధప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా వారికి మెరుగైన వసతులు కల్పించడమే ధ్యేయంగా ఈ రెండు అంశాలను ప్రధానంగా దృష్టిలో పెట్టుకుని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ, కొత్త బిల్డింగ్ ల నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కోసం వచ్చేవారు గంటల తరబడి చెట్ల కింద వేచి చూసే పరిస్థితి లేకుండా రాష్ట్రవ్యాప్తంగా అత్యాధునిక వసతులతో శాశ్వతంగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని ఇందుకు అవసరమైన భూములను గుర్తించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా వాటిలో 37 మాత్రమే సొంత భవనంలో ఉన్నాయని మిగిలినవన్నీ అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని ఈ పరిస్థితిని మార్చడానికి అన్ని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో దశలవారీగా నిర్మిస్తాం. మొదటి దశలో సంగారెడ్డి జిల్లాలో సంగారెడ్డి, పటాన్ చెరువు, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో మేడ్చల్, కుత్బుల్లాపూర్, ఉప్పల్ లో, రంగారెడ్డి జిల్లాకు సంబంధించి కందుకూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఫోర్త్ సిటీలో, గండిపేట, శేరిలింగంపల్లి, రంగారెడ్డి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కార్యాలయం, మూడు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మిస్తున్నామని ఈ నెలలోనే దీనికి శంఖుస్థాపన జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఒక మోడల్ గా ఉంటుందన్నారు. హైదరాబాద్ జిల్లాకు సంబంధించి బంజారాహిల్స్, ఎస్ఆర్ నగర్, గోల్కొండ మూడు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను షేక్ పేట్ ప్రాంతంలో ఒకేచోట నిర్మించాలని నిర్ణయించామని తెలిపారు.

మొదటి దశలో నిర్మించే సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు కనీసం మూడు ఎకరాల్లో ఉంటుందని పది నుండి పదిహేను వేల స్క్వేర్ ఫీట్లలో భవన నిర్మాణం ఉంటుందని వెయిటింగ్ హాలు, తాగునీటి సదుపాయము, విశాలమైన పార్కింగ్ వంటి వసతులు ప్రధానంగా ఉండేలా డిజైన్ రూపొందించాలని అధికారులకు సూచించారు.

## కాంగ్రెస్ సర్కార్‌పై దుమ్మెత్తిపోసిన కేటీఆర్

- కేసీఆర్ హయాంలో అన్నపూర్ణగా తెలంగాణ
- నేడు రాష్ట్రంలో అకలి కేకలు అంటూ విమర్శలు



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దూషణలు కొనసాగుతూనే ఉన్నాయి. గురుకుల పాఠశాలలో సరైన భోజనం లేక విద్యార్థులు అల్లాడిపోతున్నారంటూ మాజీ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో అన్నపూర్ణగా నిలిచిన తెలంగాణలో నేడు ఆకలికేకలు వినిపిస్తున్నాయని విమర్శించారు. గురుకులాల్లో చదువుకుని ఎంతో ఎత్తుకు ఎదిగిన విద్యార్థులు.. నేడు ఆకలి బాధతతో అల్లాడిపోతున్నారంటూ కేటీఆర్ మండిపడ్డారు. ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందిస్తూ.. అన్నపూర్ణ నా తెలంగాణలో బువ్వకోసం బిడ్డల ఏడ్పులా ! కోటీ 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిన నా తెలంగాణలో పట్టెడన్నం కోసం పసిబిడ్డల ఆర్తనాదాలా ! దశాబ్దాల కాంగ్రెస్ పాలన మూలంగా ఆకలిచావులు, ఆత్మహత్యలు, వలసలు, అంబలికేంద్రాలకు నిలయమైన తెలంగాణను పదేళ్ల కేసీఆర్ గారి పాలనలో దేశానికే అన్నపూర్ణగా నిలిపాం. ఏడాది కాంగ్రెస్ పాలనలో అన్నమో రామచంద్ర అని ఆకలికేకలా ! పదేళ్ల కేసీఆర్ పాలనలో గురుకులాల్లో చదువుకుని ఎవరెస్ట్ శిఖరాలు అధిరోహించి, వందశాతం ఉత్తీర్ణత సాధించి ప్రతిభ చాటిన విద్యార్థులు .. నేడు గుప్పెడన్నం కోసం గుండెలవిసేలా రోదించడమా ! సిగ్గు సిగ్గు.. ఇది పాలకుల పాపం. విద్యార్థులకు శాపం. జాగో తెలంగాణ జాగో అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు



- దీన్ని సాకుగా తీసుకుని కాంట్రాక్టర్లు పనిచేయరు
- కంటి తుడుపు చర్యలు తీసుకోవద్దని అధికారులకు సూచన
- జలసౌధలో నీటి పారుదల శాఖ అధికారులతో మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సెటైరికల్ కామెంట్స్ చేశారు. కేటీఆర్ రెండు రోజులు ఎంజాయ్ చేయనివ్వండి అని అన్నారు. కొత్త సంవత్సరం రోజు కేటీఆర్ను బాధ పెట్టకండి అని చెప్పారు. న్యూ ఇయర్ రోజు ఎంజాయ్ చేయనీయాలని అన్నారు. కేటీఆర్ గురించి 3, 4 వ తేదీల్లో చూద్దామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. జలసౌధలో మంగళవారం నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రులు ఉత్తమ్కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నల్గొండ పార్లమెంటు పరిధిలోని నీటిపారుదల ప్రాజెక్టులపై సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. నల్గొండ ప్రజల దశాబ్దాల కల ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పనిచేయరని హెచ్చరించారు. కాంట్రాక్టర్ పని చేయకపోతే సంబంధిత మంత్రికి చెప్పాలన్నారు. దయచేసి అధికారులు కంటితుడువు పనులు చేసే ప్రయత్నం చేయొద్దని వార్నింగ్ ఇచ్చారు. అధికారులు సీరియస్గా పని చేస్తే అనుకున్న సమయానికి ప్రాజెక్ట్ పూర్తి చేయొచ్చని చెప్పారు. ప్రాజెక్ట్ 4 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే ప్రాజెక్ట్ అని వివరించారు. బ్రాహ్మణవెల్లాంల ప్రాజెక్టు తనకు తొలి ప్రాధాన్యమన్నారు. ఈ ప్రాజెక్టు ఒక వరల్డ్ వండర్.. పూర్తయితే.. ప్రపంచమంతా వచ్చి చూస్తుందని అన్నారు. అధికారులు చాలా బాధ్యతతో పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. తన బ్రదర్ 26 బోర్లు వేసినా నీళ్లు రాలేక వేసిన పంట వదిలేశారని.. నల్గొండ అంత విపత్కర పరిస్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు ముఖ్యమంత్రి రేవంతడ్డి, ఇరిగేషన్ మంత్రి, డిప్యూటీ సీఎం అందరూ సపోర్ట్ చేస్తున్నారన్నారు. అమెరికా ఇంజనీర్లతో కలిసి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్ట్ కోసం ఏం కావాలన్నా చేసే మంత్రి ఉన్నారని గుర్తుచేశారు. చిన్న చిన్న సమస్యలతో పనులు ఆపడంపై మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంత ఆలస్యం అయితే. అంత ఖర్చులు పెరుగుతాయన్నారు. అమెరికన్ ఇంజినీర్లు ఆనాడు మిషన్ అమర్చిన రోజు మూడు రోజులు ప్రాజెక్ట్ దగ్గరే ఉన్నానని చెప్పారు. పూర్తి అయితే, ఫర్ షోర్ నుంచి... నీళ్లు తీసుకోవచ్చని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఎస్ఎల్బీసీ ప్రపంచంలోనే అతిపొడవైన నీటిపారుదల టన్నెల్ అని తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డితో కొట్లాడి తాను 2005లో పాలన అనుమతి ఇప్పించానని గుర్తుచేశారు. పనులు మొదలు పెట్టామని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో పదేళ్లు వృథా చేశారని మండిపడ్డారు. మార్చిలో పనులు మొదలవుతాయని తెలిపారు. 20నెలల్లో టన్నెల్ తవ్వకం పనులు పూర్తి అవుతాయని చెప్పారు. నల్గొండను రాబోయే నాలుగేళ్లలో ఉభయ గోదావరి జిల్లాలను మించి సస్య శ్యామలం చేస్తామని అన్నారు. ఆంధ్ర పాలకులే నల్గొండకు న్యాయం చేశారని చెప్పారు. పదేళ్లు నల్గొండ జిల్లాకు బీఆర్ఎస్ అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. వేముల ప్రశాంత్ రెడ్డి ఫామ్ హౌస్కు, ప్రగతి భవన్కు మంత్రిగా పనిచేశారని విమర్శించారు. ఆయనకు రోడ్ల గురించి ఏం తెలుసు అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎద్దేవా చేశారు.

కేసీఆర్ హయాంలో ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

కేసీఆర్ హయాంలో ఒక్క ప్రాజెక్టు పూర్తిగా నిర్మాణం చేయలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. గత ప్రభుత్వంలో రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి...నామమాత్రం ఆయకట్టు మాత్రమే చేశారని చెప్పారు. పాలమూరు రూ.27వేలు, సీతారామ ప్రాజెక్టు రూ.8వేలు ఖర్చు చేసి ఒక్క ఎకరా ఆయకట్టు కూడా ఇవ్వలేదన్నారు. 800 టీఎంసీల తెలంగాణకు 299 టీఎంసీ, ఆంధ్రాకు 519 టీఎంసీ గతంలో ఒప్పుకున్నారన్నారు. కాంగ్రెస్ రాగానే 500 టీఎంసీ నీళ్ల కోసం సర్కార్ ఫైట్ చేస్తోందని చెప్పారు. సమక్క సారలమ్మ 44 టీఎంసీలు త్వరలోనే క్లియర్ కాబోతున్నాయన్నారు.. రాబోయే ఐదేళ్లలో రికార్డు స్థాయిలో కొత్త ఆయకట్టు తేవాలని ముందుకు వెళ్తున్నామని చెప్పారు. 18వందల లష్కర్లను ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియమించబోతున్నామని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు వచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామన్నారు. ఇరిగేషన్ శాఖలో పదోన్నతులు వచ్చే పది నెలల్లో పూర్తి చేస్తామన్నారు. అధికారులు బాధ్యతగా ఉండకపోతే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు మిర్యాలగూడ ఏఈనీ సస్పెండ్ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## ఉద్యోగులకు జీతాలు ఇవ్వకపోవడం దుర్మార్గం


### వెంటనే వేతనాలు చెల్లించాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః మాజీ మంత్రి హరీష్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పేదరిక నిర్మూలన సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు జీతాలు ఇవ్వకపోవడంపై ఆయన మండిపడ్డారు. ఆరు నెలలుగా జీతాలు రాక వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. జీతాల కోసం ఉద్యోగులు రోడ్డెక్కే పరిస్థితి వచ్చిందని.. అయినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మిన్నకుండా ఉండటంపై మాజీ మంత్రి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. హరీష్‌రావు ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తాం అంటూ డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులకు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం శోచనీయమన్నారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న 6000 మంది ఆర్పీలకు ఆరు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్న వారిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందని విమర్శించారు.

## ఏడాది చివరిలోనూ హడలెత్తించిన హైడ్రా

- ఖాజాగూడ చెరువు బఫర్ జోన్‌లో నిర్మించిన ఆక్రమణల కూల్చివేత
- నాలుగు ఎకరాల ఫెన్సింగ్ తొలగింపు.20కి పైగా దుకాణాల కూల్చివేత



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః ఈ ఏడాది చివరి రోజు కూడా కూల్చివేతలతో హైడ్రా హడలెత్తిస్తోంది. ఖాజాగూడ చెరువు బఫర్ జోన్‌లో నిర్మించిన ఆక్రమణలను మంగళవారం నాడు హైడ్రా కూల్చివేసింది. నాలుగు ఎకరాల్లో వేసిన ఫెన్సింగ్‌ను తొలగించింది. 20కి పైగా దుకాణాలను హైడ్రా సిబ్బంది తొలగించింది. అయితే నోటీసులు ఇచ్చిన 24 గంటల్లోనే దుకాణాలను ఎలా ఖాళీ చేయాలంటూ వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో భారీ పోలీసు బందోబస్తు మధ్య ఆక్రమణల తొలగింపు కొనసాగుతోంది. అయితే ఖాజాగూడ కూల్చివేతల వద్ద తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఎన్నో ఏళ్లుగా ఉన్న తమ నిర్మాణాలు ఎలా కూల్చివేస్తారంటూ బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. హడావుడిగా కూల్చివేతలు చేసి తమను రోడ్డు మీద పడేసారంటూ ఆవేదన చెందుతున్నారు. నోటీసులు ఇచ్చినప్పటికీ అక్కడి వ్యాపారాలు దుకాణాలను ఖాళీ చేయలేదు. దీంతో ఈరోజు ఉదయమే జేసీబీలతో వచ్చిన హైడ్రా సిబ్బంది.. కూల్చివేతలు చేపట్టింది. దుకాణాల్లోని సామానులను తీసుకునే సమయం కూడా వ్యాపారులకు హైడ్రా ఇవ్వని పరిస్థితి. సామాన్లతో పాటు హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. దీంతో కూల్చివేతల్లో దుకాణాల్లో ఉన్న ఫ్రిజ్‌లు, టీవీలు, విలువైన సామాగ్రి ధ్వంసమయ్యాయి. ఖాజాగూడా భగీరధమ్మ చెరువు ఆక్రమణలపై హైడ్రాకు స్థానికులు ఫిర్యాదు చేశారు. స్థానికుల ఫిర్యాదు మేరకు ఖాజాగూడా భగీరధమ్మ చెరువుపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను హైడ్రా సిబ్బంది పరిశీలించారు. ఆక్రమణలు నిజమే అని నిర్ధారించిన హైడ్రా... అక్కడి వ్యాపారులకు నోటీసులు జారీ చేసింది. నోటీసులు ఇచ్చిన అనంతరం కూల్చివేతలకు సిద్ధపడింది హైడ్రా. అనుకున్న విధంగానే ఈరోజు ఉదయం ఆ ప్రాంతానికి చేరుకున్న హైడ్రా సిబ్బంది చెరువుపై అక్రమ నిర్మాణాలు కూల్చివేతలు చేపట్టింది.

# తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దు



- ఫార్ములా-ఈ రేసు వ్యవహారంపై ఏసీబీ కేసు నమోదు
- కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్
- హైకోర్టులో ముగిసిన విచారణ..తీర్పు రిజర్వ్

తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: ఫార్ములా-ఈ రేసు వ్యవహారంపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ ముగిసింది. తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశిస్తూ.. మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై గత విచారణ సందర్భంగా .. ఈనెల 30 వరకు అరెస్టు చేయొద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కేటీఆర్‌పై ఏసీబీ నమోదు చేసిన కేసులో దర్యాప్తు కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. పది రోజుల్లో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను ధర్మాసనం ఈనెల 27కి వాయిదా వేసింది. ఆ తర్వాత విచారణ 31కి వాయిదా పడింది. తాజాగా ఇరు వైపులా వాదనలు ముగియగా.. కేటీఆర్ పిటిషన్‌పై తీర్పును రిజర్వు చేసింది. తీర్పు ఇచ్చే వరకు అరెస్టు చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు పొడిగించింది. ఏసీబీ తరవున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా - ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ - కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని న్యాయస్థానం అడిగింది. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు. దానకిశోర్ తరవున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పురపాలక శాఖ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపుల దస్త్రాన్ని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆమోదించారని కోర్టుకు తెలిపారు. రేసింగ్ వ్యవహారంలో అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు

# ప్రతి ఏడాది ఫీజు పెంచుకోవాలనుకోవడం సమంజసం కాదు



- మాతృ భాషలోనే బోధన అంటే కరెక్ట్ కాదు
- ఫీజుల నియంత్రణ కోసం చట్టం తీసుకురావాలి
- విద్యా కమిషన్ ఛైర్మన్

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః ప్రైవేట్ విద్యా సంస్థలను ఈ ప్రభుత్వం నియంత్రిస్తుందని విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ అన్నారు.

ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రతి ఏడాది ఫీజు పెంచుకోవాలనుకోవడం సమంజసం కాదన్నారు. ఫీజుల నియంత్రణ కోసం చట్టం తీసుకురావాలని, ప్రభుత్వానికి తాము సిఫార్సు చేస్తున్నామని తెలిపారు. పిర్యాదులు స్వీకరణ పరిష్కారం కోసం అధికారాలతో కూడిన ఒక ప్రత్యేక వ్యవస్థ ఉండాలన్నారు. మాతృాఎ భాష నేర్చుకోవాలి కానీ.. మాతృాఎ భాషలోనే బోధన అంటే కరెక్ట్ కాదని ఆకునూరి మురళీ పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలను ఈ ప్రభుత్వం నియంత్రిస్తుంది. ఫీజుల నియంత్రణ కోసం చట్టం తీసుకురావాలి. ఈ విషయమై ప్రభుత్వానికి సిఫార్సు చేస్తున్నాం. ప్రైవేట్ విద్యా సంస్థలను స్ట్రీమ్ లైన్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కృాఎతనిశ్చయంతో ఉన్నారు. ప్రైవేట్ స్కూల్స్ అసంబద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఒక స్కూల్లో అప్లికేషన్ ఫీజు రూ.4,500గా ఉంది. స్కూల్స్ సేల్స్ యాక్టివిటీ నుండి పూర్తిగా బయటకు రావాలి. ప్రభుత్వం ఆ వైపున చర్యలు తీసుకుంటుంది. పిర్యాదులు స్వీకరణ పరిష్కారం కోసం అధికారాలతో కూడిన ఒక ప్రత్యేక వ్యవస్థ ఉండాలి అని విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ అన్నారు. మాతృాఎ భాష నేర్చుకోవాలి కానీ.. మాతృాఎ భాషలోనే బోధన అంటే కరెక్ట్ కాదు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీలో కొన్ని మంచి అంశాలు ఉన్నాయి. ప్రతి ఏడాది ఫీజు పెంచుకోవాలని అనుకోవడం సమంజసం కాదు.స్కూల్లోకి ఎఫ్డీఐలు కూడా వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వానికి లేక రాస్తాము. స్కూల్లను కేటగిరీలుగా విభజిస్తాం. ఒక వారంలో ప్రభుత్వానికి రిపోర్ట్ ఇస్తాము అని విద్యా కమిషన్ ఛైర్మన్ తెలిపారు

# క్రిమీలేయర్‌ను ఎత్తివేయాలి




- ఏ వర్గాలకు లేని ఆంక్షలు బీసీలకే ఎందుకు?
- పేదల అభివృద్ధికి ఎందుకు ఆటంకాలు
- బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి
- విద్యుత్ బీసీ ఉద్యోగుల రాష్ట్ర మహా సభలు - జనవరి 11న చలో తిరుపతి
- బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః దేశంలో ఏ వర్గాలకు లేని క్రిమిలేయర్ బీసీలకే ఎందుకు అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృాఎష్ణయ్య ప్రశ్నించారు. వెంటనే క్రిమిలేయర్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో విద్యుత్ ఉద్యోగుల సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కృాఎష్ణయ్య మాట్లాడుతూ... ఏపీ విద్యుత్ బిసి ఉద్యోగుల 19వ రాష్ట్ర మహాసభ జరుగుతుందని ప్రకటించారు. ఈ మహా సభలో రాష్ట్ర మంత్రులు, ఎర్పిలు, శాసనసభ్యులు పాల్గొంటారని అన్నారు. రాష్ట్రంలోని విద్యుత్ బిసి ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, వచ్చే పార్లమెంటు సమావేశాల్లో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. బీసీల ఉద్యమానికి బీసీ ఉద్యోగులు నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులు ఐకమత్యంగా ఉద్యమిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. దేశ జనాభాలో 56 శాతం జనాభా గల బీసీలు కులాల పేరు మీద విడిపోవడం వలన న్యాయమైన డిమాండ్లు సాధించలేకపోతున్నారు. బీ సి లలో భావధ్యనం భానిస ఆలోచన విధానం పోవాలన్నారు. బీసీలు తెగించిన పోరాడకపోతే భానిస బ్రతుకులు, బిక్షవు బ్రతుకులు బ్రతక వలసి వస్తుంధాని హెచ్చరించారు. 75 సంవత్సరాల తరువాత రాజ్యాంగ బద్దమైన హక్కులు కల్పించకపోతే ఇదేమి ప్రజా స్వామ్యమని ప్రశ్నించారు. బీసీ కోటా క్రింద ఉద్యోగాలు వచ్చాయి. ఈ కులాల నుంచి వచ్చినందున ఈ కులాల అభివృాఎద్ధి కోసం పోరాడే సాంఘిక బాధ్యత భుజాన వేసుకోవాలని పిలువు నిచ్చారు. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి చట్టపరమైన, రాజ్యంగా పరమైన , న్యాయపరమైన అవరోధాలు, అడ్డంకులు ఏమీలేవు. రాజ్యాంగ బద్దమైన మండల్ కమీషన్ బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. చట్టబద్దమైన పార్లమెంటరి కమిటీ చైర్మన్ నాచియప్పన్ కమిటీ బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. ఇక ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తరప్రదేశ్ రిజర్వేషన్ల కేసు సందర్భంగా జనాభా ప్రకారం బిసి ఉద్యోగుల సంఖ్య లేకపోతే ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని తీర్పు చెప్పింది. అన్ని వైపుల నుంచి బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సులున్నాయి. ప్రమోషన్లలలో రిజర్వేషన్లు పెట్టడానికి ఎలాంటి అవరోధాలు లేవని ఆర్.కృాఎష్ణయ్య స్పష్టం చేశారు. అనంతరం విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వీరభద్రయ్య మాట్లాడుతూ తిరుపతిలో జరిగే మహా సభలకు ముఖ్య అతిథిగా ఆర్.కృాఎష్ణయ్య, ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవితా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృాఎష్ణ, నీల వెంకటేష్, నందా గోపాల్, రామకృాఎష్ణ, రఘుపతి, క సతీశ్, శేషు కుమార్, సర్వేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటులో బీసీ బిల్లుకు సహకరించండి

### సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శితో బీసీ నేతల చర్చలు



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః పార్లమెంటులో బీసీ బిల్లు కోసం సహకరిచాలని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజాకు బీసీ నేతలు విజ్ఞప్తి చేశారు. మంగళవారం తెలంగాణ రాష్ట్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో డి రాజాతో బీసీ నేతలు చర్చలు జరిపారు. బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ, నంద గోపాల్, ఉదయ్ నేత, రఘుపతి బీసీ నేతలు బీసీ సంఘం సమావేశంలో చేసిన తీర్మానం కాపీలను అందజేశరు.

**సమావేశంలో ఈ క్రింది తీర్మానాలు ఆమోదించారు** : పార్లమెంటులో బి.సి బిల్లు పెట్టి చట్ట సభలలో బి.సి లకు 50 శాతం రిజవేషన్లు కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే జనాభ గణనలో బి.సి కుల గణన చేపట్టాలి. పంచాయతీరాజ్ సంస్థలో బి.సి రిజర్వేషన్లను 34 శాతం నుండి 52 శాతం కు పండాలి. ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలి. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలి. అసెంబ్లీ- పార్లమెంట్ సీట్లను 100 శాతం పెంచాలి. ఇలా పెంచిన సీట్లను ఇంతవరకు అసెంబ్లీ- పార్లమెంట్ గడప తొక్కని బి.సి కులాల వారికి నామినేటెడ్ పద్ధతి మీద ఆంగ్లో-ఇండియన్లకు ఇచ్చిన మాదిరిగా నామినేట్ చేయాలి.కేంద్రంలో బి.సి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి బి.సిల అభివృాఎద్ధికి విద్యా అభివృాఎద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలి. ప్రత్యకంగా కేంద్ర స్థాయి లో స్కాలర్ షిప్ లు, ఫీజుల రియంబర్స్ మెంట్,ఉపాది రంగంలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి. ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బి.సి లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బి.సి యాక్టును తీసుక రావాలి. బి.సి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్ల పై ఉన్న క్రిమి లేయర్ ను తొలగించాలి. రాష్ట్రంలో - కేంద్రంలో విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను బి.సి ల జనాభా ప్రకారం 27 శాతం నుండి 56 శాతం కు పెంచాలి.ప్రపంచీకరణ సరళీకృాఎత ఆర్థిక విధానాలు రావడంతో ప్రైవేటు రంగంలో పెద్దయెత్తున పరిశ్రమలు వచ్చాయి. అందుకే ఎస్సీ/ఎస్టీ/బి.సి లకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలి. సుప్రీమ్ కోర్టు - హై కోర్టు జడ్జీల నియామకాలలో ఎస్సీ/ఎస్టీ/బి.సి లకు రిజర్వేషన్లు పెట్టాలి. కేంద్ర స్థాయిలో రెండు లక్షా కోట్ల బడ్జెట్ తో బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి. కేంద్ర ప్రభుత్వ శాఖలలో ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయాలి.



# కొత్త ఆశలు రేపుతూ..
# కొత్త వత్సరం
# వచ్చేసింది




**ప్రపంచ దేశాలకు కొత్త అధినేతలను తీసుకొచ్చిన 2024 ఇక చరిత్ర. అది అందించిన జ్ఞాపకాలను మదిలో పదిలం చేసుకొని.. కొత్త అడుగులు వేయడానికి రెడీ అవుతున్నాం. అయితే మనకంటే ముందే కొన్ని దేశాలు కొత్త ఏడాదిని ఆహ్వానించాయి. పసిఫిక్ మహా సముద్రంలోని కిరిబాటి దీవుల్లోని ప్రజలు అందరికంటే ముందే ( భారత కాలమాన ప్రకారం 31వ తేదీ మధ్యాహ్నం 3.30 గం ) నూతన సంవత్సరాన్ని స్వాగతించారు. తర్వాత న్యూజిలాండ్కు చెందిన చాతమ్ ఐలాండ్స్ ( భారత కాలమాన ప్రకారం మధ్యాహ్నం 3.45 గం.) 2025లోకి ఎంటర్ అయింది. మరిన్ని వివరాలలోకి వెళితే....**

జనవరి 1 న జరుపుకునే నూతన సంవత్సర దినోత్సవం కొత్త సంవత్సరం ప్రారంభాన్ని సూచిస్తుంది. ఈ రోజు తరచుగా కుటుంబ సమావేశాలు, భోజనాలు మరియు వేడుకలకు సమయం. చాలా మంది ప్రజలు తమను లేదా తమ జీవితాలను ఏదో ఒక విధంగా మెరుగుపరుచుకుంటామని వాగ్దానం చేస్తూ నూతన సంవత్సర తీర్మానాలు చేస్తారు. సాంప్రదాయ నూతన సంవత్సరపు ఆహారాలు సంస్కృతిని బట్టి మారుతూ ఉంటాయి, అయితే సాధారణ వంటకాలలో బ్లాక్-ఐడ్ బఠానీలు, క్యాబేజీ ‑ు షాంపైన్ ఉన్నాయి. కొత్త సంవత్సరం ప్రారంభాన్ని జరుపుకోవడానికి నగరాలు మరియు పట్టణాలు కవాతులు, పండుగలు మరియు ఇతర కార్యక్రమాలను కూడా నిర్వహిస్తాయి.నూతన సంవత్సర వేడుకలు కొత్త ప్రారంభాన్ని సూచిస్తుంది, కొత్తగా ప్రారంభించే అవకాశం మరియు గత తప్పులను వదిలివేయడం. కొత్త సంవత్సరం తెచ్చే అవకాశాలు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నందున, ఈ రోజు భవిష్యత్తు కోసం ఆశ మరియు ఆశావాదంతో నిండి ఉంటుంది.



ఆచారాలను కలిగి ఉంటాయి మరియు అదృష్టం మరియు శ్రేయస్సు కోసం నిర్దిష్ట ఆహారాలు తినడం వంటి సంకేత అభ్యాసాలను కలిగి ఉంటాయి

### వివిధ మత విశ్వాసాల ప్రకారం.

ఆంగ్ల క్యాలెండర్ ప్రకారం ప్రతి ఏటా జనవరి ఒకటిన నూతన సంవత్సరం జరుపుకుంటారు. ఆ రోజన ప్రజలంతా పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటారు. కానుకలు, స్వీట్లు మొదలైనవి పంచుకుంటారు. అయితే మన దేశంలో జనవరి ఒకటి అసలైన కొత్త సంవత్సరం కాదనే వాదన వినిపిస్తుంటుంది. భిన్నత్వంలో ఏకత్వం అనే సిద్ధాంతాన్ని నమ్మే మన దేశంలోని ప్రజలు ఏడాదికి ఐదుసార్లు కొత్త సంవత్సరం జరుపుకుంటారు. ఈ కొత్త సంవత్సరాలను వివిధ మత విశ్వాసాల ప్రకారం చేసుకుంటారు.

**హిందువులు :** హిందువుల నూతన సంవత్సరం చైత్ర శుక్ల పక్షంలో నిర్ణీత తేదీన వస్తుంది. బ్రహ్మ దేవుడు విశ్వ సృష్టిని ప్రారంభించిన రోజున నూతన సంవత్సరం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

**క్రైస్తవులు :** రోమన్ పాలకుడు జూలియస్ సీజర్ జనవరి ఒకటిని నూతన సంవత్సరంగా ప్రకటించిన మొదటి వ్యక్తి అని చెబుతారు. అయితే ఆ తరువాత పోప్ గ్రెగొరీ ఇందులో కొన్ని సవరణలు చేసి, తన మత గురువును సంప్రదించి, లీప్ ఇయర్ని దానికి జోడించి, కొత్త గ్రెగోరియన్ క్యాలెండర్ను రూపొందించారు. దీని ప్రకారం కూడా జనవరి ఒకటినే నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. నాటి నుంచి గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా జనవరి ఒకటిన నూతన సంవత్సరాన్ని జరుపుకుంటారు.

**పార్సీయులు :** పార్సీయులు ఆగస్టు 19న నూతన సంవత్సరాన్ని నవరోజ్ పేరుతో జరుపుకుంటారు. మూడు వేల సంవత్సరాల క్రితం షా జంషెడ్జీ దీనిని మొదటిసారిగా జరుపుకున్నారని పార్సీయులు నమ్ముతారు.

**పంజాబీయులు :** సిక్కు నానాక్షహి క్యాలెండర్ ప్రకారం సిక్కు మతానికి చెందినవారు వైశాఖ మాసం తొలి రోజున తమ నూతన సంవత్సరాన్ని జరుపుకుంటారు.

**జైనమతస్తులు:** జైన సమాజానికి చెందినవారు దీపావళి మరుసటి రోజును నూతన సంవత్సరంగా జరుపుకుంటారు. దీనిని వీర్ నిర్వాణ సంవత్ అని అంటారు.

**విద్య వెంకట్,**
**తెలంగాణ బ్యూరో ప్రతినిధి, 93916 18181**

## ఈవెంట్ అనుమతులు, భద్రతా చర్యలు

న్యూ ఇయర్ ఈవెంట్లను నిర్వహించే త్రీస్టార్, ఆపైన హోటళ్లు, క్లబ్లు, బార్లు, రెస్టారెంట్లు కనీసం 15 రోజుల ముందుగా అనుమతులు పొందాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశించారు. ఈ సంస్థలు అన్ని ఎంట్రీ, ఎగ్జిట్, పార్కింగ్ ప్రాంతాలలో CCTV కెమెరాలను అమర్చాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈవెంట్లను రాత్రి 1 గంట వరకు జరుపుకోవచ్చు.

**నాయిస్, సౌండ్ పరిమితులు:** సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా అవుట్డోర్ సౌండ్ సిస్టమ్లను రాత్రి 10 గంటలలోపు ఆఫ్ చేయాలి. ఇండోర్ సౌండ్ సిస్టమ్లు తెల్లవారుజామున 1 గంటల వరకు 45 డెసిబుల్స్కు పరిమితంగా ఉండాలని పేర్కొన్నారు.

**డ్రగ్ నివారణ ప్రయత్నాలు:** నిర్వాహకులు మాదకద్రవ్యాల వినియోగంపై కఠినమైన నిషేధాన్ని అమలు చేయాలి. పార్కింగ్, ఏకాంత ప్రదేశాలలో నిఘాను పెంచాలి.

**ఆల్కహాల్ వినియోగ మార్గదర్శకాలు:** ఎక్సైజ్ చట్టంలోని సెక్షన్ 36(1)(1)ని ఉటంకిస్తూ మత్తులో ఉన్న వ్యక్తులకు మద్యం అందించకుండా సంస్థలను ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు. ఉల్లంఘనలు జరిమానాలకు దారితీయవచ్చని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని చెప్పారు. రూ. 10,000 వరకు జరిమానా, జైలుశిక్ష, వాహన సీజ్లు ఉంటాయని హెచ్చరించారు. డిసెంబర్ 31న తెలంగాణలో మద్యం షాపులను అర్థరాత్రి 12 గంటల వరకూ తెరవవచ్చు అని ప్రభుత్వం చెప్పింది.

### చరిత్ర మరియు ప్రాముఖ్యత

నూతన సంవత్సర వేడుక వేల సంవత్సరాల నాటిది మరియు ప్రపంచవ్యాప్తంగా వివిధ సంస్కృతులచే గమనించబడింది. 2000 %దీజజు%లో పురాతన మెసొపొటేమియాలో మొట్టమొదటిగా నమోదు చేయబడిన నూతన సంవత్సర వేడుకలు జరిగాయి, ఇక్కడ కొత్త సంవత్సరం వసంత విషువత్తు (మార్చి మధ్య) సమయంలో గుర్తించబడింది. తరువాత, పురాతన రోమ్లో, క్యాలెండర్ను 46 %దీజజు%లో జూలియస్ సీజర్ సంస్కరించారు, జనవరి 1ని సంవత్సరంలో మొదటి రోజుగా స్థాపించారు. జనవరికి జానస్ పేరు పెట్టబడింది, ఇది ప్రారంభం, ముగింపులు మరియు పరివర్తనాల యొక్క రోమన్ దేవుడు, గతం మరియు భవిష్యత్తు కోసం ప్రణాళికను ప్రతిబింబిస్తుంది.

### సాంస్కృతిక ప్రాముఖ్యత

నూతన సంవత్సర దినోత్సవం వేడుకలకు సమయం మరియు లోతైన సాంస్కృతిక ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. ఇది తాజా ప్రారంభాన్ని సూచిస్తుంది మరియు తరచుగా స్వీయ-అభివృద్ధి కోసం తీర్మానాలను సెట్ చేయడం, గతాన్ని వదిలివేయడం మరియు ఆశతో ఎదురుచూడడం వంటి వాటితో ముడిపడి ఉంటుంది. అనేక సంస్కృతులు విందు, మరియు బాణసంచా వంటి ప్రత్యేక సంప్రదాయాలు మరియు



## ముందే కొత్త ఏడాదిలోకి



**కొత్త ఏడాదిలోకి న్యూజిలాండ్**

న్యూజిలాండ్ వాసులు కూడా 2025 ( కొత్తేడాది2025)లోకి అడుగుబెట్టారు. భారత్లో కాలమానం ప్రకారం సాయంత్రం 4.30 గంటలకు ఆ దేశం కొత్త ఏడాదిని స్వాగతించింది. ఆనందోత్సాహాల మధ్య కివీస్ ప్రజలు నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు. ఆక్లాండ్ స్కై టవర్ వద్ద న్యూఇయర్ వేడుకలు అట్టహాసంగా జరిగాయి.

**ఏయే దేశాల్లో ఎప్పుడు..**

ఆస్ట్రేలియాలో మనకంటే అయిదున్నర గంటల ముందు నూతన సంవత్సరం మొదలవుతుంది. ఇక సూర్యుడు ఉదయించే దేశంగా పేరున్న జపాన్ కూడా మూడున్నర గంటల ముందే 2025లోకి అడుగుపెడుతుంది. ఇదే సమయానికి దక్షిణ కొరియా, ఉత్తరకొరియా దేశాలు కూడా కొత్త ఏడాదిలోకి ప్రవేశిస్తాయి. భారత్ పొరుగు దేశాలైన భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మనకంటే 30 నిమిషాల ముందు కొత్త సంవత్సరంలోకి వెళ్తాయి.

**ఒకేసారి 43 దేశాల్లో..**

సమోవాలో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమైన ఎనిమిదిన్నర గంటలకు మనం 2025లోకి అడుగుపెడతాం. అదే సమయానికి భారత్తో పాటు శ్రీలంకలోనూ జనవరి ఒకటి వస్తుంది. ఇక మన తర్వాత సుమారు నాలుగున్నర గంటలకు అత్యధికంగా 43 దేశాలు ఒకేసారి కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతాయి. వాటిలో జర్మనీ, నార్వే, ఫ్రాన్స్, ఇటలీ లాంటి ఐరోపా దేశాలతో పాటు కాంగో, అంగోలా, కామెరూన్ లాంటి ఆఫ్రికా దేశాలు ఉన్నాయి.

**చివరగా అక్కడే..**

భారత్ తర్వాత అయిదున్నర గంటలకు ఇంగ్లండ్లో న్యూఇయర్ మొదలవుతుంది. మనకు జనవరి 1 ఉదయం 10.30 గంటలు అయినప్పుడు అమెరికాలోని న్యూయార్క్ కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతుంది. ఇక కొత్త సంవత్సరం ఆఖరుగా వచ్చే భూభాగాలు అమెరికా పరిధిలోని బేకర్, హోవార్డ్ దీవులు. అయితే ఇక్కడ జనావాసాలు లేకపోవడంతో అమెరికన్ సమోవాను చివరిదిగా పరిగణిస్తారు.

**ఇవి ప్రత్యేకం..**

రష్యాలో నూతన సంవత్సర వేడుకలను రెండుసార్లు జరుపుకొంటారు. ఒకటి జనవరి 1 (గ్రెగెరియన్ క్యాలెండర్ ప్రకారం). రెండోది జనవరి 14 (పాత జూలియన్ క్యాలెండర్ ప్రకారం). ఇక నూతన సంవత్సరాన్ని జనవరి 1న జరుపుకోని దేశాల్లో చైనా, సౌదీ అరేబియా, ఇజ్రాయెల్, వియత్నాం ఉన్నాయి. ఆయా దేశాల క్యాలెండర్ల ప్రకారం అక్కడ న్యూఇయర్ వేడుకలు జరుగుతాయి.



# ది కింగ్ ఈజ్ డెడ్.. కోహ్లీపై ఆర్సీబీ మాజీ కోచ్ విమర్శలు

మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగో టెస్టులో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ దారుణంగా ఫెయిల్ కావడంతో ఆర్సీబీ మాజీ కోచ్, ఆసీస్ మాజీ ప్లేయర్ సైమన్ కటిచ్ తీవ్ర విమర్శలు చేశారు. ది కింగ్ ఈజ్ డెడ్ అని కామెంట్స్ చేశాడు. ఆస్ట్రేలియా నిర్దేశించిన 340 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ స్టార్ట్ చేసిన టీమిండియా 184 రన్స్ భారీ తేడాతో ఓడిపోయింది. అత్యంత కీలకమైన రెండో ఇన్నింగ్స్‌లో కోహ్లీ కేవలం 5 పరుగులు మాత్రమే చేసి డగౌట్ కి చేరాడు. పెర్త్ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో శతకం కొట్టిన కోహ్లీ ఆ తర్వాతి నుంచి పేలవమైన బ్యాటింగ్‌తో విమర్శలకు గుర్రైతున్నాడు. పెర్తులో సెంచరీ తర్వాత వరుసగా 7, 11, 3, 36, 5 పరుగులు చేశాడు విరాట్ కోహ్లీ.

ఇక, విరాట్ కోహ్లీ ఫామ్‌పై సైమన్ కటిచ్ మాట్లాడుతూ.. ది కింగ్ ఈజ్ డెడ్ అంటూ విమర్శలు గుప్పించాడు. అతడు తబడుతున్నాడు.. కింగ్‌ను ఇప్పుడు బుమ్రా తీసేసుకున్నాడని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం విరాట్ చాలా నిరుత్సాహంగా కనిపిస్తున్నాడు.. అది అతడికి పెద్ద ఎదురుదెబ్బ అని పేర్కొన్నాడు. ఈ సిరీస్‌లో జస్ప్రీత్ బుమ్రా ఒక్కడే అద్భుతంగా రాణిస్తున్నాడు. ఇప్పటికే 12.83 సగటుతో 30 వికెట్లు తీసుకున్నాడు. ఇప్పటి వరకు 44 టెస్టులు ఆడి 203 వికెట్లను తన అకౌంట్లో వేసుకున్నాడని చెప్పుకొచ్చాడు. కాగా, బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో చివరి టెస్ట్ సిరీస్ ఫలితాన్ని నిర్ణయిస్తుంది.. ఈ టెస్టు జనవరి 3 నుంచి సిడ్నీలో ప్రారంభం అవుతుంది.



## టెస్టులకు రిటైర్మెంట్‌పై రోహిత్ కీలక నిర్ణయం..

# అదే చివరి టెస్టా?

టెస్టుల్లో ఘోరంగా విఫలమవుతున్న టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ రిటైర్మెంట్ దిశగా అడుగులు వేస్తున్నాడు. జనవరి 3 నుంచి ఆస్ట్రేలియాతో సిడ్నీలో జరగనున్న చివరి టెస్టే రోహిత్ కెరీర్లో చివరి టెస్టు కానుందని తెలుస్తోంది. ఈ మేరకు రోహిత్ నిర్ణయం తీసుకున్నట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

రోహిత్‌తో పాటు కోహ్లీ కూడా టెస్టుల నుంచి రిటైర్మెంట్ ప్రకటించాలనే ఒత్తిడి పెరుగుతోంది.

గత కొన్నాళ్లుగా టెస్టుల్లో పేలవమైన ఫామ్తో సతమతమౌతున్న టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ సుదీర్ఘ ఫార్మాట్కు గుడ్బై చెప్పే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. స్వదేశంలో న్యూజిలాండ్తో జరిగిన మూడు టెస్టుల సిరీస్లో తీవ్రంగా నిరాశపర్చిన రోహిత్ శర్మ ప్రస్తుతం ఆస్ట్రేలియాలో జరుగుతున్న బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్లోనూ పేలవ ప్రదర్శన చేస్తున్నాడు.

బ్యాటర్గా, కెప్టెన్గా విఫలమవుతున్న రోహిత్ శర్మ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించాలనే డిమాండ్లు వస్తున్నాయి. ఈ మేరకు మెల్బోర్న్ టెస్టు ముగిసిన తర్వాత రోహిత్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సిడ్నీ వేదికగా ఆసీస్తో జరిగే ఐదో టెస్టు తర్వాత టెస్టు కెరీర్కు గుడ్ బై చెప్పాలని రోహిత్ డిసైడ్ అయినట్లు సమాచారం. ఈ మేరకు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి.

ఈ విషయం తెలుసుకున్న బీసీసీఐ పెద్దలు, సెలక్టర్లు రోహిత్‌తో మాట్లాడారని కానీ, రోహిత్ తన మనసు మార్చుకునే అవకాశం లేదని సమాచారం. ఒకవేళ అదృా ఎష్టం కలిసొచ్చి టీమ్‌ఇండియా డబ్ల్యూటీసీ ఫైనల్కు చేరితే ఆ మ్యాచ్ వరకు నిర్ణయాన్ని వాయిదా వేసుకోవాలని సెలక్టర్లు రోహిత్ను ఒప్పించే అవకాశం ఉంది. భారత్ ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్కు అర్హత సాధించకపోతే సిడ్నీలో కంగారులతో జరిగే ఐదో టెస్టు రోహిత్కు కెరీర్లో చివరి టెస్టు కానుంది.

సీనియర్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ జట్టు కోసం పరుగులు సాధించలేకపోతున్నారని సునీల్ గావస్కర్ వంటి మాజీ క్రికెటర్లు ఇప్పటికే విమర్శలు గుప్పిస్తున్నారు. కెప్టెన్సీలో సైతం రోహిత్ తీసుకున్న నిర్ణయాలు జట్టుకు ప్రతికూలంగా మారుతున్నాయి. బోర్డర్ గావస్కర్ ట్రోఫీ తొలిటెస్టులో బుమ్రా నేతృాఎత్వంలో విజయం సాధించిన టీమ్‌ఇండియా, రోహిత్ నాయకత్వ బాధ్యతలు చేపట్టగానే తిరోగమనంలో పయనిస్తోంది. సిరీస్లో 1-2తో వెనకబడింది. ఆస్ట్రేలియాతో ఆడిన మూడు టెస్టుల్లో 6 ఇన్నింగ్స్లు ఆడిన రోహిత్ శర్మ కేవలం 31 పరుగులే చేశాడు. అదే సమయంలో బుమ్రా ఈ సిరీస్లో 30 వికెట్లు తీసి అత్యధిక వికెట్లు తీసిన బౌలర్గా ఉండటం గమనార్హం.

మెల్బోర్న్ టెస్టులో ఓడి టీమ్‌ఇండియా డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలను మరింత సంక్లిష్టం చేసుకుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో భారత్ ఫైనల్కు చేరాలంటే ఎంతో అదృాఎష్టం కలిసి రావాలి. టీమ్‌ఇండియా ప్రపంచ ఛాంపియన్షిప్ ఫైనల్ రేసులో ఉండాలంటే ఆస్ట్రేలియాతో సిడ్నీలో జరిగే చివరి టెస్టులో తప్పక గెలవాలి. ఓడినా లేదా డ్రా చేసుకున్నా భారత్ రేసు నుంచి నిష్క్రమిస్తుంది.

సిడ్నీ టెస్టులో గెలిచినా భారత్ ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాలి. జనవరి ఆఖరిలో ఆస్ట్రేలియా, శ్రీలంక మధ్య రెండు టెస్టుల సిరీస్ జరగనుంది.

ఈ సిరీస్ను శ్రీలంక 2-0తో కైవసం చేసుకుంటేనే భారత్ ఫైనల్కు చేరుతుంది.

ఒక వేళ భారత్, ఆసీస్ మధ్య చివరి టెస్టు డ్రాగా ముగిసి శ్రీలంక 2-0తో కంగారులపై గెలిస్తే లంకేయులు తుది పోరుకు అర్హత సాధిస్తారు. భారత్తో ఒక టెస్టు, శ్రీలంకతో రెండు టెస్టులు ఆడాల్సి ఉన్న ఆస్ట్రేలియా ఈ మూడింటిలో ఒక్కటి గెలిచినా డబ్ల్యూటీసీ ఫైనల్కు చేరుకుంటుంది. ఇప్పటికే దక్షిణాఫ్రియా జట్టు డబ్ల్యూటీసీ ఫైనల్కు చేరుకుంది. జనవరి 3 నుంచి ఆసీస్, భారత్ మధ్య ఐదో టెస్టు ప్రారంభం కానుంది.

# విశ్వనాథన్ ఆనంద్ అనర్హుడు

## కార్ల్‌సన్ తీవ్ర విమర్శలు!



భారత చెస్ దిగ్గజం, ఫిడె ఉపాధ్యక్షుడు విశ్వనాథన్ ఆనంద్‌పై ప్రపంచ నంబర్‌వన్ మాగ్నస్ కార్ల్‌సన్ తీవ్ర విమర్శలు చేశాడు. ఆనంద్ ఫిడె పదవిలో ఉండడానికి అనర్హుడని పేర్కొన్నాడు. గేమ్ నిబంధనలకు విరుద్ధంగా జీన్స్ వేసుకురావడం, మార్చుకోవాలి సూచించినా వినకపోవడంతో.. కార్ల్‌సన్‌ను ప్రపంచ ర్యాపిడ్ ఛాంపియన్‌షిప్ నుంచి నిర్వాహకులు అర్ధంతరంగా తప్పించారు. అంతేకాదు జీన్స్ వేసుకున్నందుకు 200 అమెరికన్ డాలర్ల జరిమానా కూడా విధించారు.

ర్యాపిడ్ టోర్నీ సమయంలో విశ్వనాథన్ ఆనంద్ వ్యవహరించిన తీరును మాగ్నస్ కార్ల్‌సన్ తప్పుబట్టాడు. నాకు సంబంధించిన ఘటనలో ఫిడె నుంచి సరిగా వ్యవహరించలేకపోయారు. నేను టోర్నీ నుంచి వెళ్లిపోవాలనుకున్నా. అయితే ఫిడె అధ్యక్షుడు ఆర్కాడేతో మాట్లాడే వరకు ఎదురుచూడాలని మా నాన్న చెప్పారు. ఆనంద్‌తో సుదీర్ఘంగా చర్చలు జరిపినా.. ఫలితం లేకపోయింది. నిజానికి ఆర్బిటర్లకు ఎలాంటి పాత్ర లేదు. నేను నిజంగానే గేమ్ నిబంధనలను అతిక్రమించానా? అన్నది ఇక్కడ ప్రశ్న. సాధారణంగా టోర్నీలో జీన్స్‌ను అనుమతించరని చెప్పారు. సాధారణంగా అంటే.. మినహాయింపులు ఉంటాయనే కదా? అని కార్ల్‌సన్ పేర్కొన్నాడు. మరోవైపు ఈ వివాదం నేపథ్యంలో ఫిడె నిబంధనలను సడలించింది. జీన్స్ వేసుకున్నా క్రీడాకారులను టోర్నీలోకి అనుమతించేలా మార్పు చేసింది. దుస్తుల విషయంలో తాము కాస్త సరళంగా వ్యవహరించాలని భావించామని, ఇప్పటికీ అధికారిక డ్రెస్ కోడ్‌ను పాటించాల్సిందే అని ఫిడె అధిపతి ఆర్కాడీ ద్వోర్కోవిచ్ పేర్కొన్నాడు. ప్రపంచ బ్లిట్జ్ ఛాంపియన్‌షిప్‌లో ప్రపంచ నంబర్‌వన్ ఆటగాడు కార్ల్‌సన్ పాల్గొంటున్నాడని ఆయన స్పష్టం చేశాడు.

## హ్యాట్రిక్ సెంచరీలతో అదరగొడుతున్న

# ఐపీఎల్ అన్‌సోల్డ్ ప్లేయర్

- కర్ణాటక జట్టు కెప్టెన్ మయాంక్ అగర్వాల్
- విజయ్ హజారే ట్రోఫీలో హ్యాట్రిక్ సెంచరీలు..



విజయ్ హజారే ట్రోఫీలో కర్ణాటక జట్టు కెప్టెన్ మయాంక్ అగర్వాల్ అద్భుతమైన ఫామ్‌తో జట్టుకు విజయాలు అందిస్తున్నాడు. తాను మూడు వరుస మ్యాచ్‌ల్లో మూడు సెంచరీలు సాధించి సెలెక్టర్స్ దృాఎష్టిని ఆకర్షిస్తున్నాడు. టీమిండియాలో చోటు దక్కించుకునే క్రమంలో చాలా కష్టపడుతున్న ఈ ఆటగాడు, ఈ ట్రోఫీలో తన ప్రతిభను చాటుకుంటూ ముందుకెళ్తున్నాడు. హైదరాబాద్‌తో జరిగిన రౌండ్ మ్యాచ్‌లో మయాంక్ అగర్వాల్ 104 బంతుల్లో 124 పరుగులు చేసి సెంచరీ నమోదు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో 15 ఫోర్లు, రెండు సిక్సర్లతో అదరగొట్టాడు. ఇన్నింగ్స్ ప్రారంభంలో కాస్త జాగ్రత్తగా ఆడిన మయాంక్ ఆ తర్వాత వేగంగా పరుగులు సాధించాడు. దానితో కర్ణాటక జట్టు ఈ మ్యాచ్‌లో 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 320 పరుగులు చేసింది.

ఈ సెంచరీకి ముందు అరుణాచల్ ప్రదేశ్, పంజాబ్ జట్లతో జరిగిన మ్యాచ్‌ల్లోనూ మయాంక్ అగర్వాల్ చెలరేగిపోయాడు. అరుణాచల్ ప్రదేశ్‌పై కేవలం 45 బంతుల్లో అజేయంగా 100 పరుగులు చేయగా, పంజాబ్‌తో మ్యాచ్‌లో 127 బంతుల్లో అజేయంగా 139 పరుగులు సాధించాడు. టోర్నమెంట్ తొలి మ్యాచ్‌లోనూ 47 పరుగుల ఇన్నింగ్స్ ఆడిన మయాంక్, కర్ణాటక జట్టు కోసం మ్యాచ్ విన్నర్‌గా నిరూపించుకుంటున్నాడు. ఇన్ని పరుగులు చేస్తున్న ఐపీఎల్ 2025 మెగా వేలంలో మయాంక్ అగర్వాల్‌ను ఏ జట్టూ కొనుగోలు చేయలేదు. గత సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో భాగంగా ఉన్నప్పటికీ, కేవలం 4 మ్యాచ్‌లు ఆడే అవకాశం మాత్రమే లభించింది. ఆ తర్వాత అతడిని విడుదల చేయాలని హైదరాబాద్ జట్టు నిర్ణయించింది. ఈసారి మెగా వేలంలో కోటి రూపాయల బేస్ ధరతో పాల్గొన్నప్పటికీ, మయాంక్‌ను ఏ జట్టు కొనుగోలు చేసింది. ఐపీఎల్‌లో తనను ఏ జట్టు కొనుగోలు చేయనప్పటికీ, మయాంక్ అగర్వాల్ మాత్రం విజయ్ హజారే ట్రోఫీలో తన అద్భుత బ్యాటింగ్‌తో జట్టుకు విజయాలు అందిస్తూ దక్కని గుర్తింపు కోసం పోరాడుతున్నాడు. ఈ ఫామ్ కొనసాగిస్తే మళ్లీ టీమిండియాలో చోటు సంపాదించే అవకాశం కల్పించుకోవచ్చని ఆశిస్తున్నాడు.

## ఇంగ్లాండ్‌తో వన్డేలు, టీ20లు..

# బుమ్రాకు విశ్రాంతి!




టీమ్‌ఇండియా ప్రస్తుతం బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్ కోసం ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. జనవరి 3 నుంచి సిడ్నీలో ఐదో (చివరి) టెస్టు ప్రారంభంకానుంది. ఈ మ్యాచ్ కాగానే టీమ్‌ఇండియా స్వదేశానికి పయనం కానుంది. ఈ క్రమంలోనే కొత్త ఏడాదిలో ఇంగ్లాండ్ జట్టు భారత పర్యటనకు రానుంది. భారత్‌తో ఐదు టీ20లు, మూడు వన్డేలు ఆడనుంది. ఈ రెండు సిరీస్‌ల్లో టీమ్‌ఇండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇచ్చే అవకాశముంది. ఇంగ్లాండ్ వన్డే సిరీస్ ముగిసిన వారానికే కీలకమైన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ మొదలవనుంది. దీన్ని దృాఎష్టిలో ఉంచుకునే బుమ్రాకు రెస్ట్ ఇవ్వనున్నారని సమాచారం. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు విశ్రాంతి ఇవ్వాలా? వద్దా అనే విషయంపై సెలక్షన్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు లయను అందుకోవడానికి వన్డే సిరీస్‌లో ఆడాలని రోహిత్, కోహ్లీ ఆసక్తితో ఉన్నట్లు తెలుస్తోంది.

ఈ మధ్య బుమ్రాపై పనిభారం ఎక్కువవుతోంది. మెల్‌బోర్న్ టెస్టులో ఏకంగా 53.2 ఓవర్లు బౌలింగ్ చేశాడు. జనవరి 3 నుంచి ఆసీస్, భారత్ మధ్య సిడ్నీలో ఐదో ప్రారంభం కానుంది. ఈ టెస్టులో ఆడితే బుమ్రా నాలుగు నెలల వ్యవధిలో 10 టెస్టులు పూర్తి చేసుకుంటాడు. ఈ ఆసీస్ పర్యటనలో ఇప్పటివరకు 141.2 ఓవర్లు బౌలింగ్ చేసి 30 వికెట్లు పడగొట్టాడు. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకోని ఇంగ్లాండ్ పరిమిత ఓవర్ల సిరీస్‌లలో బుమ్రాకు రెస్ట్ ఇవ్వాలని టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్ యోచిస్తోంది.

భారత్, ఇంగ్లాండ్ ఐదు టీ20ల సిరీస్ షెడ్యూల్

జనవరి 22 – తొలి టీ20 (కోల్‌కతా)
జనవరి 25 – రెండో టీ20 చెన్నైలో
జనవరి 28 – మూడో టీ20 (రాజ్‌కోట్)
జనవరి 31 – నాలుగో టీ20 (పుణె)
ఫిబ్రవరి 2 – ఐదో టీ20 (ముంబయి)

వన్డే సిరీస్ షెడ్యూల్

ఫిబ్రవరి 6 – తొలి వన్డే (నాగ్‌పూర్)
ఫిబ్రవరి 9 – రెండో వన్డే (కటక్)
ఫిబ్రవరి 12 – మూడో వన్డే (అహ్మదాబాద్)

# వాళ్లు సోషల్ మీడియా ఆర్మీలు

## సీవీ ఆనంద్ కామెంట్స్..




హైదరాబాద్: ఇటీవల టెస్టుల్లో టీమ్‌ఇండియా పేలవ ప్రదర్శన చేస్తున్న సంగతి తెలిసిందే. స్వదేశంలో కివీస్ చేతిలో వైట్‌వాష్‌కు గురైన భారత జట్టు.. ప్రస్తుతం ఆస్ట్రేలియాలో జరుగుతున్న బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్‌లోనూ విఫలమవుతోంది. తొలి టెస్టులో మినహా తర్వాత జరిగిన మ్యాచ్‌ల్లో నిరాశే ఎదురైంది. నాలుగు టెస్టులు ముగిసేసరికి 2-1తో వెనకబడి ఉంది. బ్యాటింగ్‌లో విఫలమవడం, ముఖ్యంగా టాపార్డర్‌లోని స్టార్ ఆటగాళ్లు నిరాశపరుస్తుండటం టీమ్‌ఇండియాను దెబ్బతీస్తోంది. ఈనేపథ్యంలో భారత జట్టు పేలవ ప్రదర్శన చేయడంపై మీ అభిప్రాయం తెలుసుకోవాలని ఉందని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్‌ను ట్విటర్ (ఎక్స్)లో నెటిజన్లు అడిగారు. దీనికి ఆయన సమాధానాలు ఇచ్చారు. ప్రత్యర్థి జట్టు 11 మందితో ఆడుతుంటే భారత జట్టు కేవలం 9 మందితోనే ఆడుతుందని వ్యంగ్యంగా అన్నారు.

ప్రత్యర్థి జట్టు 11 మందితో ఆడితే భారత్ కేవలం 9 మంది ఆటగాళ్లతో ఎలా పోటీపడుతుంది!!అగ్రశ్రేణి జట్ల చేతిలో దారుణంగా ఓడుతున్నాం. ఈ విషయాన్ని జీర్ణించుకోవడం చాలా కష్టం. గత ఆస్ట్రేలియా పర్యటనలో స్టార్ ఆటగాళ్లు లేకుండా టీమ్‌ఇండియా చాలా బాగా ఆడింది, గెలిచింది! ఇద్దరు అగ్రశ్రేణి ఆటగాళ్లు.. నేను పేరు పెట్టడం మానేస్తాను ఎందుకంటే వారి సోషల్ మీడియా ఆర్మీలు నన్ను పిచ్చిగా ట్రోల్ చేస్తాయి. వారికేదో అత్యవసరమైన పని ఉన్నట్లు ఇలా వెళ్లి అలా హడావుడిగా వచ్చారు. స్టార్ ఆటగాళ్లంటే అవసరమైనప్పుడు మంచి ప్రదర్శన చేసి అభిమానుల్లో తమ ఆదరణ ఏమాత్రం తగ్గకుండా చూసుకోవాలి అని ఓ నెటిజన్‌కు సీవీ ఆనంద్ రిప్లై ఇచ్చారు.

భారత జట్టు ఎదుర్కొంటున్న పరాభవాలను చూసి నేను మౌనంగా ఉండిపోయాను. టీమ్‌ఇండియా చాలాకాలంగా కేవలం 9 మంది ఆటగాళ్లతోనే ఆడుతోంది. క్రికెట్‌కు ఎంతగానో ఆదరణ ఉన్న దేశం ఈ భారాన్ని మోయడం న్యాయమా? ఆ స్టార్ ఆటగాళ్ల సోషల్ మీడియా ఆర్మీలు ఎవరైనా తమకు వ్యతిరేకంగా ఏదైనా మాట్లాడినప్పుడల్లా నిర్దాక్షిణ్యంగా దాడి చేస్తాయి !! అని సీవీ ఆనంద్ మరో నెటిజన్‌కు సమాధానమిచ్చారు.

# ఘనంగా 16వ ఈశా గ్రామోత్సవం



భారతదేశపు అతిపెద్ద గ్రామీణ క్రీడోత్సవం అయిన ఈశా గ్రామోత్సవం యొక్క 16వ ఎడిషన్, కోయంబత్తూరులోని ఈశా యోగ కేంద్రంలో ఆదియోగి ఎదుట డిసెంబర్ 29, 2024న అద్భుతంగా ముగిసింది. ఈశా గ్రామోత్సవం అనేది రెండు నెలల పాటు సాగే క్రీడల మహోత్సవం. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళలోని గ్రామాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలోని పలు గ్రామాల్లో నిర్వహించబడింది. 1ఇక ఈ ముగింపు వేడుకలో సద్గురు మాట్లాడుతూ, ఈ ఉత్సవాన్ని మరింత విస్తృాఎతం చేయాలనే ఆలోచనను పెంచుకున్నారు. ఆ ఆలోచనను వేదికగా ఇలా వెల్లడించారు, ఈశా గ్రామోత్సవం భారతదేశపు గ్రామీణ స్ఫూర్తిని పెంపొందించే ప్రయత్నం. చిన్న ఈవెంట్గా మొదలై, నేడు ఐదు రాష్ట్రాలు మరియు ఒక కేంద్రపాలిత ప్రాంతానికి విస్తరించి, మొత్తం లక్షకు పైగా ఆటగాళ్లు, ప్రేక్షకులు మరియు నిర్వాహకులు పాల్గొన్నారు. అయితే ఇది చాలదు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఇది జరగాలని మా ఆకాంక్ష. అని అన్నారు.

క్రికెట్ దిగ్గజం వీరేంద్ర సెహ్వాగ్ సద్గురు ఆలోచనను, ఈ పండుగ లక్షలాది మందికి అందిస్తున్న ఆనందాన్ని కొనియాడారు. డెబ్బై ఐదేళ్ల అమ్మ స్కూలు పిల్లల్లా ఉత్సాహంగా ఆడటం చూస్తుంటే మనసు పులకించింది. వయసు, కులం, నేపథ్యం అనే తేడాలన్నీ పక్కనపెట్టి, మీరంతా ఆడిన తీరు, మీ ఉత్సాహం, జోష్ నిజంగా స్ఫూర్తిదాయకం. అని అన్నారు. తన సరదా శైలికి పేరుపొందిన ఈ దిగ్గజ క్రికెటర్, అక్కలు ఉత్సాహంగా త్రోబాల్ ఆడే తీరుని చూసి నేను హక్కా బక్కా (ఆశ్చర్యపోయానన్నారు) అయిపోయాను అని చమత్కారంగా అన్నారు. అందరూ ఊహించినట్లుగానే, పురుషుల వాలీబాల్, మహిళల త్రోబాల్ ఫైనల్స్ పోటాపోటీగా సాగాయి. ఈ రెండింటిలో కర్ణాటక, తమిళనాడు జట్లు విజేతలుగా నిలిచాయి. దివ్యాంగుల మధ్య జరిగిన పోటీలు కూడా అంతే ఉత్సాహభరితంగా సాగి, ఈ ఉత్సవం అందరినీ సమానంగా ఆహ్వానిస్తుందనే విషయాన్ని మరోసారి నిరూపించాయి.

మొత్తం యాభై రెండు లక్షల ప్రైజ్మనీలో భాగంగా, విజేత జట్లకు ఐదు లక్షల రూపాయలు అందజేయడంతో ఈ ఉత్సవం ఘనంగా ముగిసింది. 16వ ఈశా గ్రామోత్సవం 162 గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించబడింది. 43,000 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో 10,000 మందికి పైగా గ్రామీణ మహిళలు చాలామంది గృాఎహిణులు వాలీబాల్ మరియు త్రోబాల్ పోటీపడ్డారు. 2004లో సద్గురు ప్రారంభించిన ఈశా గ్రామోత్సవం, గ్రామీణ సమాజంలో క్రీడా స్ఫూర్తిని మరియు ఆటపాటల సంతోషాన్ని తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఉత్సవం ప్రత్యేకత ఏమిటంటే ప్రొఫెషనల్ క్రీడాకారులను పక్కన పెట్టి, కూలీలు, మత్స్యకారులు, గృాఎహిణులు వంటి సామాన్య పల్లె ప్రజలకు వేదిక కల్పిస్తుంది. దీని ద్వారా వారు రోజువారీ జీవితం నుండి కాసేపు దూరంగా, క్రీడల ద్వారా వచ్చే ఆనందాన్ని, ఐకమత్యాన్ని అనుభవించే అవకాశం పొందుతారు..





# ఆస్పత్రిలో స్టెప్పులేసిన వినోద్ కాంబ్లీ..



టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ ఇటీవల తీవ్ర అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన సంగతి తెలిసిందే. మూత్ర ఇన్‌ఫెక్షన్, ఇతర సమస్యలతో ఠాణే ఆసుపత్రిలో చేరాడు. వైద్య పరీక్షలు నిర్వహించగా అతని మెదడులో రక్తం గడ్డ కట్టినట్లు వైద్యులు గుర్తించారు. ప్రస్తుతం కాంబ్లీ కోలుకుంటున్నాడు. తాజాగా అతను ఆసుపత్రి సిబ్బందితో కలిసి పాటలు పాడుతూ డ్యాన్స్ చేశాడు. చక్ దే ఇండియా పాటకు హుషారుగా స్టెప్పులేశాడు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరోవైపు, కాంబ్లీ ఆరోగ్య పరిస్థితి మెరుగవుతోందని వైద్యులు సోమవారం తెలిపారు.



# 'యాంటీ డ్రగ్ అవేర్ నెస్ ప్రోగ్రామ్' కు సపోర్ట్ గా ముందుకొచ్చిన రెబెల్ స్టార్

సమాజ హితం కోరే ఏ కార్యక్రమానికైనా తన వంతు సపోర్ట్ అందించేందుకు ఎప్పుడూ ముందుంటారు రెబెల్ స్టార్ ప్రభాస్. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన యాంటీ డ్రగ్ అవేర్ నెస్ కార్యక్రమానికి తన మద్దతు ప్రకటించారు ప్రభాస్. ఈ కార్యక్రమాన్ని సపోర్ట్ చేస్తూ డ్రగ్స్ వద్దు అనే సందేశాన్ని అందించారు ప్రభాస్. తన మెసేజ్ తో కూడిన వీడియోను ఆయన రిలీజ్ చేశారు. ఈ వీడియోలో ప్రభాస్ స్పందిస్తూ - లైఫ్ లో మనకు బోలెడన్ని ఎంజాయ్ మెంట్స్ ఉన్నాయి. కావాల్సినంత ఎంటర్ టైన్ మెంట్ ఉంది. మనల్ని ప్రేమించే మనషులు, మన కోసం బతికే మన వాళ్లు ఉన్నప్పుడు ఈ డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్. డ్రగ్స్ ను ఈ రోజు నుంచే వదిలేయండి. మీకు తెలిసిన ఎవరైనా డ్రగ్స్ కు బానిసలు అయితే టోల్ ఫ్రీ నెంబర్ 8712671111 కు కాల్ చేయండి. వారు పూర్తిగా కోలుకునే విధంగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. అని చెప్పారు.

## సూర్య సినిమా

# నిర్మాతలను నిండా ముంచాయి

● కోట్లు ముంచిన ఐదు సినిమాలు ● డిజాస్టర్?గా నిలిచిన 11 సినిమాలు

**సౌత్ ఇండస్ట్రీ నేషనల్ నుంచి ఇంటర్నేషనల్ స్థాయికి చేరింది. ఇప్పుడు ప్రపంచం మొత్తం మన సౌత్ సినిమా ఇండస్ట్రీ గురించి మాట్లాడుకుంటుంది. అలాంటి ఇండస్ట్రీలో ఈ ఏడాది టాలీవుడ్ లో ఎన్నో రికార్డులు వచ్చాయి. అలాగే కొన్ని సినిమాలు భారీ డిజాస్టర్ అయ్యి నిర్మాతలకు కన్నీళ్లు తెప్పించాయి. అలా డిజాస్టర్ అయిన సినిమాలు నిర్మాతలు కన్నీళ్లే మిగిలించాయి. ఈ ఏడాదిలో ఐదుగురు నిర్మాతలు మాత్రం భారీ అంచనాలతో ఊహించి.. తెరకెక్కించిన సినిమాలు బాక్సాఫీస్? ముందు బొక్కబోర్లా పడ్డాయి.**

**మిస్టర్ బచ్చన్ :**హరీష్ శంకర్ - రవితేజ కాంబినేషన్‌లో తెరకెక్కిన ఈ రీమిక్స్ సినిమా ఎంత మిస్‌ఫైర్ అయిందో అందరికీ తెలిసిందే. తొలి ఆట నుంచి ఈ సినిమా డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. స్లో నెరేషన్ రన్ టైం ఎక్కువ కావటం .. సినిమాలో ఏ మాత్రం మజా లేకపోవడంతో ప్రేక్షకులను ఆకట్టుకోలేదు. ఈ సినిమాకు రు. 50 కోట్ల నష్టాలు వచ్చాయి.

**డబుల్ ఇస్మార్ట్ :** పూరి జగన్నాథ్ - రామ్ కాంబినేషన్ లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాకు సీక్వెల్ గా వచ్చిన ఈ సినిమా భారీ అంచనాల మధ్య రిలీజ్ అయ్యి బాక్సాఫీస్ దగ్గర చతికిల పడింది. ఈ సినిమాను పూరి జగన్నాథ్ సొంత బ్యానర్‌లో 90 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కించారు. వరల్డ్ వైడ్గా ఈ సినిమాకు కేవలం 20 కోట్ల గ్రాస్ కలెక్షన్లు మాత్రమే వచ్చాయి. ఓవరాల్‌గా రు. 70 కోట్లకు పైగా భారీ నష్టాలు ఈ సినిమాకు వచ్చాయి.







**ఫ్యామిలీ స్టార్ :** విజయ్ దేవరకొండ - డైరెక్టర్ పరుశురాం కాంబినేషన్లో గీతగోవిందం కాంబినేషన్లో వచ్చిన ఈ సినిమా దిల్ రాజు నిర్మించారు. దిల్ రాజు ఈ సినిమాను 50 కోట్ల బడ్జెట్తో నిర్మిస్తే కేవలం 23 కోట్ల వసూల్లో రాబట్టి 30 కోట్లకు పైగా నష్టాలు తెచ్చిపెట్టింది.

**మట్కా :** డైరెక్టర్ కరుణ్ కుమార్ - వరుణ్ తేజ్ కాంబినేషన్లో వచ్చిన ఈ సినిమా 50 కోట్ల బడ్జెట్ తో తీస్తే కేవలం మూడు కోట్ల గ్రాస్ రాబట్టి ఈ ఏడాదిలోనే అత్యంత భారీ డిజాస్టర్ గా సినిమాగా నిలిచింది.

**సైంధవ్ :**విక్టరీ వెంకటేష్ - శైలేష్ కొలను కాంబినేషన్లో వచ్చిన ఈ సినిమా ఈ ఏడాది టాప్ ఫైవ్ డిజాస్టర్ సినిమాలలో ఒకటిగా నిలిచింది. ఈ సినిమాకు 20 కోట్ల వరకు నష్టాలు వచ్చాయి. ఇక, కానీ అంచనాలను తలకిందులు చేస్తూ.. సూర్యా కంగువ, వరుణ్ తేజ్ మట్కా సినిమాలు.. రెండు కూడా డిజాస్టర్స్ డిజాస్టర్ టాక్స్ అందుకున్నాయి. సూర్య కంగువ చిత్రం ఎన్నో అంచనాల మధ్య విడుదల కాగా.. అసలు అర్థం కాని కథతో దర్శకుడు ప్రేక్షకులను తెగ ఇబ్బంది పెట్టారంటూ మొదటి షో నుంచే నెగటివ్ టాక్ తెచ్చుకునింది. మరోపక్క వరుణ్ మట్కా చిత్రం పై మెగా అభిమానులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.









ఈ హీరో వరస క్లాపులతో సతమతమవుతూ.. ఉండటంతో ఈసారైనా సరైన విజయం వస్తుంది అని ఎదురు చూశాడు అయితే మట్కా చిత్రం మరింత డిజాస్టర్ వైపు పరుగులు తీసేతట్టు కనిపిస్తోంది. ఈ చిత్రం మెగా డిజాస్టర్ అంటూ ఇకనైనా వరుణ్ కథల గురించి శ్రద్ధ తీసుకుంటే.. బాగుంటుంది అంటూ సినిమా చూసినవారు అంటున్నారు.

**డిజాస్టర్? టాప్? టెన్? సినిమాలు..!** 2024 సంవత్సరం టాలీవుడ్ కు మిశ్రమ ఫలితాలను అందించింది. ఎన్ని హిట్లు ఉన్నాయో, అంతకుమించి ఫ్లాపులు ఎదుర్కోవాల్సి వచ్చింది. కొన్ని సినిమాలు ఎవరూ ఊహించని వసూళ్లతో బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్‌గా నిలిస్తే, మరికొన్ని చిత్రాలు డిజాస్టర్లుగా మారాయి. భారీ అంచనాలతో వచ్చిన చాలా సినిమాలు ఈ ఏడాది తీవ్ర నిరాశ పరిచాయి. నాన్ థియేట్రికల్ రైట్స్‌తో నిర్మాతలు సేఫ్ అయ్యారేమో కానీ, థియేటర్లలో మాత్రం ఆశించిన స్థాయిలో పర్ఫార్మ్ చేయలేకపోయాయి. థియేట్రికల్ రెవెన్యూ పరంగా బిగ్గెస్ట్ డిజాస్టర్లుగా 10 సినిమాలు మారాయి.

**సైంధవ్:** విక్టరీవెంకటేశ్ ఈ సంవత్సరం 'సైంధవ్' సినిమాతో తన కెరీర్‌లోనే అతి పెద్ద పరాజయాన్ని చవిచూశారు. నిహారిక ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌లో శైలేష్ కొలను డైరెక్షన్‌లో వచ్చిన ఈ క్రైమ్ థ్రిల్లర్.. సంక్రాంతి సీజన్‌లో రిలీజైంది. తొలి రోజే మిక్స్డ్ టాక్ తెచ్చుకుంది. మాములుగా వెంకీ సినిమాలకు ఫ్యామిలీ ఆడియన్స్‌లో మంచి ఆదరణ ఉంటుంది. కానీ ఇది యాక్షన్ మూవీ కావడంతో ఆ సెక్షన్ ఆడి యన్స్ దూరమయ్యారు. దీంతో మినిమమ్ ఓపెనింగ్స్ కూడా రాబట్టలేకపోయింది.

**ఈగల్:** మాస్ మహారాజా రవితేజ ఫిబ్రవరి నెలలో 'ఈగల్' సినిమాతో తీవ్ర నిరాశ పరిచారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం.. బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్‌గా ముగిసింది. పీపుల్ మీడి యా ఫ్యాక్టరీ బ్యానర్‌లో అధిక బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని రూపొందించారు. కానీ థియేటర్లలో ఆశించిన వసూళ్లు రాబట్టలేకపోయింది. ఫస్ట్ వీకెండ్ లో పర్వాలేదనిపించినా, ఆ తర్వాత నిలబడలేకపో యింది.

**ఆపరేషన్ వాలెంటైన్:** మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన పాన్ ఇండియన్ మూవీ 'ఆపరే షన్ వాలెంటైన్' ఘోర పరాజయం చవిచూ సింది. శక్తి ప్రతాప్ సింగ్ డైరెక్ట్ చేసిన ఈ సినిమాని సోనీ పిక్చర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిం చింది. 2019 బాలాకోట్ ఎయిర్ స్ట్రైక్స్ ఆధారంగా ఈ సినిమా తీశారు. మార్చి మొదటి వారంలో వచ్చిన ఈ చిత్రం ఆడియన్స్ ను ఏమాత్రం ఆకట్టుకోలేకపోయింది. దీంతో డిజాస్టర్ రిజల్ట్ ను అందుకోవాల్సి వచ్చింది.

**భీమా:** చాలా ఏళ్లుగా బ్లాక్ బస్టర్ హిట్టు కోసం ప్రయత్నిస్తున్న మ్యాచో స్టార్ గోపీచంద్ కు ఈ ఏడాది కూడా నిరాశ ఎదురైంది. ఆయన నటించిన 'భీమా' మూవీ బాక్సాఫీస్ పెయిల్యూర్‌గా మారింది. హర్ష దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌లో రూపొందించారు. మహాశివ రాత్రి స్పెషల్‌గా మార్చి రెండో వారంలో థియేటర్లలోకి వచ్చింది. మొదటి రోజు ఓ మోస్తరు వసూళ్లనే రాబట్టింది కానీ, చివరకు లాస్ ప్రాజెక్ట్ గానే మిగిలిపోయింది.

**ది ఫ్యామిలీ స్టార్:** రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటించిన 'ది ఫ్యామిలీ స్టార్' మూవీ సైతం డిజప్పాయింట్ చేసింది. పేరులో ఫ్యామిలీ ఉంది కానీ, థియేటర్లకు మాత్రం ఫ్యామిలీ ఆడియన్స్ పెద్దగా రాలేదు. పరశురామ్ తెరకెక్కించిన ఈ చిత్రానికి దిల్ రాజు నిర్మాతగా వ్యవహరించారు. భారీ అంచనాల నడుమ ఏప్రిల్ ఫస్ట్ వీక్‌లో రిలీజ్ అయింది. మంచి ఓపెనింగ్స్ వచ్చాయని మేకర్స్ పోస్టర్లు వదిలారు కానీ, ట్రేడ్ వర్గాలు మాత్రం ఫైనల్‌గా బాక్సాఫీస్ ఫెయిల్యూర్ అని డిసైడ్ చేశాయి.

**బడ్డీ:**చాలా కాలంగా సరైన సక్సెస్ కోసం కష్టపడుతున్న అల్లు శిరీష్‌కు ఈ ఏడాది 'బడ్డీ' లాంటి పరాజయం ఎదురైంది. శామ్ ఆంటోన్ దర్శకత్వం వహించిన ఈ ఫాంటసీ యాక్షన్ మూవీని కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. తమిళ్‌లో హిట్టయిన 'టెడ్డీ' మూవీకి అడాప్షన్ ఇది. కానీ థియేటర్లో ఈ సినిమా జనాలు పెద్దగా చూడలేదు. దీంతో అల్లువారబ్బాయి ఖాతాలో మరో ఫ్లాప్ పడింది.

**డబుల్ ఇస్మార్ట్:** ఉస్తాద్ రామ్ పోతినేని 'డబుల్ ఇస్మార్ట్' సినిమాతో డబుల్ డిజాస్టర్ అందుకున్నారు. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో 'ఇస్మార్ట్ శంకర్' సీక్వెల్‌గా ఈ సినిమా తెరకెక్కింది. ఛార్మీ, పూరీ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రాన్ని హనుమాన్ నిర్మాత భారీ రేటుకి కొనుగోలు చేశారు. అయితే పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా రిలీజైన ఈ మూవీ.. దారుణ పరాజయం పాలైంది. పూర్ రైటింగ్, ఔట్ డేటెడ్ టేకింగ్ అంటూ పూరీని ట్రోల్ చేయడానికి అవకాశం కల్పించింది.

**మిస్టర్ బచ్చన్:**ఈ ఏడాది మాస్ రాజా రవితేజ అకౌంట్ లో పడిన మరో డిజాస్టర్ 'మిస్టర్ బచ్చన్'. హరీష్ శంకర్ దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై ఈ మూవీ తెరకెక్కింది. ఇది హిందీలో హిట్టయిన రైడ్ సినిమాకి రీమేక్. కానీ హరీశ్ తనదైన శైలిలో చాలా మార్పులు చేర్పులు చేశారు. కానీ ఇవేవీ ప్రేక్షకులను అలరించలేదు. దీంతో బాక్సాఫీస్ వద్ద ఘోర పరాజయంగా మిగిలిపోయింది. హరీష్ ఈ సినిమా తర్వాత సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్ చేయబడ్డాడు.

**అప్పుడో ఇప్పుడో ఎప్పుడో:**నిఖిల్ సిద్దార్థ కెరీర్‌లో ఈ ఏడాది ఓ ఫ్లాప్ పడింది. సుధీర్ వర్మ దర్శకత్వంలో శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్ లో రూపొందిన 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమా ఎలాంటి చడీచప్పుడు లేకుండా విడుదలై, బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా మారింది. నిజానికి ఈ సినిమా అప్పుడెప్పుడో రిలీజ్ కావాల్సింది. ఓటీటీ డీల్ కారణంగా సడన్ గా థియేటర్లలోకి తీసుకురావాల్సి వచ్చింది. దీనికి ఆడియన్స్ నుంచి నెగిటివ్ రెస్పాన్స్ వచ్చింది.

**మనమే:** శర్వానంద్ హిట్ కొట్టి చాలా కాలమే అవుతోంది. శర్వాకి సరైన సాలిడ్ హిట్ ఒకటి రావడం లేదు. అలాంటి శర్వా.. బ్యాడ్ ఫేజ్‌లో ఉన్న కృతి శెట్టితో కలిసి మనమే అనే చిత్రాన్ని చేశాడు. మరి ఈ చిత్రం జూన్ 7న థియేటర్లోకి వచ్చింది. ఈ సినిమా రిలీజకు ముందు మంచి బజ్ క్రియేట్ చేసింది. కానీ చివరకు ఇది బోరింగ్ ఫీస్ట్‌గా మిగిలిపోయింది. లండన్‌లోని అందమైన లొకేషన్లలో మనమే పూర్తిగా షూట్ చేసారు ఫ్యామిలీ ఎమోషన్స్.. బిడ్డల కోసం తల్లిదండ్రులు పడే ఆరాటం.. అనే కాన్సెప్ట్‌లను తీసుకుని ఈ కథను దర్శకుడు రాసుకున్నట్టుగా కనిపిస్తోంది.. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహించిన మనమే చిత్రంలో కృతి శెట్టి హీరోయిన్.

**మట్కా:** మెగా హీరో వరుణ్ తేజ్ కి 'మట్కా' రూపంలో మరో డిజాస్టర్ పడింది. వాస్తవ సంఘటన ఆధారంగా డైరెక్టర్ కరుణ కుమార్ ఈ పీరియడ్ యాక్షన్ డ్రామాని తెరకెక్కించారు. వైరా ఎంటర్‌టైన్మెంట్స్, బ్యానర్స్‌లో రూపొందించారు. ఇది వరుణ్ కెరీర్ లోనే భారీ బడ్జెట్ సినిమా. అయితే మినిమం ఓపెనింగ్స్ సాధించడంలో విఫలమైంది. దీంతో వరుణ్ తేజ్ అతి పెద్ద డిజాస్టర్‌గా నిలిచింది.

## 'పోకిరి' నుంచి నా గుండె జారిపోయిందే సాంగ్



వరుణ్ రాజ్ స్వీయ నిర్మాణంలో, ఆయన హీరోగా నటిస్తున్న సినిమా పోకిరి. ఈ సినిమా లో మమతా హీరోయిన్ కాగా, వికాస్ దర్శకులు. వరుణ్ రాజ్ పుట్టిన రోజు సందర్భంగా, ఈ సినిమాలో నుంచి మొదటి పాటని విడుదల చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిత్ర యూనిట్ సినిమా గురించి విశేషాలు పంచుకున్నారు. డైరెక్టర్ వికాస్ మాట్లాడుతూ, "మేము స్టోరీ లైన్ రాసుకున్నప్పటి నుంచి పోకిరి అనే టైటిల్ అనుకున్నాం. వేరే టైటిల్స్ పెడదాం అనుకున్నా పోకిరి నే సెట్ అవుతుందని ఈ టైటిల్ సెట్ చేసుకున్నాం. కథ రాసుకున్నప్పటి నుంచి ఈ సినిమా మీద చాలా కేర్ తీసుకున్నాం. ఈ సినిమా బాగా హిట్ అవుతుందని నమ్ముతున్నాం" అన్నారు. హీరో మరియు నిర్మాత వరుణ్ రాజ్ మాట్లాడుతూ, "ఈ సినిమా తో గట్టిగా హిట్ కొడతాం. ఈ సినిమా హిట్ అవుతుందని మాకు కాన్ఫిడెన్స్ ఉంది. నేను పవన్ కళ్యాణ్ గారి అభిమానిని. నేను చిరంజీవికి మహేష్ బాబు గారికి కూడా అంతే అభిమానిని అన్నారు.

## 'భైరవం' ఫస్ట్ సింగిల్



బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ మోస్ట్ ఎవైటెడ్ క్రేజీ ప్రాజెక్ట్ 'భైరవం'. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై కెకె రాధామోహన్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడా సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన లీడ్ యాక్టర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్స్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఇప్పుడు మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్ ని కి స్టార్ట్ చేస్తున్నారు. హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పుట్టిన రోజు సందర్భంగా భైరవం ఫస్ట్ సింగిల్ ఓ వెన్నెల సాంగ్ జనవరి 3న రిలీజ్ చేస్తున్నారు. సాంగ్ ఎనౌన్స్ మెంట్ పోస్టర్ లో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ రగ్గడ్ అండ్ మ్యాసీ అవతార్‌లో కనిపించడం అదిరిపోయింది. అదితి శంకర్ పల్లెటూరి అమ్మాయిగా ఆకట్టుకున్నారు.

## రిలీజ్‌కు సిద్ధమైన 'బ్రహ్మాండ'

మమత సమర్పించు చిత్రం 'బ్రహ్మాండ' చిత్ర సహనిర్మాత శ్రీమతి దాసరి మమత మాట్లాడుతూ పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఫైనల్ మిక్సింగ్ జరుపుకుంటుంది. త్వరలోనే ఆడియోను రిలీజ్ చేస్తామని చెప్పారు. నిర్మాత దాసరి సురేష్ మాట్లాడుతూ స్క్రిప్ట్ దశలో మేము అనుకున్నది అనుకున్నట్టుగా.. అంతకుమించి చిత్రీకరించాడు మా దర్శకుడు రాంబాబు ఇప్పటి వరకు ఎవరు చూడని చత్తీస్గఢ్, కర్నాటక లొకేషన్‌లలో సినిమాను చిత్రీకరించాం ముఖ్యంగా ఆమని గారు బలగం జయరాం, కొమురక్క సహకారం మేము మరవలేము అని చెప్పారు. ఆడియో రిలీజ్ అవ్వగానే సినిమా విడుదల చేస్తామని అన్నారు. చిత్ర దర్శకుడు రాంబాబు మాట్లాడుతూ తెలుగు సినిమా చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా ఒగ్గు కళాకారుల నేపథ్యంలో వారి సంస్కృతి సాంప్రదాయా



లకు పెద్దపీట వేస్తున్న చిత్రం ఇది. ఒగ్గు కథ తెలంగాణ జాన పద కళా రూపం. ఒగ్గు అంటే శివుని చేతిలోని ఢమరుకం అని అర్థం. ఈ పదం కేవలం తెలంగాణ ప్రాంతం లోనే వినిపిస్తుంది. ఇది అచ్చమైన దేశీపదం.

## కన్నప్పలో ప్రీతి ముఖుంధన్



డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి ప్రతి సోమవారం ఒక అప్‌డేట్ వస్తుందని ప్రకటించిన సంగతి తెలిసిందే. చెప్పినట్టుగానే ఈ భారీ ప్రాజెక్టు నుంచి ప్రతీ సోమవారం ఓ కీలక అప్‌డేట్ వదులుతున్నారు. సినిమా లోని విభిన్న పాత్రలను పోషించిన దిగ్గజ నటీనటుల పోస్టర్లను రిలీజ్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి మోహన్‌బాబు, మోహన్‌లాల్, మధుబాల, శరత్‌కుమార్, దేవరాజ్ వంటి వారు పోషించిన పాత్రల పోస్టర్స్ రిలీజ్ చేసి అంచనాలు పెంచిన కన్నప్ప టీం.. తాజాగా మరో బ్యూటిఫుల్ పోస్టర్ వదిలింది. ఈ సినిమాలో హీరోయిన్ ప్రీతి ముఖుం ధన్ రోల్ ఎలా ఉండ బోతుందో తెలుపుతూ తాజాగా బ్యూటిఫుల్ పోస్టర్ రిలీజ్ చేశారు. కన్నప్పలో ఆమె నెమలిగా కనిపించ బోతుంది. అందంలో సహజం, తెగిం పులో సాహసం, ప్రేమలో అసాధార ణం, భక్తిలో పారవశ్యం, కన్నప్పను సర్వస్వం, చెంచు యువ రాణి నెమలి అంటూ తాజాగా వదిలిన ఈ పోస్టర్‌పై రాసిన పదాలు ఈ క్యారెక్టర్ పట్ల క్యూరియాసిటీ పెంచుతున్నాయి. విడుదల చేసిన కాసేపట్లోనే ఈ పోస్టర్ వైరల్‌గా మారింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.